WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, నవంబర్ 19, 2024 | సంపుటి - 21 | సంచిక 61 | వెల - 7 | పేజీలు -12 + 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## సీఎంని చంపిన వ్యక్తికి క్షమాభిక్ష ప్రసాదిస్తారా?

### బల్వంత్‌సింగ్ రాజోనా క్షమాభిక్షపై 2 వారాల్లో చెప్పండి

### రాష్ట్రపతిని కోరిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ,నినాదం:** బల్వంత్‌సింగ్ రాజోనా క్షమాభిక్ష పిటిషన్‌ను రాష్ట్రపతి ముందు సమర్పించాలని రాష్ట్రపతి కార్యదర్శి సుప్రీంకోర్టు ఆదేశించింది. రెండు వారాల్లో క్షమాభిక్ష పిటిషన్‌ను పరిశీలించాలని రాష్ట్రపతిని సుప్రీంకోర్టు కోరింది. అప్పటి పంజాబ్ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్ హత్య కేసులో రాజోనాకు మరణశిక్ష విధించబడింది.

2లో..

## హెజ్‌బొల్లా మీడియా చీఫ్ హతం!!



### హెజ్‌బొల్లా కీలక నేతను మట్టుబెట్టిన ఇజ్రాయెల్ సైన్యం

**న్యూఢిల్లీ :** హెజ్‌బొల్లాకు చెందిన మరో కీలక నేతను ఇజ్రాయెల్ సైన్యం మట్టుబెట్టింది. లెబనాన్ రాజధాని బీరుట్‌పై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో హెజ్‌బొల్లా మీడియా వ్యవహారాల బాధ్యతలు నిర్వహించే ప్రధాన ప్రతినిధి మహమ్మద్ అఫిఫ్ చనిపోయాడు.

2



## ప్రభుత్వ రంగ ఎస్‌బీఐ మరింత విస్తరణ

- త్వరలో 500 బ్రాంచ్‌లు ప్రారంభిస్తాం
- బ్యాంకుల వడ్డీ రేట్లు మరింత సులభం చేస్తాం
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢి (నినాదం):** బ్యాంకుల వడ్డీ రేట్లు మరింత సరసమైన ధరకు అందుబాటులో ఉంచాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. 11వ ఎస్‌బీఐ బ్యాంకింగ్ మరియు ఎకనామిక్స్ కాన్‌క్లేవ్ 2024లో సీతారామన్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ రంగ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను మరింత విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి దేశవ్యాప్తంగా మరో 500 బ్రాంచీలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. దీంతో బ్యాంకు బ్రాంచీల సంఖ్య 23 వేలకు చేరుతుందన్నారు.

2

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు

టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్–3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మూడు పేపర్లకు కలిపి మొత్తంగా 50 శాతం మందే హాజరయ్యారు.

2

# ధాన్యం కొనుగోల్‌మాల్

### దళారులు కొన్న ధాన్యం సర్కారు లెక్కల్లోకి

### దళారుల చేతుల్లోకి గన్నీ బ్యాగులు

### తూకం, తరుగు పేరుతో రైతులకు టోపీ

- అర్ధరాత్రుళ్ళు దళారుల దందా
- కమీషన్లకు కక్కుర్తి పడుతున్న కొనుగోలు కేంద్రం నిర్వాహకులు
- నష్ట పోతున్న అన్నదాత
- పట్టించుకోని అధికారులు



**మంగపేట, నవంబర్18(నినాదం):**

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు.. రైతు పండించిన ప్రతీ ధాన్యం గింజను కొంటాం.. దళారులకు తమ ధాన్యాన్ని విక్రయించి రైతులు మోసపోవద్దు.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందండి.. రైతుల ఖాతాల్లోకి 48 గంటల్లో డబ్బులు జమ చేస్తాం.. ఇవీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభ సమయంలో మన ఆఫీసర్ల, ప్రజా ప్రతినిధుల, నాయకుల నోటి నుండి వచ్చే మాటలు. ఈ మాటలు విన్న రైతులతో పాటు ఇతరులు రైతులకు మంచి రోజులు వచ్చాయి. పండించిన పంటకు గిట్టుబాటు ధర వస్తుంది. రైతులు అప్పుల ఊబి నుండి ఒడ్డున పడతారని భావిస్తారు. కానీ ఏటూరు నాగారం సబ్ డివిజన్ పరిధిలోని మంగపేట, ఏటూరునాగారం, కన్నాయి గూడెం, వాజేడు, వెంకటాపురం ( నూగూరు) మండలాలలోని పలు గ్రామాలలో వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులలో కొంతమంది తమకు దళారులు ఇచ్చే కమీషన్లకు కక్కుర్తి పడుతుండడం, కొంతమంది ఆఫీసర్లు కూడా తమకు దళారులు ముట్టచెప్పే ముడుపులకు ఆశపడి చూసీ చూడనట్లు ఉండడంతో ధాన్యం కొనుగోలు చాటున పెద్ద ఎత్తున దందా నడుస్తుండడంతో రైతు సంక్షేమం కోసం ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు ప్రవేశపెట్టినా రైతు మాత్రం దళారుల దోపిడి వలయంలో చిక్కుకుని కొట్టుమిట్టాడుతున్నాడు.

2

# మా నేతలు గోడమీద పిల్లులు

## పార్టీ బిఆర్ఎస్... దోస్తీ కాంగ్రెస్

- కాంగ్రెస్ ఎమ్మెల్యే పంచన గులాబీ నేతలు
- పాత పరిచయాలతో ఎమ్మెల్యేకి కొత్త చిక్కులు

**" పార్టీ బిఆర్ఎస్... దోస్తీ కాంగ్రెస్. ఇదేంటని ఆశ్చర్య పోతున్నారా.. అధికారాన్ని బట్టి అడుగులు వేసే అవకాశవాద రాజకీయం అంటే ఇదే మరి. బయట జనానికి కనిపించేలా జెండాలు మార్చక పోయినా అధికారంలో ఉన్నవాళ్ళను అంటకాగి లోపాయికారీ ఒప్పందాలతో తమ రాజకీయ అజెండా మార్చుకొనే నాయకులు అడుగడుగునా కనిపిస్తున్నారు. అందుకే తమ నేతలు.. గోడ మీద పిల్లులని గులాబీ శ్రేణులు గుసగుసలాడుతున్నారు "**

2

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం)**

ఒకప్పుడు చిన్న, పెద్ద కాంట్రాక్టు పనులే రాజకీయ నాయకులకు ఉపాధి అవకాశాలు. కానీ ఇపుడు ఇసుక ర్యాంపులే అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు కుమ్మక్కై అందిన కాడికి దోచుకునే అఫీషియల్ మార్గాలు. స్వపక్షం విపక్షం కలిస్తే ఇక దోపిడీకి అడ్డేముంది అనేది జనాభిప్రాయం. గోదావరి తీరంలో ప్రభుత్వం మంజూరు చేసే ఇసుక ర్యాంపులు చూస్తుండగానే నేతల రాతలు, తలరాతలు మారుస్తున్నాయనేది జగమెరిగిన సత్యం. ఏ లక్ష్యంతో ప్రభుత్వం గిరిజన మహిళా సొసైటీలకు ఇసుక ర్యాంపులు ఇచ్చిందో అదే లక్ష్యాన్ని నీరుగారుస్తూ సొసైటీలను డమ్మీ చేసి రేజింగ్ కాంట్రాక్టర్లకి పెత్తనం ఇచ్చి దోపిడీకి తెరలేపింది.


కనుమరుగు కానున్న మణుగూరు సింగరేణి సంస్థ ?

పర్యావరణ పేరుతో అనుమతులు నిరాకరణ

- అండెంచలో కార్మిక సంఘాలు
- పాత గనుల్లో ప్రైవేట్ కంపెనీల పెత్తనం

నినాదం

నినాదం ఎఫెక్ట్

## మణుగూరు సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులకు అటవీశాఖ అనుమతులు

### కొండాపురం అటవీ ప్రాంతంలో సర్వే నిర్వహిస్తున్న అధికారులు

**మణుగూరు(నినాదం):**

గతవారం నినాదం పత్రికలో ప్రచురితమైన వార్తకు విశేష స్పందన లభించింది. కనుమరుగు కానున్న మణుగూరు సింగరేణి కాలరీస్ కొత్త గనులకు అటవీ శాఖ అనుమతులు నిరాకరణ అనే వార్తపై సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వము లో కదిలిక మొదలైనట్లు తెలుస్తుంది. నినాదం పత్రికలో ప్రచురితమైన వార్తకు ప్రజల నుంచి కార్మికుల నుంచి కార్మిక సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో సింగరేణి యాజమాన్యం విశేషణ స్పందన కనపర్చింది.

6

### దళిత రైతుల ఇళ్లపై

# దౌర్జన్యకాండ

### సీఎం బ్రదర్ గిరిజన రైతులపై దాడి చేస్తే కేసులుండవా?

- లగచర్లలో అర్ధరాత్రి మహిళలపై పోలీసుల దాడి చేశారు
- గిరిజన రైతులను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారు
- తెలంగాణలో ఏం జరుగుతుందో దేశానికి తెలియాలి
- భూములను ప్రభుత్వం బలవంతంగా గుంజుకుంటోంది
- లగచర్ల ఘటన చిన్నదేమీ కాదు..
- ఈ ఘటనపై ప్రధాని, రాహుల్ గాంధీ స్పందించాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

వివరాలు 2లో..

## మా భూములను వదిలేయాలి

### మా భూములు ఇచ్చేది లేదు

- ఉన్న భూమి మొత్తం తీసుకుంటానంటే ఎలా?
- భూములు పోయాక మేం ఎలా బతకాలి?
- మా ఇంట్లోనే భయపడుతూ బతుకుతున్నాం
- లగచర్ల బాధితుల ఆవేదన
- జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

వివరాలు 2లో..



## ఏడాదిలోపే 50 వేల ఉద్యోగాలిచ్చాం

### 50 రోజుల్లో రుణ మాఫీ చేశాం

### రైతుల రుణ ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేశాం

### ప్రధానికి చెప్పుకోవడానికి ఒక సక్సెస్ స్టోరీ లేదు

- పదకొండేళ్లలో మహారాష్ట్రకు ఒక్క విజయగాథ లేదు
- ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని అన్నారు
- 2002కు ముందే దేశంలోని ప్రతి పేదవానికి ఇల్లు అన్నారు
- రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న హామీ ఎక్కడ?
- రైతులకు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చారు
- మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి

**" పదకొండేళ్ల పాలన తర్వాత కూడా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక సక్సెస్ స్టోరీ లేదు.. ఈ పదకొండేళ్లలో కేంద్ర ప్రభుత్వానికి, ఇక్కడ మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక్క విజయగాథ లేదు.. "**



4లో..

**పుణే,నవంబర్18(నినాదం):**

తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ఎల్‌బీ నగర్ స్టేడియంలో స్వయంగా నేను నియామక పత్రాలు అందించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా పుణేలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. పదకొండేళ్ల పాలన తర్వాత కూడా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక సక్సెస్ స్టోరీ లేదన్నారు. ఈ పదకొండేళ్లలో కేంద్ర ప్రభుత్వానికి, ఇక్కడ మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక్క విజయగాథ లేదని తెలిపారు. ప్రతిసారి బాంబు పేలుళ్లు.. ఇతర కొత్త కొత్త అంశాలను ప్రధానమంత్రి మోదీ.. బీజేపీ ఎన్నికల ముందుకు తెరపైకి తెస్తున్నాయి.. చెప్పుకోవడానికి ఏం లేకనే వాటిపై ఆధారపడుతున్నారని తెలిపారు. 2014 ఎన్నికలకు ముందు రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, 2002కు ముందే దేశంలోని ప్రతి పేదవానికి ఇల్లు నిర్మిస్తామని నరేంద్ర మోడీ హామీ ఇచ్చారన్నారు.

### మహారాష్ట్రను దోచుకునేందుకు పెద్ద ప్లాన్

- ఇద్దరు గుజరాతీలను నమ్ముకుంటే జరిగేది అదే
- తెలంగాణలో అన్ని గ్యారెంటీలు అమలు చేస్తున్నాం
- ఇక్కడా కాంగ్రెస్ కూటమి గెలిస్తే పథకాల అమలు
- పుణెలో మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి

## ఫార్మా కంపెనీలపై సీఎంకు ఎందుకంత ప్రేమ

- జనాల కంటే మీకు ఫార్మా కంపెనీలే ముఖ్యమా..?
- పోలీసుల వైఫల్యంతో లగచర్ల ఘటన
- బాధితులతో ములాఖత్ అయిన బీజేపీ నాయకులు డీజే అరుణ, ఈటల రాజేందర్

2



## శ్రీవాణి ట్రస్ట్ రద్దు

- టిటిడి బోర్డు సంచనలన నిర్ణయం
  - పర్యాటక శాఖ ద్వారా దర్శనం టిక్కెట్లు కూడా రద్దు
  - ప్రతినెలా మంగళవారం తిరుపతి స్థానికులకు ధర్శనం
  - తిరుమలలో రాజకీయాలు మాట్లాడకుండా నిషేధం
  - ప్రైవేట్ బ్యాంకుల నుంచి ఖాతాల ఉపసంహరణ
  - టిటిడిలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగుల సరెండర్
  - వివరాలు వెల్లడించిన టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు వెల్లడి

వివరాలు 4లో..

## హెజ్‌బొల్లా మీడియా చీఫ్ హతం!!

ఈ విషయాన్ని టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ వార్తా సంస్థ తెలిపింది. ఆ తర్వాత హెజ్‌బొల్లా కూడా ధృవీకరించింది. అయితే, సెంట్రల్ బీరుట్‌లోని సిరియన్ బాత్ పార్టీ ప్రధాన కార్యాలయంపై దాడిలో అఫీఫ్ మరణించినట్లు వెల్లడిరచింది.కాగా, సెంట్రల్ బీరుట్‌పై టెల్‌అవీవ్ సేనలు ఇటీవల కాలంలో దాడి చేయడం ఇదే తొలిసారి. అయితే, ఇప్పటికే హెజ్?బొల్లా చీఫ్ హసన్ నస్రల్లాను హతమార్చడం లాంటి పరిణామాల నేపథ్యంలో ఆ సంస్థ మీడియా వ్యవహార బాధ్యతలు నిర్వహిస్తున్న మహమ్మద్ అఫీఫ్ బాహ్య ప్రపంచంలో ఎక్కువగా సంచరిస్తున్నాడు. అది గమనించిన ఇజ్రాయెల్ అతడ్ని హతమార్చేసింది. ఇక, హెజ్?బొల్లా మిలిటెంట్లకు బలమైన స్థావరంగా ఉన్న బీరుట్ దక్షిణ శివారు ప్రాంతాలపైనా ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ యుద్ధ విమానాలతో విరుచుకుపడిరది. లెబనాన్ అధికారులు అమెరికా మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ ప్రతిపాదనను పరిశీలిస్తున్న సమయంలో ఈ దాడులు జరిగాయి. మరో వైపు గాజాలో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 12 మంది మరణించినట్లు పాలస్తీనా వైద్యాధికారులు పేర్కొన్నారు.

## ప్రభుత్వ రంగ ఎస్‌బీఐ మరింత విస్తరణ

1921 నుంచి బ్యాంకు ఎలా విస్తరించిందో సీతారామన్ గుర్తుచేశారు. ''అప్పట్లో మూడు ప్రెసిడెన్సీ బ్యాంకులను విలీనం చేసి ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా ఏర్పాటు చేశారు. ఆ తర్వాత 1955లో పార్లమెంట్‌లో చట్టం చేసి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా మార్చారు. 1921లో 250 బ్రాంచీలు ఉండగా.. ఇప్పుడా సంఖ్య 22,500కు పెరిగింది. వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి మరో 500 బ్రాంచీలు అందుబాటులోకి రానున్నాయి'' అని ఆర్థిక మంత్రి వివరించారు. ప్రస్తుతం ఎస్‌బీఐకి 50 కోట్లకు పైగా కస్టమర్లు ఉన్నారని, దేశంలోని మొత్తం డిపాజిట్లలో ఈ బ్యాంకు వాటా 22.4శాతంగా ఉందని వెల్లడిరచారు. డిజిటల్ పెట్టుబడులు కూడా విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. రోజుకు 20 కోట్ల యూపీఐ లావాదేవీలను బ్యాంకు నిర్వహిస్తోందని తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు

హైదరాబాద్: టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్–3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మూడు పేపర్లకు కలిపి మొత్తంగా 50 శాతం మందే హాజరయ్యారు. పేపర్1 పరీక్షకు 51.1 శాతం, పేపర్ 2 పరీక్షకు 50.7శాతం హాజరు కాగా, సోమవారం నిర్వహించిన పేపర్ 3కి 50.24 శాతం మంది హాజరైనట్లు టీజీపీఎస్సీ అధికారులు వెల్లడిరచారు. అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 71.30 శాతం మంది హాజరు కాగా, అత్యల్పంగా వరంగల్ జిల్లాలో 49.93 శాతం మంది హాజరయ్యారు. ఈ గ్రూప్–3 నోటిఫికేషన్ ద్వారా 1363 పోస్టులను భర్తీ చేయనున్నారు.



## ఫార్మా కంపెనీలపై సీఎంకు ఎందుకంత ప్రేమ

**హైదరాబాద్, నినాదం:**
ఫార్మా కంపెనీలపై ముఖ్యమంత్రికి ఎందుకంత ప్రేమ అని బీజేపీ ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. సంగారెడ్డి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న 16 మంది లగచర్ల బాధితులతో బీజేపీ ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్ ములాఖత్ అయ్యారు. అనంతరం డీకే అరుణ మాట్లాడుతూ.. ఓటేసి గెలిపించిన జనాల కంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా అని నిలదీశారు. లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వబోమని రైతులు 8 నెలలుగా ఆందోళన చేస్తున్నారని ఎంపీ డీకే అరుణ అన్నారు. బలవంతంగా భూములు లాక్కుంటామని అధికారులు చెప్పడంతో రైతులు ఆగ్రహానికి గురయ్యారని పేర్కొన్నారు. రైతులు ప్రజాభిప్రాయ సేకరణను బహిష్కరించారని చెప్పారు. వాస్తవంగా ప్రజాభిప్రాయ సేకరణకు రాకపోతే కలెక్టర్ ఒక్కరే ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. పోలీసుల వైఫల్యంతోనే లగచర్ల ఘటన జరిగిందని డీకే అరుణ అన్నారు. సీఎం రేవంత్ సోదరుడు అక్కడ ఉన్న రైతులను భయపెట్టారని తెలిపారు. భూములు ఎలాగైనా గుంజుకుంటామని చెప్పారన్నారు. ఘటన తర్వాత రాత్రి గ్రామాల్లోకి వచ్చి పోలీసులు ఇష్టం వచ్చినట్టు దాడి చేశారని పేర్కొన్నారు. గొడవ జరిగిన ఘటనలో కాంగ్రెస్ పార్టీ వాళ్లను వదిలేసి మిగతా వాళ్లను అరెస్ట్ చేశారని అన్నారు. భూములు ఇవ్వమని చెబితే సీఎం రేవంత్ స్వయంగా వెళ్లి వాళ్లను కలిసి మాట్లాడితే బాగుండేదని అన్నారు. కానీ ఇవన్నీ చేయకుండా భయపెట్టి దాడులు చేపించి ఇలా చేయడం కరెక్టు కాదని స్పష్టం చేశారు. సీఎం సోదరుడు అక్కడికి వెళ్ళవచ్చు కానీ నన్ను అక్కడికి వెళ్లకుండా ఎందుకు అడ్డుకున్నారని డీకే అరుణ ప్రశ్నించారు. రైతులతో దౌర్జన్యంగా బెదిరించి సంతకాలు పెట్టించుకుంటున్నారని తెలిపారు. మీరు సీఎం అయితే మా నియోజకవర్గం బాగుంటుందని అనుకుంటే మీరు జనాలపై కక్ష కట్టారన్నారు. సీఎంకు ఫార్మా కంపెనీలపై అంత ప్రేమ ఎందుకని నిలదీశారు. ఓటేసి గెలిపించిన జనాల కాంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా అని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. సీఎం కొడంగల్ వాసులు కాదు వలస వచ్చారని డీకే అరుణ తెలిపారు. మీకు నచ్చిన వారికి కంపెనీలు అప్పజెప్పడానికే ఫార్మా కంపెనీలు పెడుతున్నారని మండిపడ్డారు. వెంటనే లగచర్ల బాధితులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పంథాలు వద్దని.. నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష ముఖ్యమని అన్నారు. గర్భిణీ స్త్రీ అని చూడకుండా ఇలా చేయడం దారుణమని అన్నారు. సీఎం రేవంత్ అహంకారం వీడాలని.. ఒప్పించి భూములు తీసుకోవాలని సూచించారు.

## సీఎంని చంపిన వ్యక్తికి క్షమాభిక్ష ప్రసాదిస్తారా?

దీంతో నిందితుడు రాష్ట్రపతికి క్షమాభిక్ష పిటిషన్‌ను దాఖలు చేశాడు. క్షమాభిక్ష పిటిషన్‌ను పరిష్కరించడంలో జాప్యం కారణంగా.. శిక్షను తగ్గించి, విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తూ రాజోనా సుప్రీంకోర్టులో దరఖాస్తు చేశారు. నిర్ణీత గడువులోగా క్షమాభిక్ష పిటిషన్‌ను పరిశీలించకపోతే ఉపశమనం కోసం పిటిషనర్ అభ్యర్థనను పరిశీలిస్తామని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. అనంతరం దీనిపై తదుపరి విచారణను డిసెంబరు 3వ తేదీకి వాయిదా వేసింది.పంజాబ్ సచివాలయం.. ఉదయం 12 గంటలు.. కారులో కూర్చున్న ముఖ్యమంత్రి బియాంత్‌సింగ్.. ఎవరితోనే మాట్లాడుతున్నాడు. సరిగ్గా ఇదే సమయంలో అక్కడికి వచ్చిన ఓ మానవ బాంబు తనను తాను పేల్చుకున్నాడు. ఈ సంఘటనలో సీఎం బియాంత్ సింగ్ అక్కడికక్కడే విగత జీవిగా మారగా.. మొత్తం 16 మంది కూడా చనిపోయారు. ఈ హత్యాకాండకు పాల్పడిన ఇద్దరికి ఉరిశిక్ష, మరో ముగ్గురు నిందితులకు జీవిత ఖైదు శిక్ష తీర్పును కోర్టు ప్రకటించింది. ఈ ఘటన సరిగ్గా ఇదే రోజున 1995 లో జరిగింది. భారతదేశానికి స్వాంతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పంజాబ్‌లో అల్లర్లు, ఆందోళనలు సర్వసాధారణంగా మారాయి. ఎప్పుడు ఏదో ఒక చోట హింస జరిగేది. ఆందోళనలకు ఫుల్‌స్టాప్ పెట్టేందుకు కేంద్రం చాలా సార్లు అక్కడ రాష్ట్రపతి పాలన విధించింది. 1987 లో కూడా కేంద్రం రాష్ట్రపతి పాలనకు ఆదేశించింది. నాలుగేండ్ల తర్వాత అక్కడి అసెంబ్లీకి ఎన్నికలు జరుపగా, కాంగ్రెస్ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రిగా బియాంత్ సింగ్ నియమితులయ్యారు. వేర్పాటువాదంతో హింసకు పాల్పడుతున్న ఖలిస్తానీ తీవ్రవాదుల సమస్య బియాంత్ సింగ్ ముందు పెద్ద సవాల్‌గా నిలిచింది. సచివాలయం వద్ద కారులో కూర్చుండి అధికారులతో మాట్లాడుతుండగా బెల్ట్ బాంబు రూపంలో మృత్యువు ఎదురుగా వచ్చింది. భద్రతా అధికారులు పక్కకు తప్పించేంతలో ఒక్కసారిగా విస్ఫోటనం జరిగి.. బియాంత్‌సింగ్‌తో పాటు ఎందరో ముక్కలుముక్కలుగా మారిపోయారు. ఈ దాడికి ప్రధాన కారకులైన జగతార సింగ్, బల్వంత్ సింగ్ రాజోనాలకు పంజాబ్ కోర్టు ఉరిశిక్ష విధించింది. మరో ముగ్గురికి జీవిత ఖైదు విధించింది. అయితే, తర్వాత జగతార సింగ్ హైకోర్టును ఆశ్రయించగా.. జగతారకు కింది కోర్టు విధించిన శిక్షను జీవిత ఖైదుగా పంజాబ్ హైకోర్టు మారుస్తూ తీర్పునిచ్చింది. కానీ, బల్వంత్ సింగ్ శిక్షను హైకోర్టు సమర్థించింది. కాగా, 2019 లో గురుపూరబ్ సందర్భంగా బల్వంత్‌సింగ్ శిక్షను జీవిత ఖైదుగా కేంద్ర హోం శాఖ మార్చింది.

# మా భూములను వదిలేయాలి



న్యూఢిల్లీ : తమ భూములను వదిలేయాలని సీఎం రేవంత్ రెడ్డిని లగచర్ల ఫార్మా కంపెనీ బాధితులు విజ్ఞప్తి చేశారు. ఉన్న భూమి మొత్తం తీసుకుంటా అంటే ఎలా బతకాలని ప్రశ్నించారు.ఇంట్లో ఉండాలంటేనే భయం వేస్తోందని.. పోలీసులు ఎప్పుడు వచ్చి ఏం చేస్తారోనని బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. లగచర్లలో అర్ధరాత్రి సమయంలో పోలీసులు సృష్టించిన అరాచకంపై బాధితులు ఢల్లీలోని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మా భూములు ఇచ్చేది లేదంటూ గత 9 నెలలుగా చాలా ధర్నాలు చేస్తున్నామి లగచర్ల బాధితులు తెలిపారు. మేము ధర్నాలు చేసినప్పుడు సీఎం సోదరుడు తిరుపతి రెడ్డి, కలెక్టర్ సహా ఏ అధికారి రాలేదు.. కానీ మొన్న మాత్రం కలెక్టర్ సాధారణ దుస్తుల్లో పోలీసు సెక్యురిటీ లేకుండా వచ్చారని పేర్కొన్నారు. దీంతో కొంతమంది పిల్లలు తెలియకుండా దాడి చేశారని చెప్పారు. ఆ దాడిని సాకుగా చూపి అర్ధరాత్రి 500 మంది పోలీసులు వచ్చి, కరెంట్ బంద్ చేసి తమపై దౌర్జన్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కుతిక పిసికి, కళ్లకు బట్టలు కట్టి, ఇష్టానుసారం బూతులు తిడుతూ కొట్టారని కన్నీళ్లు పెట్టుకున్నారు. మగవాళ్లందరనీ అరెస్ట్ చేశారని.. మిగిలిన మగవాళ్లు ఊరు వదిలి పారిపోయారని తెలిపారు.మా భూములు ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వమని లగచర్ల బాధితులు స్పష్టం చేశారు. తమ భూములను వదిలేయాలని.. తమ వారిని వదిలేయాలని కోరారు. తమకు ఉన్న మొత్తం భూమిని తీసుకుంటా అంటే ఎలా బతకాలని ప్రశ్నించారు. ఎప్పుడు పోలీసులు వచ్చి ఏం చేస్తారోనని.. ఇంట్లో ఉండాలంటేనే భయం వేస్తోందని చెప్పారు. తమ ఇంట్లో ఉన్న మగవాళ్లందరినీ తీసుకెళ్లారని%్ా% ఎనిమిది రోజులుగా తమ పిల్లలు ఎక్కడున్నారో తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు మేము చాలా బాగా బతికామని.. గత 9 నెలలుగా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. తమమా ప్రాణాలు పోయినా సరే ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వమని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డిని కలిసేందుకు వెళ్తే తమను బెదిరించి పంపించారని చెప్పారు.

# దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ

న్యూఢిల్లీ : మణిపూర్, లక్షద్వీప్ కంటే లగచర్ల ఘటన చిన్నదేమీ కాదని.. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు డిమాండ్ చేశారు. లగచర్ల బాధితులతో కలిసి ఆయన జాతీయ మానవహక్కుల సంఘాన్ని కలిశారు. అనంతరం బాధితులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో ఏం జరుగుతుందో దేశానికి తెలియాలని.. పేద గిరిజనుల భూములను రేవంత్ సర్కార్ బలవంతంగా గుంజుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. అర్ధరాత్రి పోలీసులు, ప్రైవేటు వ్యక్తులతో కలిసి దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ జరుగుతుందని.. సీఎం బ్రదర్ గిరిజన రైతులపై దాడి చేసినా కేసులుండవని విమర్శించారు. ప్రజాప్రతినిధి కాకున్నా సీఎం సోదరుడికి కలెక్టర్ స్వాగతం పలుకుతున్నారన్నారు. రాజ్యాంగ రక్షకులమంటున్న రాహుల్ సీఎం నియోజకవర్గంలో దమనకాండ స్పందించాలన్నారు. లగచర్లలో అర్ధరాత్రి మహిళలపై పోలీసుల దాడి చేశారని.. గిరిజన రైతులపై అక్రమంగా అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారన్నారు.లగచర్ల ఘటనపై ప్రధాని మోదీ, రాహుల్, ఖర్గే ఎందుకు స్పందించరు? అంటూ ప్రశ్నించారు. మణిపూర్, లక్షద్వీప్ కంటే లగచర్ల ఘటన చిన్నదేమీ కాదని.. సీఎం సోదరుడి కంపెనీ కోసమే ఇంతమంది గిరిజనులు బాధపెడుతున్నరని ఆరోపించారు. తెలంగాణలో ఏం జరుగుతుందో తెలియనట్లు బీజేపీ నాటకాలు ఆడుతుందని.. సీఎం నియోజకవర్గంలో జరుగుతున్న దమనకాండపై స్పందించాలని డిమాండ్ చేశారు. పేద గిరిజనుల బాధ రాహుల్‌గాంధీకి కనిపిస్తలేదా?.. లగచర్లపై అర్ధరాత్రి దమనకొండ బీజేపీకి కనబడడం లేదా? అంటూ నిలదీశారు. లగచర్ల బాధితుల తరఫున ఢల్లీకి బీఆర్ఎస్ శ్రేణులందరికీ ధన్యవాదులు చెబుతున్నానన్నారు. న్యాల్‌కల్‌తో పాటు పలుచోట్ల భూముల విషయంలో ప్రజలు నిరసనలు తెలుపుతున్నారని.. కందుకూరు, యాచారంలో పర్యటించి రైతుల్లో కాంగ్రెస్ నేతల్లో విషం నింపారన్నారు. అదే 14వేల ఎకరాల్లో ఫోర్త్‌సిటీ, ఫార్మా విలేజీలను ఏర్పాటు చేస్తున్నారని, భూములు ఇవ్వకపోతే తొక్కుతామని సీఎం సోదరుడు అంటున్నాడని మండిపడ్డారు. కొడంగల్ నియోజకవర్గంలో ఇంత ఆందోళన జరిగితే రేవంత్ మహారాష్ట్రలో ప్రచారం చేస్తారా? అంటూ ధ్వజమెత్తారు. ఢల్లీకి మూటలు పంపుతున్నందుకు రేవంత్ ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటారని.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే ఉద్దేశం మాకు లేదన్నారు.

# మా నేతలు.. గోడ మీద పిల్లులు

**మొదటిపేజీ తరువాయి**

ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆ పార్టీ నాయకులే రేజింగ్ పార్టనర్స్ అవుతున్నారు. తమ రాజకీయ పలుకుబడితో డబ్బున్న వాళ్ళ పంచన చేరి వారితో చేతులు కలిపి రేజింగ్ కాంట్రాక్టర్ల అవతారం ఎత్తడం లోకల్ లీడర్లకు పరిపాటిగా మారింది. కొందరైతే కేవలం ఇసుక ర్యాంపుల కోసమే జెండాలు, అజెండాలు మార్చుకుంటున్నారు. అడ్డదారి సంపాదన ధ్యేయంగా ఎడాపెడా దోచుకొని చూస్తుండగానే కోట్లకి పడగలెత్తిన రేజింగ్ కాంట్రాక్టర్లు అధికారంతోసహా అన్ని వ్యవస్థలను తమ గుప్పిట పెట్టుకొని అడ్డొచ్చే వారిని అణిచివేస్తూ అంతా మా ఇష్టం అన్నట్లు వ్యవహరిస్తూ ఊరికి ఉపకారం చేసే వాళ్ళలా అందరిని నమ్మిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు.

**జెండాల కంటే సొంత అజెండాలే ముఖ్యం**

అధికారం మారగానే అవకాశవాదుల్లా తమ నాయకులు తయారైనారని బిఆర్ఎస్ శ్రేణులు ఆరోపిస్తున్నారు. ఇసుక ర్యాంపుల కోసం కొందరు డైరెక్టుగా కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరితే మరికొందరు పార్టీ మారకుండా గోడ మీద పిల్లుల్లా ఉంటూ అధికార పార్టీ వారితో చీకటి ఒప్పందం చేసుకొని ఆర్థికంగా బలపడే ప్లాన్లు వేస్తున్నారని బిఆర్ఎస్ శ్రేణులు విమర్శిస్తున్నారు. హైదరాబాద్ కేంద్రంగా అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు రాజకీయ ప్రయోజనాల కోసం నువ్వు ఒకటి అంటే నేను రెండు అంటా అన్నట్లుగా ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారు అయితే ఏజెన్సీ నేతలు మాత్రం రాజకీయ వైరం మరచి కనకవర్షం కురిపించే ఇసుక ర్యాంపుల్లో లబ్ది కోసం స్వపక్షం, విపక్షం అనేది లేకుండా అంతా అభివృద్ధి పక్షం అన్నట్లుగా ఏకమైపోతున్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం రాజకీయ విభేదాలు మరచి ఇలా ఏకమైతే వారిని శభాష్ అనవచ్చు. కానీ స్వార్థప్రయోజనాలు, ఆర్థిక లాభాల కోసం అధికార, ప్రతిపక్ష నాయకులు ఏకం అవడాన్ని ఎవరూ హర్షించడంలేదు. అయితే ఎవరు ఏమనుకుంటే తమకేంది తమకు కావాల్సింది డబ్బు అనే ధోరణిలో నాయకులు రాబడి కోసం రాజీ సూత్రం అమలు చేస్తున్నారు. తమ దగ్గర డబ్బు ఉంటే ఇప్పుడు వ్యతిరేకించే వారే తర్వాత తమ కాళ్ళ దగ్గరకు వస్తారనేది నాయకుల ధీమా.

**గులాబీ లీడర్లకి వెన్నుదన్నుగా ఎమ్మెల్యే**

బిఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గులాబీ లీడర్లకి వెన్నుదన్నుగా నిలుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిని కాంగ్రెస్ శ్రేణులు జీర్ణించుకోలేక పోతున్నారు. పార్టీలో చేరి పక్క పార్టీ వారికి పనులు చేయడం ఏంటనే ప్రశ్న వినిపిస్తోంది. కష్టపడి గెలిపించారనే అభిమానం ఉంటే డైరెక్టుగా కాంగ్రెస్‌లో చేర్చుకొని పనులు చేయవచ్చు కదా అనేది ఎమ్మెల్యే వైఖరిని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ వారి వాదన. కారు గుర్తు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈసారి ఎన్నికల్లో కసిగా పనిచేసి ఎమ్మెల్యేగా వెంకట్రావుని గెలిపించుకున్నారనే దాంట్లో ఎవరికి ఎలాంటి అనుమానం లేదు. అయితే వెంకట్రావు బిఆర్ఎస్‌కి గుడ్ బై చెప్పి కాంగ్రెస్‌లో చేరినప్పుడు కొద్ది మంది మాత్రమే ఆయన వెంట వెళ్లారు. మరికొందరు పార్టీ మారకుండా మేము మీ వాళ్ళమే అన్నట్లుగా స్నేహ సంబంధాలు కొనసాగిస్తూ ఎమ్మెల్యేతో తమ పనులు చేయించుకుంటున్నారు. ఇదే కాంగ్రెస్ కేడర్‌కి ఏమాత్రం నచ్చడం లేదు. ఈ కారణంగానే పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యేకు దూరంగా ఉంటున్నారు.

**బిఆర్ఎస్ నాయకులకు ఇసుకర్యాంపులు ఎలా వస్తున్నాయ్..?**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉండగా బిఆర్ఎస్ నాయకులకు ఇసుకర్యాంపులు ఎలా వస్తున్నాయని కాంగ్రెస్ కేడర్ ప్రశ్నిస్తోంది. స్థానిక ఎమ్మెల్యే సహకారం, మంత్రి పొంగులేటి తోడ్పాటుతోనే గులాబీ లీడర్లకి భద్రాచలం డివిజన్‌లో ఇసుక ర్యాంపులు వస్తున్నాయనే అసంతృప్తిని కాంగ్రెస్ నాయకత్వం వ్యక్తం చేస్తోంది. ఎమ్మెల్యే వెంకట్రావుని తామే గెలిపించుకున్నామని బీరాలు పలుకుతున్న కొందరు గులాబీ నేతలు తమ మాటే ఎమ్మెల్యేకి వేదం అని గొప్పలు చెప్పుకోవడం గమనార్హం. ఈ రకమైన ప్రచారమే ఎమ్మెల్యేకి నష్టం చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేకి దూరంగా ఉండటానికి ఇదే కారణమని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తనపై అపవాదు పోవాలంటే ఎమ్మెల్యే వెంకట్రావు తనకి సన్నిహితంగా ఉంటున్న బిఆర్ఎస్ నేతలను దూరం పెట్టాలి లేదా వారికి కాంగ్రెస్ కండువాలు అయినా కప్పాలి. మౌనంగా ఉంటే బిఆర్ఎస్ లీడర్లకి ప్రాధాన్యత ఇస్తున్నారనే మరక చెరిగిపోదు. కనుక ఎమ్మెల్యే ఏమి చేస్తారో వేచిచూద్దాం.

## వేములవాడ అభివృద్ధి పనులకు రూ.127.65 కోట్లు

హైదరాబాద్ : వేములవాడలో అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.127.65 కోట్లు మంజూరు చేసింది. శ్రీరాజరాజేశ్వర ఆలయ కాంప్లెక్స్ విస్తరణ, భక్తుల సదుపాయాలకు రూ.76 కోట్లు కేటాయించింది. వేములవాడ ఆలయం నుంచి మూలవాగు బ్రిడ్జి వరకు రోడ్ల విస్తరణ చేపట్టనున్నారు. ఇందుకు అవసరమైన భూసేకరణకు ప్రభుత్వం రూ.47.85 కోట్లు మంజూరు చేసింది. బతుకమ్మ తెప్ప నుంచి జగిత్యాల వరకు డ్రైనేజీ నిర్మాణానికి రూ.3.8 కోట్లు కేటాయించింది.

## కాంగ్రెస్‌లో అంతర్గత స్వేచ్ఛ ఎక్కువే

జనవరిలో పదవుల పందేరం
స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి
కార్యకర్తలకు పిసిసి చీఫ్ మహేశ్ సూచన

సంగారెడ్డి : కాంగ్రెస్ పార్టీలో ఉన్న స్వేచ్ఛ ఏ పార్టీలో లేదని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సీఎం రేవంత్ ని వ్యతిరేకించిన అది పార్టీ కోసమే కానీ వ్యక్తిగతం కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొంత నారాజ్ ఉన్నారని.. తాము మీకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. మన ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి పనులను ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలకు వివరించాలని సూచించారు. సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశం సందర్భంగా పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. జనవరిలో కొంతమంది పార్టీ నాయకులకు పదవులు ఇస్తామని చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చాటాలని అన్నారు. అధికారంలోకి వచ్చి 11 నెలల్లోనే ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీపై కుట్ర పన్నుతున్నా యన్నారు. కార్యకర్త కూడా సీఎంను కలిసే వెసులుబాటు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉందని వ్యాఖ్యానించారు. కార్యకర్తలు నారాజ్ అయితే తాము కుర్చీ దిగాల్సిందేనన్నారు. మరోసారి మనం అధికారంలోకి రావాలి.. ఢల్లీలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలి అని కామెంట్స్ చేశారు. కేసీఆర్ రాష్టాన్ని ఆగం చేస్తే కాంగ్రెస్ పార్టీ రిపేర్లు చేస్తుందన్నారు.

# ధాన్యం కొనుగోల్ మాల్

**మొదటిపేజీ తరువాయి**

**దళారులు ధాన్యం సర్కార్ ఖాతాలోకి ..**

రైతులు పండించిన ధాన్యంలో సుమారు 90 శాతం వరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించినట్లు మన ఆఫీసర్ల రికార్డులలో ఉంటుంది. కానీ గత కొన్నేండ్లుగా ఏటూరునాగారం సబ్ డివిజన్ పరిధిలో కనీసం 50 శాతం రైతులు తాము పండించిన ధాన్యాన్ని తామే నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకునే పరిస్థితులు లేవనే చెప్పవచ్చు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులలో పలువురు దళారులతో చేతులు కలిపి కొంతమంది మిల్లర్లు, బ్రోకర్లు కొన్న ధాన్యాన్ని సైతం కొనుగోలు కేంద్రాలలో కొన్నట్లు రికార్డు చేయడమే కాకుండా వాటికి వే బిల్లులు సైతం ఇచ్చేస్తున్నారు. ఏటూరునాగారం సబ్ డివిజన్ పరిధిలోని పలు గ్రామాలలో కొంతమంది ఫెర్టిలైజర్ షాపు యజమానులు తాము పెట్టుబడి పెట్టిన రైతుల ధాన్యంను తమ హేండోవర్ చేసుకుని ఒక రకంగా చెప్పాలంటే రైతుల వద్ద నుండి లాక్కుని ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలకు తరలించి ఈ దందాను కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. అట్టి ధాన్యం విక్రయాలకు సంబందించి వచ్చే కమీషన్ ను దళారులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పంచుకుంటున్నారనే విమర్శలు కూడా వినవస్తున్నాయి. ధాన్యం కొనేది దళారుల ద్వారా కొంతమంది మిల్లర్లు, బ్రోకర్లు అయితే రికార్డులలో మాత్రం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు: విక్రయించినట్లు చూపుతున్నారనే విమర్శలు వినవస్తున్నాయి.

**కళ్ళ ముందే దోపిడి ..**

దళారులు కాకుండా ఐకేపీ, సహకార సంఘం, గిరిజన కో ఆపరేటివ్ సొసైటీ, ఇతర సొసైటీల ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కూడా రైతులను వారి కళ్ళ ముందే నిలువు దోపిడీ చేస్తున్నారు. కాంటాలో గన్నీ బ్యాగుకు బదులు గన్నీ బ్యాగు వేయాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా ఒక కిలో రాయి వేస్తున్నారు. దీంతో రైతు ప్రతీ 40 కిలోల ధాన్యం బస్తాకు సుమారు 350 గ్రాముల ధాన్యంను కోల్పోగా, కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు మాత్రం ఒక్కో లారీకి సుమారు 2 క్వింటాల ధాన్యం వరకు అదనంగా కలిసి వస్తుంది. మరి కొన్ని చోట్ల తరుగు, కొనుగోలు కేంద్రం నిర్వాహణ పేరుతో ఒక్కో బస్తా నుండి అర కిలో వరకు ధాన్యం ప్రక్కకు తీస్తుండడంతో రైతులు ఆందోళన చేసిన సంఘటనలు, అక్రమంగా తరలిస్తున్న ధాన్యం లారీలను అధికారులు పట్టుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి. ఏటూరునాగారం సబ్ డివిజన్ పరిధిలో పలు గ్రామాలలో దళారులు రైతుల కల్లాల వద్దకే ఎఫ్.సీ.ఐకి సంబందించిన గన్నీ బ్యాగులు తీసుకెళ్ళి రైతుల ధాన్యం కొనుగోలు చేస్తున్నారంటే దళారులకు కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు ఎటువంటి అండర్ స్టాండింగ్ ఉందో అర్థమవుతుందని పలువురు బాహటంగానే వ్యాఖ్యానిస్తున్నారు. మరి కొన్ని చోట్ల పగటి వేళల్లో అయితే తమ దందా ఎక్కడ బయట పడుతుందోనని కొంతమంది దళారులు అర్ధరాత్రి పూట ఈ దందాను యధేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఈ విషయం సంబందిత అధికారులకు తెలిసినా ఏమాత్రం పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తుందిని పలువురు విమర్శిస్తున్నారు.

**డబ్బుల కోసం ఎదురుచూపులు ..**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులకు వారం రోజుల లోపు డబ్బులు చెల్లిస్తామని ఆఫీసర్లు చెపుతున్నా గత కొన్నేండ్లుగా ధాన్యం విక్రయించిన తర్వాత రెండు వారాల తర్వాత కూడా రైతులకు ధాన్యం డబ్బులు అందడం లేదు. దీంతో రైతన్నల బాధలు వర్ణనాతీతం. ఈ ఏడాది అయినా సంబందిత అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాలలోని అవకతవకలు, అక్రమాలపై చర్యలు తీసుకోవాలని, ధాన్యం విక్రయించిన డబ్బులు త్వరగా రైతుల ఖాతాలలో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



**అక్రమాలపై చర్యలు తీసుకోవాలి..**

**పోలెబోయిన ఆదినారాయణ (ఆదివాసీ సేన నాయకులు)**



ఏటూరునాగారం సబ్ డివిజన్ పరిధిలో ధాన్యం కొనుగోళ్ళ విషయంలో జరుగుతున్న అవకతవకలు, అక్రమాలపై సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు, లైసెన్స్ పొందకుండానే ఫెర్టిలైజర్ షాపు యజమానులు, దళారులు రైతుల ఆర్థిక అవసరాలను, యాసంగి పెట్టబడి ఖర్చు తదితర అంశాలను తమకు అవకాశంగా మలుచుకుని తక్కువ ధరకే రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసి రైతులను దోచుకుంటున్నారు. అక్రమ దందా సాగిస్తున్న దళారులపై పీడీ యాక్టు ప్రకారం కేసులు నమోదు చేయాలి. రైతన్నలు దళారుల భారీన పడి మోసపోకుండా తగిన చర్యలు తీసుకోవాలి.

నినాదం

మంగళవారం | తెలంగాణ
19 -11 - 2024
www.ninadam.co.in

# మాజీ మంత్రి హరీశ్‌రావు నా ఫోన్ ట్యాప్ చేశారు

## పోలీసులకు ఫిర్యాదు చేసిన చక్రధర్‌గౌడ్



**హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ కొనసాగుతోంది. ఫోన్ ట్యాపింగ్‌పై గతంలో డీజీపీకి, జూబ్లీహిల్స్ ఏసిపికి చక్రధర్ గౌడ్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. తన ఫోన్ ట్యాపింగ్ అయినట్లు అలర్ట్ మెసేజ్ వచ్చిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. చక్రధర్ గౌడ్ ఫిర్యాదుపై గతంలో రెండుసార్లు పోలీసులు విచారణ చేశారు. బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి హరీష్ రావు తన ఫోన్ ట్యాప్ చేయించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. సోమవారం మరోసారి విచారణకు రావాలని పోలీసులు ఆదేశించడంతో జూబ్లీహిల్స్ ఏసిపి ముందు చక్రధర్ గౌడ్ విచారణకు హాజరయ్యారు. ఆయన వద్ద ఉన్న ఆధారాలను పోలీసులు పరిశీలించి విచారణ చేశారు. ఈ సందర్భంగా సిద్దిపేటకు చెందిన చక్రధర్ గౌడ్.. కాంగ్రెస్ నాయకుడు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తన ఫోన్ ట్యాపింగ్ అయిందని, తన ఫోన్ ట్యాపింగ్ అయినట్లు ఆపిల్ కంపెనీ ద్వారా తనకు అలర్ట్ మెసేజ్ వచ్చిందని, దీనిపై గతంలో డీజీపీకి ఫిర్యాదు చేశానని తెలిపారు. గంటన్నర పాటు పోలీసులు విచారణ జరిపి.. స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారన్నారు. అప్పటి టాస్క్ ఫోర్స్ డిసిపి రాధా కిషన్ రావు బీఆర్ఎస్ పార్టీలో చేరి హరీష్ రావుకు సరెండర్ అవ్వాలని... లేకపోతే అక్రమ కేసులు పెడతామని బెదిరింపులకు దిగారన్నారు. తన వ్యక్తిగత ఫోన్‌తో పాటు తన భార్య, డ్రైవర్, తమ కుటుంబ సభ్యుల ఫోన్లు అన్ని ట్యాపింగ్ చేశారని పేర్కొన్నారు. పోలీసులు అడిగిన ప్రశ్నలకు తాను సమాధానం ఇచ్చానని, మేము చెప్పినట్లు వినకపోతే తన కుటుంబాన్ని అంతం చేస్తామంటూ అప్పటి ట్రాన్స్‌పోర్టు డిసిపి రాధా కిషన్ రావు బెదిరింపులకు దిగారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌పై హైకోర్టులో పిటిషన్ వేసి పోరాటం చేస్తున్నానని, న్యాయం జరగకపోతే సుప్రీంకోర్టులో కూడా పిటిషన్ వేసి పోరాటం చేస్తానని చక్రధర్ గౌడ్ స్పష్టం చేశారు. కాగా ఫోన్ టాపింగ్ కేసులో రాధాకృష్ణన్ రావు, భుజంగరావు బెయిల్ పిటిషన్‌పై సోమవారం హైకోర్టు విచారణ జరగనుంది. ఇప్పటికే రెండు సార్లు బెయిల్ పిటిషన్ నాంపల్లి కోర్టు కొట్టివేసింది. భుజంగరావు, రాధాకృష్ణన్ రావులు ప్రస్తుతం చంచల్ గూడ జైల్లో ఉన్న విషయం తెలిసిందే. కాగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ శనివారం పోలీసుల విచారణకు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఏసీపీ నేతృత్వంలోని బృందం ఆయనను విచారించింది. విచారణ సాంతం మాజీ అదనపు ఎస్పీ తిరుపతన్న కాల్ లిస్ట్ చుట్టూ తిరిగింది. "మీరు తిరుపతన్న మొబైల్ ఫోన్‌కు రెండు ఫోన్ నంబర్లు పంపించారు. వాటిని ఎందుకు పంపారు.." అని ప్రశ్నించినట్లు తెలిసింది. రెండు గంటల పాటు విచారణ కొనసాగింది. కాగా.. ఈ కేసులో ఇటీవలే మరో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను పోలీసులు విచారించిన విష యం తెలిసిందే.. లింగయ్య ఇచ్చిన రెండు నంబర్లను తిరుపతన్న ట్యాప్ చేసినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం అనుచరులు మదన్‌రెడ్డి, రాజ్‌కుమార్ ఫోన్లను తిరుపతన్న ట్యాప్ చేసినట్లు నిర్ధారణ కావడంతో.. పోలీసులు లింగయ్యను మరోమారు విచారించే సూచనలు కనిపిస్తున్నాయి. ఒకరిద్దరు మాజీ ఎమ్మెల్యేలు, ఓ పారిశ్రామికవేత్తను పోలీసులు విచారించనున్నట్లు తెలుస్తోంది. ఈ కేసు నమోద్కెన తర్వాత.. ఎఫ్ఎస్ఎల్ నివేదిక రావడంతో.. అధికారులు తిరుపతన్న కాల్‌డేటా ఆధారంగా ముందుకు సాగుతున్నారు. ఈ కేసులో కీలక పాత్ర పోషించిన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు.. ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసి.. ఆ తర్వాతే భారత్‌కు వచ్చే యోచనలో ఉన్నట్లు పోలీసువర్గాలు చెబుతున్నాయి. ఫోన్ ట్యాపింగ్‌కు ఇజ్రాయెల్ నుంచి ప్రత్యేక పరికరం (షార్ట్ రేంజ్ బగ్) తెప్పించిన రవిపాల్‌ను మరోసారి విచారించేందుకు దర్యాప్తు అధికారులు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

# వివోఏ, సిఏల చేతి వాటం



- కిస్తి డబ్బులు వాడుకుంటున్న వైనం
- ప్రభుత్వ లక్ష్యాలకు తూట్లు
- కొరవడిన పర్యవేక్షణ
- చేతులు మారుతున్న లక్షల రూపాయలు
- నిజాలు బయటపడ్డా చర్యలు శూన్యం
- హిమ్మత్ నగర్‌లో బయటపడ్డ మరో కుంభకోణం ?

**జమ్మికుంట, నవంబర్ 18 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని సంకల్పంతో మహిళా సంఘాల ద్వారా వారికి వడ్డీ లేని రుణాలు అందిస్తూ వారిని ఆర్థికంగా ఆదుకోవాలని ఒకవైపు కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేసి వారికి బాసటగా నిలబడితే మరి కొంతమంది మహిళల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని నిండా ముంచుతున్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వం వారి సంఘము సీనియార్టీని బట్టి ఐదు లక్షల నుండి దాదాపు 50 లక్షల వరకు కూడా నిధులు మంజూరు చేస్తున్నారు. పదిమంది కలిసి ఒక గ్రూపుగా ఏర్పడి మహిళా సంఘం ద్వారా నిధులు తీసుకొని వారికి అనుభవం ఉన్న రంగంలో డబ్బులను పెట్టుబడిగా పెట్టి ఆర్థికంగా నిలదొక్కుకొని ప్రతి నెల ఈఎంఐ రూపంలో పదిమంది కలిసి మహిళా సంఘం లీడర్‌కు లేదా ఆ గ్రామ వివో ఏ కు పట్టణాల్లో అయితే సిఏలకు అందిస్తారు. వీరిని నమ్మి తమ డబ్బులను బ్యాంకులో జమ చేయాలని వారికి అప్పగిస్తే కొంతమంది న్యాయంగా పని చేస్తూ సంఘాలకు అండగా నిలబడుతున్నారు. కానీ కొంతమంది డబ్బు మీద ఆశతో సంఘాలను నిండా ముంచుతున్నారు. సంఘ సభ్యులు జమ చేసిన డబ్బులను బ్యాంకులో జమ చేయకుండా తమ ఇష్టానికి వాడుకొని వారిని నిండా ముంచుతూ చివరకు బ్యాంకు వారు వచ్చి మీరు ఎందుకు డబ్బులు కట్టడం లేదు అడిగితే అప్పుడు విస్తుపోయే నిజాలు బయట పడుతున్నాయి. గతంలో జమ్మికుంట మండలంలోని శాయంపేట కోరపల్లి గ్రామాలలో ఇదేవిధంగా వివోఏలు సంఘాలను మోసం చేసి లక్ష రూపాయలు కాజేసిన ఘటనలు బయటపడ్డాయి అయినప్పటికీ వారిపై శాఖ పరమైన చర్యలు గాని డబ్బులు రికవరీ చేసిన దాఖలాలు కనబడడం లేదు చివరకు మునిగేది మహిళలు మహిళా సంఘాలు మాత్రమే. సోమవారం వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలో ఇలాంటి ఘటన పునరావృతమైంది. హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన కొంతమంది మహిళలు తమకు అన్యాయం జరిగిందని తమ డబ్బులు కాజేసారని ఆందోళన వ్యక్తం చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం హిమ్మత్ నగర్ శ్రీ ప్రియా గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఉన్నటువంటి అక్షర, ఆదర్శ మహిళా సంఘాల కు సంబంధించిన ఈఎంఐ లను ఆ గ్రామ వివోఏ బొంతల మౌనిక కాజేసిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు 5 లక్షల రూపాయల వరకు ఆమె ఆమె భర్త ఇద్దరు కలిసి తమ డబ్బులను వాడుకున్నట్లు వారు ఆరోపించారు. ప్రతి నెల కట్టాలని మేము ఇచ్చిన డబ్బులను వారి స్వార్థానికి వాడుకొని మా సంఘం యొక్క పాసు బుక్కులను సైతం వారి వద్ద ఉంచుకొని ఇబ్బం దులకు గురి చేశారని వారు తెలిపారు. ప్రతినెల కష్టపడి డబ్బులను జమ చేసి వారికి ఇస్తే వారు అమాయక మహిళలను చూసి మోసం చేయడం దారుణమని ఆ సంఘ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. వివోఏగా పని చేస్తున్న మౌనిక ఆమె భర్త అదే గ్రామంలో యూనియన్ బ్యాంక్ కు సంబం ధించిన సర్వీస్ సెంటర్ ను అక్కడ నడిపిస్తు న్నారు. వీరిద్దరూ కలిసి మీరు కట్టాల్సిన గ్రూపు డబ్బులు వీణవంక బ్యాంకులో కట్టాల్సిన అవసరం లేదు ఇక్కడే చెల్లించండి అంటూ వారి వద్ద నుండి డబ్బులు తీసుకుని వారికి రసీదులు ఇవ్వకుండా కొంతమంది డబ్బులను మాత్రం బ్యాంకులో జమ చేస్తూ మరి కొంత మంది డబ్బులను కాజేస్తూ వచ్చారని వారు ఆరోపించారు. ఇప్పటివరకు ఐదు లక్షల రూపాయలు వాడుకున్నట్లు నిరూపణ జరిగిందని విచారణ జరిపిస్తే విస్తుపోయే నిజాలు బయటికి వస్తాయని ఆ సంఘ సభ్యులు తెలిపారు. అంతేకాకుండా సర్వీస్ పాయింట్ నిర్వహిస్తున్న బొంతల రమేష్ కొంతమంది ఉపాధి కూలీల కూలీ డబ్బులను కూడా కాజేసినట్లు స్థానికంగా ఫిర్యాదులు ఉన్నాయి.

### అధికారుల నిర్లక్ష్యం మహిళలకు శాపం....

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మహిళలకు వడ్డీ లేని రుణాలు కార్యక్రమంపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గ్రామీణ ప్రాంత మహిళలు దారుణంగా మోసపోతున్నారు. కేవలం గ్రూపు లీడర్లు, వివో ఏ,సిఎలను నమ్మి లక్షలాది రూపాయలు మహిళా సంఘాలు చెల్లిస్తుంటే వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వీరు నిండా ముంచు తున్నారు. ఘటనలు అధికారుల దృష్టికి స్థానిక ప్రజాప్రతినిధులు తీసుకువెళ్లినప్పటికీ కనీసం వారి వద్ద నుంచి డబ్బులు రికవరీ చేయకపోవడం వారిపై కేసులు కూడా నమోదు చేయకపోవడం వెనక అధికారుల హస్తం కూడా ఉందేమో అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నా యి. గతంలో కోరపల్లిలో జరిగిన ఇలాంటి ఘటనపై అప్పటి ప్రజాప్రతినిధి ఎంపీటీసీ మమత చాలాసార్లు మండల సభలో అధికారుల దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ న్యాయం జరగడం లేదని ఆమె సభ ముఖంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మహిళా ప్రజాప్రతినిధి సమస్యను అధికారుల దృష్టికి తీసుకు వచ్చిన పరిష్కారం లభించకపోతే సామాన్య మహిళల పరిస్థితి ఏమిటో ఊహిస్తేనే దారుణంగా ఉంది.

### ప్రతినెల సమావేశాలు లేవు...

మహిళా సంఘాలకు అవగాహన కల్పిస్తూ కనీసం రెండు మూడు నెలలకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేసి అధికారులు వారి సమస్యలు తెలుసుకోవాలి. కానీ ఏ సంఘంలో కూడా అలా జరగడం లేదు కేవలం వివోఏ లు సిఎ లు చెప్పిన సమాచారాన్ని మాత్రమే వారు తీసుకొని దానిని నిర్ధారించుకుంటున్నట్లు తెలుస్తుంది. బ్యాంకర్లు స్పందించి ఆ సంఘం డబ్బులు రావడం లేదు అని ఫిర్యాదు చేసే తప్ప నిజాలు బయటకు రావడం లేదు.

# కడియం శ్రీహరిని పర్వతగిరికి పంపించే వారకు నిద్రపోను : తాటికొండ రాజయ్య



స్టేషన్ ఘన్‌పూర్ : నియోజకవర్గంలో నువ్వైనా ఉండాలి.. నేనైనా ఉండాలని కాంగ్రెస్ నేత కడియం శ్రీహరి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేత తాటికొండ రాజయ్య స్పందించారు. కడియం సవాలును స్వీకరిస్తున్నానని చెబుతూ ఒక వీడియోను రిలీజ్ చేశారు. కడియం శ్రీహరి స్థానికేతరుడు అని.. ఆయన్ను పర్వతగిరి పంపించే వరకు నిద్రపోనని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో నువ్వో నేనో మిగలాలని కడియం శ్రీహరి అంటున్నాడని.. ఆయన ఎక్కడ కూడా తనకు పోటీ రాలేదని రాజయ్య అన్నారు. తాను వరుసగా నాలుగుసార్లు గెలిచానని గుర్తుచేశారు. కడియం శ్రీహరి ప్రజా నాయకుడు కాదని.. రాజకీయ నాయకుడు మాత్రమేనని విమర్శించారు. కడియం స్థానికేతరుడు అని.. ఆయన్ను తప్పకుండా తరిమికొడతానని అన్నారు. కడియం శ్రీహరి విసిరిన సవాలును స్వీకరిస్తున్నా అని తాటికొండ రాజయ్య అన్నారు. ' నేను ఇక్కడే పుట్టా.. ఇక్కడే పెరిగా.. ఇక్కడే ఉంటా.. రేపు ఛస్తే ఇక్కడే నన్ను బొంద పెడతారు. ' అని చెప్పారు. కానీ నిన్ను స్థానికేతరుడిలాగే గుర్తిస్తారని కడియం శ్రీహరిని ఉద్దేశించి రాజయ్య పేర్కొన్నారు. ఆయన్ను పర్వతగిరికి పంపించే వరకు నిద్రపోనని స్పష్టం చేశారు. సత్యహరిశ్చంద్రుడిలా నీతిమంతుడినని కడియం శ్రీహరి డబ్బా కొట్టుకోవడం సిగ్గు చేటు అని రాజయ్య విమర్శించారు. ఆయన అనేక అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అవినీతి తిమింగలంలా అయ్యాడని అన్నారు. ఎంపీ ఎన్నికల్లో కడియం శ్రీహరి రూ.100 కోట్లు ఖర్చు చేశారని తెలిపిన ఆయన.. ఆ 100 కోట్లు ఎక్కడివని ప్రశ్నించారు.

LIC HFL
LIC HOUSING FINANCE LTD
With you, for your dream home

**ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
నెం.201, 2వ అంతస్తు, క్రిష్ సఫైర్ బిల్డింగ్, ఇమేజ్ హాస్పిటల్ సమీపాన, హై-టెక్ సిటీ మెయిన్ రోడ్, మాదాపూర్, హైదరాబాద్- 500081.

**స్వాధీనతా ప్రకటన**
(రూల్ 8(1) క్రింద స్థిరాస్తి)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, హైదరాబాద్ వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొని సదరు నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోపుగా వారి పేర్లకు ఎదురుగా తెలియజేయబడిన మొత్తమును భవిష్య వడ్డీ/వ్యయములు వగైరాలతో తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు.

1. రుణగ్రహీత/ల పేరు: 1) శ్రీ కుసుమ నగేష్ తండ్రి మరియు లేట్ కుసుమ శివ యొక్క చట్టబద్ధ వారసుడు, 2) శ్రీ కుసుమ శ్రీమతి, తల్లి మరియు లేట్ కుసుమ శివ యొక్క చట్టబద్ధ వారసులు, 3) శ్రీ కుసుమ ప్రశాంత్, సోదరుడు మరియు లేట్ కుసుమ శివ యొక్క చట్టబద్ధ వారసుడు, ఖాతా నం. 710400020082, డిమాండ్ నోటీసు తేదీ: 29.07.2024. డిఎన్ పత్రికా ప్రచురణ తేదీ: 01.09.2024, లాంఛనప్రాయ స్వాధీనత తేదీ: 18.11.2024.
రుణ బకాయి మొత్తం: 26.07.2024 నాటికి రూ.57,95,954.26 (రూపాయలు యాభై ఏడు లక్షల తొంభై ఐదు వేల తొమ్మిది వందల యాభై నాలుగు మరియు పైసలు ఇరవై ఆరు మాత్రమే) మరియు 26.07.2024 నుండి వర్తించే భవిష్యత్ వడ్డీ, వర్తించే అనుషంగిక చార్జీలు, వ్యయాలు.
స్థిరాస్తి యొక్క వివరణ: సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 11883/2018 తేది: 31.10.2018 ప్రకారం శ్రీ కుసుమ శివకి చెంది ఉండి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఎస్ఆర్ఓ నారపల్లి పరిధిలోని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, చౌదరిగూడ గ్రామ పంచాయతీ, కొర్రెముల గ్రామం, వెంకట సాయి నగర్ ఫేజ్-2 వద్ద ఉన్న 1250 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగి ఉండి సర్వే నెం. 863/ఈ లోని 159 చ.గ.లు లేదా 132.9 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.1లోని గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ప్లాట్, తూర్పు: యజమానుల భూమి, దక్షిణం: ప్లాట్ నెం. 2, పడమర: 25' వెడల్పు రోడ్డు.

2. రుణగ్రహీత/ల పేరు: 1) శ్రీమతి మేఘమాల కొత్తూరు (దరఖాస్తుదారు), ఖాతా నం. 710500017683, డిమాండ్ నోటీసు తేదీ: 16.07.2024.
డిఎన్ పత్రికా ప్రచురణ తేదీ: 01.09.2024, లాంఛనప్రాయ స్వాధీనత తేదీ: 14.11.2024.
రుణ బకాయి మొత్తం: 15.07.2024 నాటికి రూ. 50,74,818.05 (రూపాయలు యాభై లక్షల డెబ్బై నాలుగు వేల ఎనిమిది వందల పద్దెనిమిది మరియు పైసలు ఐదు మాత్రమే) మరియు 15.07.2024 నుండి వర్తించే భవిష్యత్ వడ్డీ, వర్తించే అనుషంగిక చార్జీలు, వ్యయాలు.
స్థిరాస్తి యొక్క వివరణ: సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 8054/2021 తేది: 27.04.2021 ప్రకారం నమోదై ఉండి శ్రీమతి రాయి మేఘమాల భర్త శ్రీ రాయి చంద్రకాంత్‌కి చెంది ఉండి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కాప్రా మండలం, జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ క్రింద చర్లపల్లి, డెక్కన్ క్రోనికల్ కాలనీ వద్ద ఉన్న సర్వే నెం.లు 76, 84, 85, 86 మరియు 90లలోని 144 చ.గ.లు లేదా 120.39 చ.మీ.ల విస్తీర్ణము గల మొత్తం భూమిలో 72 చ.గ.లు లేదా 60.19 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం.లు 76, 84, 85, 86 మరియు 90లలోని ఖాళీ ప్లాట్ నెం. 16 తూర్పు భాగము మరియు 72 చ.గ.లు లేదా 60.19 చ.మీ.ల విస్తీర్ణము గల మొత్తములో 60 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.17 పడమర భాగము మరియు 12 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 17 తూర్పు భాగములోని భాగములో సగం పూర్తి అయిన ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.లు 27 & 28, దక్షిణం: 20 అ.ల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.17 తూర్పు భాగములోని భాగము, పడమర: ప్లాట్ నెం.16 పడమర భాగము.

3. రుణగ్రహీత/ల పేరు: 1) శ్రీమతి పి. సౌజన్య శ్రీదేవి (దరఖాస్తుదారు), 2) శ్రీ డా॥ అమర పురం దిలీప్ కుమార్ (సహ-రుణగ్రహీత), ఖాతా నం. 17064307283, డిమాండ్ నోటీసు తేదీ: 26.07.2024.
డిఎన్ పత్రికా ప్రచురణ తేదీ: 01.09.2024, లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 14.11.2024.
రుణ బకాయి మొత్తం: 26.07.2024 నాటికి రూ.22,13,062.88 (రూపాయలు ఇరవై రెండు లక్షల పదమూడు వేల అరవై రెండు మరియు పైసలు ఎనభై ఎనిమిది మాత్రమే) మరియు 26.07.2024 నుండి వర్తించే భవిష్యత్ వడ్డీ, వర్తించే అనుషంగిక చార్జీలు, వ్యయాలు.
స్థిరాస్తి యొక్క వివరణ: సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 5085/2008 తేది: 09.05.2008 ప్రకారం నమోదై ఉండి శ్రీమతి పి. సౌజన్య శ్రీదేవి భర్త డా॥ ఎ.దిలీప్ కుమార్‌కి చెంది ఉండి రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, ప్రగతి నగర్ గ్రామ పంచాయతీ క్రింద బాచుపల్లి గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.లు 165, 167, 178 & 179లలోని భాగములో బ్లాక్ నెం.లు 90/ఎ & 90/బిలలో ప్లాట్ నెం.లు 10 & 11 లో నిర్మించబడి ఉండి "లక్ష్మీ రెసిడెన్సీ"గా పిలువబడే కాంప్లెక్స్ భవనములోని 35.0 చ.గ.ల (మొత్తం 600 చ.గ.ల విస్తీర్ణము గల భూమిలోనిది) విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు 80 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా మరియు 1085 చ.అ.ల (కామన్ ఏరియాలతో కలుపుకొని) కట్టుబడి ప్రదేశముతో మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం. 104 యావదాస్తి. సరిహద్దులు: ప్లాట్ కొరకు సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.లు 8 & 9, తూర్పు: ప్లాట్ నెం.11లోని భాగము, పడమర: 30' వెడల్పు రోడ్డు. ఫ్లాట్ కొరకు సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఫ్లాట్ నెం.103, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: కారిడార్ & ఫ్లాట్ నెం.101.

4. రుణగ్రహీత/ల పేరు: 1) శ్రీ నాగుల జ్ఞాన్ ప్రకాష్ (ప్రైమరీ దరఖాస్తుదారు), 2) శ్రీ మహేష్ కుమార్ నాగుల (సహ-దరఖాస్తుదారు), 3) శ్రీ వినయ్ కుమార్ నాగుల (సహ-దరఖాస్తుదారు), ఖాతా నం.లు 711800006803/ 711800003976, డిమాండ్ నోటీసు తేదీ: 26.07.2024. డిఎన్ పత్రికా ప్రచురణ తేదీ: 01.09.2024, లాంఛనప్రాయ స్వాధీనత తేదీ: 14.11.2024. రుణ బకాయి మొత్తం: 26.07.2024 నాటికి రూ.32,49,109.22 (రూపాయలు ముప్పై రెండు లక్షల నలభై తొమ్మిది వేల నూట తొమ్మిది మరియు పైసలు ఇరవై రెండు మాత్రమే) మరియు 26.07.2024 నుండి వర్తించే భవిష్యత్ వడ్డీ, వర్తించే అనుషంగిక చార్జీలు, వ్యయాలు.
స్థిరాస్తి యొక్క వివరణ: సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1151/2001 తేది: 08.03.2001 ప్రకారం నమోదై ఉండి శ్రీ నాగుల జ్ఞాన్ ప్రకాష్ తండ్రి లేట్ ఎన్.మల్లయ్యకి చెంది ఉండి రంగారెడ్డి జిల్లా, సబ్-జిల్లా శామీర్‌పేట్ మరియు కీసర మండలం, దమ్మాయిగూడ గ్రామ పంచాయతీ, నాగారం గ్రామ శివారు దమ్మాయిగూడ వద్ద ఉన్న సర్వే నెం.లు 588, 589, 597 & 606 లలోని 300.0 చ.గ.లు లేదా 250.8 చ.మీ.ల విస్తీర్ణము గల మొత్తం ఏరియాతో ప్లాట్ నెం. 136 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 25' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 135, తూర్పు: ప్లాట్ నెం. 134, పడమర: ప్లాట్ నెం. 137.

5. రుణగ్రహీత/ల పేరు: 1) శ్రీ రామ్ చంద్రన్ రాజ (దరఖాస్తుదారు), ఖాతా నం. 710500007836, డిమాండ్ నోటీసు తేదీ: 16.07.2024. డిఎన్ పత్రికా ప్రచురణ తేదీ: 01.09.2024, లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 14.11.2024. రుణ బకాయి మొత్తం: రూ. 16.07.2024 నాటికి రూ.21,48,219.60 (రూపాయలు ఇరవై ఒక్క లక్షల నలభై ఎనిమిది వేల రెండు వందల పంతొమ్మిది మరియు పైసలు అరవై మాత్రమే) మరియు 16.07.2024 నుండి వర్తించే భవిష్యత్ వడ్డీ, వర్తించే అనుషంగిక చార్జీలు, వ్యయాలు.
స్థిరాస్తి యొక్క వివరణ: సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 11210/2016 తేది: 20.12.2016 ప్రకారం నమోదై ఉండి శ్రీ రాజ శ్రీ రామ్ చంద్రన్ తండ్రి లేట్ ఆర్.మోహన్ రావ్‌కి చెంది ఉండి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, నాగారం గ్రామం & గ్రామ పంచాయతీ వద్ద ఉన్న సర్వే నెం.లు 30 & 31లలోని 1550 చ.అ.ల స్లాబ్ ఏరియాతో 177.34 చ.గ.లు లేదా 148.25 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 59 భాగము (ఉత్తరం వైపు) మరియు ప్లాట్ నెం. 60 భాగము (దక్షిణం వైపు) గల ప్లాట్‌లోని గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 60 భాగము, దక్షిణం: ప్లాట్ నెం. 59 భాగము, తూర్పు: ప్లాట్ నెం.లు 62 & 63, పడమర: 25' వెడల్పు రోడ్డు.

6. రుణగ్రహీత/ల పేరు: 1) శ్రీ శ్రీనివాసులు బండి (దరఖాస్తుదారు) ఖాతా నం. 710400016009 డిమాండ్ నోటీసు తేదీ: 26.07.2024. డిఎన్ పత్రికా ప్రచురణ తేదీ: 01.09.2024, లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 14.11.2024. రుణ బకాయి మొత్తం: 26.07.2024 నాటికి రూ. 11,73,211.03 (రూపాయలు పదకొండు లక్షల డెబ్బై మూడు వేల రెండు వందల పదకొండు మరియు పైసలు మూడు మాత్రమే) మరియు 26.07.2024 నుండి వర్తించే భవిష్యత్ వడ్డీ, వర్తించే అనుషంగిక చార్జీలు, వ్యయాలు.
స్థిరాస్తి యొక్క వివరణ: సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3803/1995 తేది: 03.08.1995 ప్రకారం నమోదై ఉండి శ్రీ బండి శ్రీనివాసులు తండ్రి బండి సుబ్బన్నకి చెంది ఉండి సంగారెడ్డి వద్ద జిల్లా రిజిస్ట్రార్ మెదక్ అధికార పరిధి క్రింద సంగారెడ్డి వద్ద జెడ్.పి.పి. మెదక్, ఎం.పి.పి. రామచంద్రాపురం, జి.పి. రామచంద్రాపురం గ్రామం క్రింద మెదక్ జిల్లా, రామచంద్రాపురం గ్రామం మరియు మండలం, శ్రీనివాస నగర్ కాలనీ వద్ద ఉన్న ఆర్.సి.సి.తో కవర్ చేయబడిన రూఫ్, మొత్తం 130 చ.గ.లు లేదా 108.6 చ.మీ.ల ఏరియా, 760 చ.అ.ల నిర్మించబడిన ఏరియాతో నెం. 6-78 గల గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కాశీ రామ్ ఇల్లు, దక్షిణం: జి.పి. రోడ్డు, తూర్పు: రామయ్య యొక్క ఇం.నెం. 6-79, పడమర: సాయిలు యొక్క ఇం.నెం. 6-77.

7. రుణగ్రహీత/ల పేరు: 1) శ్రీమతి కాకర్ల కావ్య (దరఖాస్తుదారు) ఖాతా నం. 17064311907 డిమాండ్ నోటీసు తేదీ: 29.07.2024. డిఎన్ పత్రికా ప్రచురణ తేదీ: 01.09.2024
లాంఛనప్రాయ స్వాధీనత తేదీ: 14.11.2024. రుణ బకాయి మొత్తం: 26.07.2024 నాటికి రూ.26,88,403.08 (రూపాయిలు ఇరవై ఆరు లక్షల ఎనభై ఎనిమిది వేల నాలుగు వందల మూడు మరియు పైసలు ఎనిమిది మాత్రమే) మరియు 26.07.2024 నుండి వర్తించే భవిష్యత్ వడ్డీ, వర్తించే అనుషంగిక చార్జీలు, వ్యయాలు.
స్థిరాస్తి యొక్క వివరణ: సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1995/2010 తేది: 27.07.2010 ప్రకారం నమోదై ఉండి శ్రీమతి వేలూరు కావ్య భర్త శ్రీ కె.పాల్ ప్రశాంత్‌కి చెంది ఉండి తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, జి.పి. రాజేంద్ర నగర్ మండలం, నెక్నంపూర్ గ్రామం మరియు జి.పి. వద్ద ఉన్న సర్వే నెం.లు 17/అ, ఇ, 18/అ, ఇ మరియు 19/అ, ఇ లలోని 30 చ.గ.ల (570 చ.గ.లలోనిది) విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు కామన్ ఏరియాతో కలుపుకొని 1125 చ.అ.ల విస్తీర్ణము గల ఫ్లాట్ నెం.లు 26 మరియు 27లలో "వంశీ రెసిడెన్సీ"లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నెం. జి-1 యావదాస్తి. సరిహద్దులు: ప్లాట్స్ కొరకు సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 28, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి భూమి. ఫ్లాట్ కొరకు సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కారిడార్ మరియు స్టెయిర్‌కేస్, పడమర: ఖాళీ ప్రదేశం.

పైన తెలిపిన రుణగ్రహీతలు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఈ క్రింది సంతకందారు సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ పైన తెలిపిన ఆస్తులను పైన తెలిపిన తేదీలలో స్వాధీనము చేసుకోవడమైనదని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తిపై ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, జరిపినట్లయితే ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెందవలసిన పైన తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై లెక్కించిన తదుపరి వడ్డీ మరియు వ్యయాలు క్రింద వర్తించును. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

తేది: 18.10.2024, ప్రదేశము: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# ఆమ్‌ఆద్మీ పార్టీకి షాక్




**న్యూఢిల్లీ :** అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఢిల్లీలో అధికార ఆమ్ ఆద్మీ పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీ కీలక నేతగా వ్యవహరించిన అశోక్ గెహ్లాట్ నిన్న ఆప్‌కు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన బీజేపీలో చేరారు. ఢిల్లీ లోని ఆప్ ప్రభుత్వంలో కైలాశ్ గెహ్లాట్ రవాణా శాఖ మంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. అయితే, ఆదివారం ఆయన పార్టీకి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను ముఖ్యమంత్రి అతిశీ ఆమోదించారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఇక రాజీనామా అనంతరం ఆయన బీజేపీలో చేరుతారంటూ వార్తలు వచ్చాయి. ఆ వార్తలను నిజం చేస్తూ ఇవాళ కమలం పార్టీలో చేరారు. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, ఢిల్లీ చీఫ్ వీరేంద్ర సచ్‌దేవ్ సమక్షంలో బీజేపీ కండువా కప్పుకున్నారు. కాగా, రాజీనామా సందర్భంగా ఆప్ ప్రభుత్వంపై కైలాశ్ గెహ్లాట్ తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీ ప్రభుత్వం అసంపూర్తి హామీలు ఇస్తోందన్నారు. ప్రజల హక్కుల కోసం పోరాటం చేయాల్సిన పార్టీ సొంత రాజకీయ అజెండా కోసం పాకులాడుతున్నదని ఆరోపించారు. తాజా పరిణామంతో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆప్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లైంది.

# లగచర్ల గిరిజనులకు అండగా ఉంటాం

## సొంత నియోజకవర్గంలోనే భూములు లాక్కున్నాడంటే సీఎం ఎంత దుర్మార్గుడో తెలుస్తుంది : మాజీ మంత్రి సత్యవతి రాథోడ్



**హైదరాబాద్:** సీఎం సొంత నియోజకవర్గంలో గిరిజనులపై అఘాయిత్యాలకు పాల్పడ్డారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ఆరోపిం చారు. ఎన్నో ఏళ్లుగా ఆ భూములను ఆధారంగా చేసుకొని బతుకు తున్న వారి జీవనాధారాన్ని గుంజుకునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. లగచర్లలో అర్ధరాత్రి సమయంలో పోలీసులు సృష్టించిన అరాచ కంపై బాధితులు ఢిల్లీలోని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాలోతు కవితతో కలిసి ఆమె మీడి యాతో మాట్లాడారు. గత 9 నెలలుగా తమ భూములు ఇవ్వమని లగచర్ల రైతులు చెబూతునే ఉన్నారని సత్యవతి రాథోడ్ అన్నారు. భూములు తీసుకుంటామంటే ఆవేశంలో కొంతమంది దాడి చేశారని చెప్పారు. దాన్ని సాకుగా చూపి మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. అర్ధరాత్రి కరెంట్ తీసేసి, ఇంటర్ నెట్ బంద్ చేసి మహిళలను హింసించారని.. కొట్టారని.. బూతులు తిట్టారని అన్నారు. 51 మంది రైతులపై అక్రమ కేసులు పెట్టారని.. ఊళ్లో ఉన్న మగవాళ్లంతా పారిపోయారని చెప్పారు. మళ్లీ ఏం చేస్తారోనని ఇప్పటికీ భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ధర్మ పోరాటానికి అండగా ఉండాలని రైతులు అన్ని పార్టీల నాయకులను కోరారని సత్యవతి రాథోడ్ తెలిపారు. బీఆర్ఎస్ వారికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికీ కూడా పోలీసులు గ్రామంలోకి వచ్చి ఇంకా అరెస్టులు చేస్తున్నారని పేర్కొన్నారు. బాధితులకు ఉరి శిక్ష పడుతుందని రేవంత్ రెడ్డి సోదరుడు బెదిరిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ భూములు గుంజుకుంటామని చెబుతున్నాడని మండిపడ్డారు. ఢిల్లీ లో మాత్రమే న్యాయం జరుగుతుందని భావించి ఇక్కడకు వచ్చామని తెలిపారు. జాతీయ మానవహక్కుల కమిషన్ ను కలిసి పోలీసులు చేసిన అఘాయిత్యాలపై వివరించామని స్పష్టం చేశారు. జాతీయ ఎస్సీ, ఎస్టీ, మహిళ కమిషన్ ను కూడా కలుస్తామని వెల్లడిరచారు. న్యాయం జరుగుతుందని భావిస్తున్నామని అన్నారు.. రాష్ట్రపతి కూడా ఆదివాసీ బిడ్డే అని.. ఆమె మాకు సమయం ఇస్తే వారికి కూడా ఈ సంఘటనను వివరిస్తాని తెలిపారు. కొద్ది రోజులుగా బాధితుల ఆవేదన చూస్తుంటే కడుపు తరుక్కుపోతోందని అన్నారు. లగచర్ల బాధితులందరికీ బీఆర్ఎస్ పార్టీ తరపున అండగా ఉంటామని తెలిపారు. తండ్రుల వారసత్వంగా వచ్చిన భూములను ఫార్మా కంపెనీ ఇవ్వాలని అంటున్నారని మాలోతు కవిత అన్నారు. ఫార్మా సిటీ కోసం గత ప్రభుత్వం ఇప్పటికే భూములు సేకరించిందని.. దాన్ని కాదని గిరిజనుల భూములను రేవంత్ రెడ్డి లాక్కుంటున్నాడని మండిపడ్డారు.

U GRO CAPITAL

**U GRO Capital Limited**
4వ అంతస్తు, టవర్ 3, ఈక్వినాక్స్ బిజినెస్ పార్క్, ఎల్‌బిఎస్ రోడ్, కుర్లా, ముంబయి - 400070.

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 మరియు 9 యొక్క నిబంధనతో చదువబడుతూ స్థిరాస్తి(లు) ("సెక్యూర్డ్ ఆస్తి(లు)") యొక్క అమ్మకానికి 15 రోజుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా U GRO క్యాపిటల్ లిమిటెడ్ ("సెక్యూర్డ్ క్రెడిటార్")కు తనఖాపెట్టిన/ ఛార్జ్‌చేయబడిన దిగువ వివరించిన సెక్యూర్డ్ ఆస్తి(లు) సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినవి. అవి దిగువ తెలిపిన విధంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల) నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ తెలిపిన విధంగా బకాయి ఉన్న మొత్తములను వసూలయ్యే తేది వరకు దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకునేందుకు దిగువ తెలిపిన తేదీన మరియు సమయాన "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికపై విక్రయించబడును. రిజర్వు ధర, బయానా (ఇఎండి) మరియు బయానా డిపాజిట్‌కు ఆఖరు తేది కూడా దిగువ తెలుపబడినది.

| రుణగ్రహీత(లు)/ హామీదారు(ల) వివరములు | డిమాండ్ నోటీసు వివరములు | వేలం వివరములు | |
|---|---|---|---|
| 1. గురునానక్ ఎంటర్‌ప్రైజెస్<br>2. జోగిందర్ సింగ్ సర్దార్<br>3. హర్మిందర్ కౌర్ సర్దార్ని<br>రుణ ఖాతా నెం.<br>HCFHYDSEC00001025158 | నోటీసు తేది:<br>08.05.2023<br>రావలసిన బకాయి మొత్తం:<br>08.05.2023 నాటికి<br>రూ. 3391335/- | రిజర్వు ధర : | రూ. 5042250/- |
| | | బయానా : | రూ. 504225/- |
| | | బయానా డిపాజిట్‌కు ఆఖరు తేది: | 09-12-2024 |
| | | వేలం తేది : | 11-12-2024 |
| | | వేలం సమయం : | ఉ॥11 గంటల నుండి మ॥ 1.00గం॥ వరకు |
| | | పెంపుదల విలువ : | రూ. 1,00,000/- |

సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: ఆస్తి 1: రంగారెడ్డి జిల్లా, జిహెచ్ఎంసి, రాజేంద్రనగర్ సర్కిల్, అత్తాపూర్ గ్రామం, ముష్క్‌మహల్ వద్ద (135.00 చ.గ.లకు గాను) 65.00 చ.గ.లు లేదా తత్సమానమైన 54.34 చ.మీ.ల విస్తీర్ణములో 100.00 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో (ఆర్‌సిసి) నిర్మించి ఇ.నెం. 4-8-142/1/బి తో గల ఆవరణములోని నివాస గృహములో ఉత్తరపు భాగము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కుల్‌దీప్ కౌర్ ప్లాట్, దక్షిణం: ఇ.నెం. 4-8-142/1/బితో దక్షిణపు పోర్షన్, తూర్పు: కుందన్ కౌర్ సదాన యొక్క ప్లాట్, పడమర: 15'-0" వెడల్పు రోడ్డు.
ఆస్తి 2: రంగారెడ్డి జిల్లా, జిహెచ్ఎంసి, రాజేంద్రనగర్ సర్కిల్, అత్తాపూర్ గ్రామం, ముష్క్‌మహల్ వద్ద (135.00 చ.గ.లకు గాను) 70.00 చ.గ.లు లేదా తత్సమానమైన 58.52 చ.మీ.ల విస్తీర్ణములో 100.00 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో (ఆర్‌సిసి) నిర్మించి ఇ.నెం. 4-8-142/1/బి తో గల ఆవరణములోని నివాస గృహములో దక్షిణపు భాగము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఇ.నెం. 4-8-142/1/బితో ఉత్తరపు పోర్షన్, దక్షిణం: శంకర్ సింగ్ యొక్క ప్లాటు, తూర్పు: కుందన్ కౌర్ సదాన యొక్క ప్లాట్, పడమర: 15'-0" వెడల్పు రోడ్డు.

అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కొరకు U GRO క్యాపిటల్ లిమిటెడ్ /సెక్యూర్డ్ క్రెడిటార్ అనగా www.ugrocapital.com లేదా దిగువ సంతకందారు authorised.officer@ugrocapital.com లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయగలరు.

తేది: 19.11.2024, ప్రదేశము: రంగారెడ్డి
అధీకృత అధికారి - UGRO క్యాపిటల్ లిమిటెడ్

# హామీల అమలులో రేవంత్‌రెడ్డి డకౌట్ : హరీశ్‌రావు

**హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి డకౌట్ అయ్యారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. పేదోళ్ల ఇండ్లు కూలగొట్టడమే రేవంత్ హిట్ వికెట్ అని పేర్కొన్నారు. తుర్కయాంజల్ జేబీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ ఛాంపియన్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌లో హరీశ్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గెలిచిన టీం కాదు, ఓడిపోయిన టీం కూడా బాగా ఆడారు. గెలుపోటములు చాలా సహజం. భవిష్యత్తులో గెలుపు కోసం పోరాటం చేయాలి. ఆరు గ్యారెంటీలు బంద్ పెట్టి మూసీ దుకాణం మొదలు పెట్టిండు రేవంత్ రెడ్డి. 31 ఎస్టీపీలు, రూ. 3800 కోట్లతో మూసీ అభివృద్ధిని కేసీఆర్ ప్రారంభించాడు. కాళేశ్వరం ద్వారా గోదావరి నీళ్లను రూ. 1100 కోట్లతో మూసీలో పోయాలని ప్లాన్ చేశారు. మూసీ శుద్ధి చేయాలంటే గోదావరి నీళ్లు తేవాలి. అంతేగాని గరీబోళ్ల ఇల్లు కూలగొట్టడం కాదు. మూసీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తా అంటే బీఆర్ఎస్ ఊరుకోదు అని హరీశ్‌రావు హెచ్చరించారు. ఆరు గ్యారెంటీలు అన్నడు మోసం చేసిండు. పింఛన్లు, విద్య భరోసా కార్డు, ఉద్యోగాలు ఏవీ లేవు. ఇప్పటి వరకు ఒక్క విద్యార్థికి కూడా స్కాలర్‌షిప్స్ డబ్బులు ఇవ్వలేదు. డిగ్రీ పాస్ అయిన విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ప్రతి సంవత్సరం రూ. 20 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చారు. ఏడాది అవుతున్నది ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు రేవంత్ అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.



## జనాభా పెరుగుదలతో
# వనరుల కొరత !

సంపాదకీయం

జనాభా పెరుగుదల వనరులకు ముప్పుగా పరిణమించనుంది. ఆరత్లాంటి దేశాలు ఇప్పటికే జనాభాతో సమస్యలు ఎదర్కొంటోంది. మేమిద్దరం..మాకిద్దరు.. అన్న నినాదం చాలా పాతది. మళ్లీ ఇప్పుడు ఆ నినాదాన్ని విధానంగా తీసుకుని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఏర్పడిరది. జనాభా నియంత్రణ అన్నది అన్ని వర్గాలకు,కులాలకు సమానంగా ఉండాలి. దీనిలో నియంత్రణఅన్నది ఉండరాదు. దీనికితోడుయువత జనాభాతగ్గుతోందన్న ఆందోళన కూడా ఉంది. జనాభా నియంత్రణ అత్యవసర, తక్షణ చర్యగా మారాలి. కేంద్ర,రాష్టాల్రు జనాభా నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలి. జనాభా నియంత్రణ అన్నది దేశ విశాల ప్రయోజన చర్యగా గుర్తించాలి. ఇందులో ఎలాంటి భేషజాలకు పోరాదు. ఎలాంటి బుజ్జగింపులకు తావుండరాదు. అలాగే మతాల ఆధారంగా జనాభాపై ఆంక్షలుఉండరాదు. దేశంలో జన విస్ఫోటనంతో ఇప్పటికే ఆహారభద్రత ఆందోళనకరంగగా మారింది. నిరుద్యోగం పెరుగుతోంది. వనరులు రోజురోజుకూ హరించుకుపోతున్నాయి. ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా ఆకలిగొన్నవారు కోట్లలోనే ఉంటున్నారు. ఉన్నవారికే తిండీగుడ్డా, గూడు లేకుండా పోతుంది. ప్రపంచ జనాభా 800 కోట్లకు చేరడం ఒక ఎత్తయితే మనదేశ జనాభా మరింతగా పెరిగి చైనాను అధిగమించింది. దాదాపు 140 కోట్లు అంటున్నా ...145 కోట్లు ఉండవచ్చని అంచనా.రానున్న జనాభా లెక్కల సేకరణలో ఇది మరింత స్పష్టత రానుంది.

### జనాభా పెరుగుదలపై ఐక్యరాజ్యసమితి లెక్కలు

ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి. దీనికితోడు పట్టణీకరణతో ప్రకృతి ధ్వంసం అవుతోంది. కాలుష్యం పెరుగుతోంది. సహజవనరులపై దాడి జరుగుతోంది. జనాభా నియంత్రణపై దేశంలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. గతంలో ఇద్దరు లేక ముగ్గురు అన్న నినాదం బాగా ప్రాచర్యం అయ్యింది. ఇకపోతే పెరుగుతున్న జీవనప్రమాణాల కారణంగా మరణాల రేటు కూడా తగ్గుతోంది. దీంతో వృద్దుల సంఖ్య కూడా పెరుగుతోంది. ఈక్రమంలో దేశంలో ఆహారకొరత రాకుండా చూసుకోవాలి. వనరులు దెబ్బతినకుండా చూసుకోవాలి. ఉన్నవారందరికి గాలి,నీరు సక్రమంగా అందుతుందా లేదా అన్నది కూడా అంచనా వేసుకోవాలి. జనభా పెరుగుదల మానవాళి చరిత్రలో ఓ మైలురాయిగా మారిన నేపథ్యంలో నియంత్రణ కూడా మనచేతుల్లోనే ఉందని గుర్తించి ముందుకు సాగాలి. పేద దేశాల్లో జనాభా గరిష్ట స్థాయిలో పెరుగుతూ ఉంటే, ధనిక దేశాల్లో దీనికి భిన్నమైన స్థితి! 800 కోట్ల జనాభాలో ఆసియా, ఆఫ్రికా దేశాలదే సింహభాగం. దానిలోనూ మన దేశానిదే పైచేయి. గడిచిన పన్నెండేళ్లలో భారత్‌లో 17.7 కోట్ల మంది పెరగగా, చైనాలో 7.3 కోట్ల మంది పెరిగారని ఐక్యరాజ్యసమితి ఇప్పటికే పేర్కొంది. 2050 నాటికి 170 కోట్ల జనాభాతో భారత్ తొలి స్థానానికి, అదే సమయంలో చైనా జనాభా 130 కోట్లకు పరిమితం కానుందని అంచనా! ప్రపంచ జనాభా 2037 నాటికి 900 కోట్లకు, 2058 నాటికి వెయ్యి కోట్లకు, 2080 నాటికి 1400 కోట్లకు చేరుతుందని భావిస్తున్నారు. ఈలెక్కల అంచనాల మేరకు భారత్‌లోనే జన విస్ఫోటనం విపరీతంగా ఉంది. దీనిని అభివృద్దిగా కంటే తిరోగమనంగానే చూడాలి. జనాభాను పెంచుకుంటూ పోతే వారికి తినడా నికి తిండికూడా పెట్టలేని దౌర్భాగ్యానికి చేరుకోగలమని గుర్తించాలి. ఎవరికి వారు దీనిపై నియంత్రణ పాటించాలి. భూగోళం మీద జీవం ఉనికి ప్రారంభమైనప్పటి నుండి ఈ స్థాయిలో పురోగతి సాధించిన మరో జీవి లేదనడం అతిశయోక్తి కాదు. జంతువుల్లో జంతువుగా మనుగడ కోసం పోరాడిన స్థితి నుండి బుద్ధిజీవిగా మారేంత వరకు మానవజాతి సాగించిన ఈ ప్రయాణం అనితర సాధ్యం! ఈ క్రమంలోనే భూగోళమంతా మనుషులు విస్తరించారు. భిన్న వాతావరణ పరిస్థితులను, ప్రకృతి వైపరీత్యాలను ఎదర్కొని ముందుకు సాగతున్నారు. అయితే, ఈ విస్తరణ భూగోళమంతా ఒకే మాదిరి జరగలేదు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా జరిగింది. మనుగడ పోరాటంలో భాగంగా మనిషి సాగించిన వలసలూ జనాభా సంఖ్యను ప్రభావితం చేశాయి. నాగరికత పెరిగిన తరువాత పేదరికం కూడా కుటుంబాలలో సభ్యుల సంఖ్యను ప్రభావితం చేసింది. సంతానం ఎక్కువుంటే సంపాదించే వారి సంఖ్య పెరుగుతుందని అనుకోవడం ఇప్పటికీ వింటూనే ఉంటాం. ఐక్యరాజ్య సమితి తాజాగా విడుదల చేసిన నివేదిక కూడా ఇదే విషయాన్ని చెబుతోంది. జనాభా ఈ స్థాయికి చేరుకోవడం మానవాళికి వరమా..శాపమా అన్న లెక్కలు వేసుకుని, అందుకు అనుగుణంగా ప్రభుత్వాలు ఎటువంటి విధానాలు అవలంబించాలన్నది చర్చచేయాలి. జనాభా విస్ఫోటనం తీవ్ర ఆందోళన కలిగించే అంశం. చైనాలో ఒకప్పుడు వన్ ఆర్ నన్ నినాదం ఇచ్చిన ఆ దేశ ప్రభుత్వం జనాభాను నియంత్రించగలిగింది. ఇప్పుడు ఒకరు, లేదా ఇద్దరు అంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. కొన్ని దేశాల్లో పిల్లలను ఎక్కువగా కనేవారికి అక్కడి ప్రభుత్వాలు అనేక రాయితీలు కల్పిస్తున్నాయి. రష్యాలాంటి చలిదేశాల్లో ఇది ఆహ్వానించదగ్గదే. ప్రస్తుతం మన దేశంలో యువకుల సంఖ్య అత్యధికంగా ఉంది. మరో యాభై ఏళ్ళ తరువాత ఇదే స్థితి ఉంటుందన్న గ్యారంటీ లేదు. పిల్లలను కనాలా..వద్దా అన్నది భార్యాభర్తలే నిర్ణయించుకుంటారు. అయితే ఎంతమందిని కనాలన్నది ప్రభుత్వం నిర్ణయించాలి. దేశంలోని వనరులను, ఆర్థిక స్థితిగతులను బట్టి జనాభా నియంత్రణ ఇప్పుడే తక్షణావసరమైన చర్యగాచూడాలి. పిల్లలను కంటూ పోతే అటు తల్లికి, ఇటు దేశానికి తీరని నష్టం వాటిల్లగలదు. తల్లి ఆరోగ్యం దెబ్బతిన్నట్లుగానే దేశసౌభాగ్యం కూడా దెబ్బతినగలదు. అందువల్ల దేశంలో ఏకీకృత జనాభా విధానం రావాలి. జనాభా నియంత్రణ అన్నది నిరంకుశంగా మారాలి. కొన్నేళ్ల పాటు ఇలా చేస్తూ పోతే తప్ప మన జానాభాను అదుపులో పెట్టుకోలేం. ఇందుకు కేంద్రం తక్షణంగా స్పందించాలి. తక్షణ చర్యలు చేపట్టాలి. జనాభా నియంత్రణ అన్నది యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. ఇందుకు కఠిన చర్యలకు ఉపక్రమించాలి. అలాగే ఇందుకు చట్టం చేసి ముందుకు సాగితేనే దేశం పురోగమించగలదు. యువతను ఇందుకు అనుగుణంగా చైతన్యం చేయాలి.

# మహారాష్ట్రను దోచుకునేందుకు పెద్ద ప్లాన్

**పుణె,నవంబర్18(నినాదం):**

ఇద్దరు గుజరాతీలు దేశంలోనే రెండో అతిపెద్ద రాష్ట్రమైన మహారాష్ట్రను దోచుకునేందుకు ప్లాన్ చేశారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. 11 ఏండ్లలో మహారాష్ట్రకు మోదీ సర్కారు చేసిందేమీ లేదని అన్నారు. ఒకప్పుడు అంబానీ, అదాని కోసం పనిచేసేవారని, ఇప్పుడు కేవలం అదానీ కోసమే పనిచేస్తున్నారంటూ దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ లలో గ్యారెంటీలన్నీ అమలు చేశామని పునరుద్ఘాటించారు. మహారాష్ట్ర ప్రచారంలో భాగంగా పుణెలో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశ ఆర్థిక రాజధాని ముంబై అడ్డాగా రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. మోదీ.. కోవర్ట్ ఆపరేషన్‌తో మహారాష్ట్రను విద్రోహుల అడ్డాగా మార్చారని అన్నారు. కేంద్ర మంత్రి ఆధ్వర్యంలో ఓ కమిటీ ఏర్పాటు చేసి హైదరాబాద్ వస్తే తాను సచివాలయంలో కూర్చోబెట్టి ప్రతి విషయాన్ని గణాంకాలతో సహా వివరించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. తప్పుని నిరూపిస్తే క్షమాపణ కోరుతానని అన్నారు. మోదీ ప్రధానమంత్రి అయ్యాక కార్పొరేట్ కంపెనీల అప్పులు రూ.16 లక్షల కోట్లు మాఫీ చేశారని, తాము రైతులకు రుణమాఫీ చేస్తే బీజేపీ నేతలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. చిన్న కార్యకర్త శిందేను బాలాసాహెబ్ మంత్రి వరకు తీసుకువస్తే ఆయనను ఉద్ధవ్ ఠాక్రేకు వ్యతిరేకంగా మోదీకి గులాంగా మారారని, శరద్ పవార్ సొంత బిడ్డను కాదని సోదరుని కుమారుడు అజిత్ పవార్‌కు మంత్రి పదవులు ఇస్తే ఆయనను మోదీకి గులాంగా మారారని ఆరోపించారు. అశోక్ చవాన్‌ను కాంగ్రెస్ ముఖ్యమంత్రి చేస్తే ఆయన మోదీకి గులామయ్యారన్నారు. ముంబయిలోని ధారావిని కబ్జా చేసేందుకు విద్రోహులైన శిందే, అజిత్ పవార్, అశోక్ చవాన్‌ను వినియోగించుకుంటున్నారని ఆరోపించారు. 12 కోట్ల మహారాష్ట్ర ప్రజలకు తాను విజ్ఞప్తి చేస్తున్నానని, ఇది ఎన్నిక కాదని, ధర్మయుద్ధమని అన్నారు. ప్రజలు ఆలోచించి వచ్చే ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీకి (ఎంవీఏ) ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ లో విభేదాలంటూ వాట్సాప్ యూనివర్సిటీలో బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. హిమాచల్ ప్రదేశ్‌లో 95 శాతానికిపైగా ప్రజలు హిందువులు.. వారు బీజేపీకి ఓటు వేయలేదని అన్నారు. మహారాష్ట్ర ప్రజలు కూడా కాంగ్రెస్‌ను ఆదరిస్తారనే సంపూర్ణ విశ్వాసం తనకు ఉందని చెప్పారు.

. నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత రూ.400 గ్యాస్ సిలిండర్‌ను రూ.1200కు పెంచారన్నారు. సిలిండర్ ధర పెంపు ద్వారా పేద మహిళలు రూపాయి రూపాయి వంటింట్లో దాచుకున్న డబ్బును మోడీ చోరీ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో పేద మహిళలకు రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం? 50 లక్షల కుటుంబాలు రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం.. కావాలంటే ఆ వివరాలు అందిస్తామన్నారు.

రైతులకు 24 గంటలు ఉచిత కరెంట్ సరఫరా చేస్తున్నాం.. పట్టణాలు, పల్లెల్లో పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇస్తున్నామన్నారు. స్వాతంత్ర్యం, ʽర వచ్చిన తర్వాత ఏ రాష్ట్రంలోనూ రానంత ధాన్యం దిగుబడి తెలంగాణలో ఈ సారి వచ్చిందన్నారు. మొత్తం 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిరది.. ఎమ్మెస్పీకి అదనంగా రైతులకు ప్రతి క్వింటాకు మా ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తోందన్నారు. పేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందించేందుకు గానూ సోనియా గాంధీ నేతృత్వంలో దేశంలోనే మొదటి సారిగా రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఇప్పుడు దానిని తెలంగాణలో మేం రూ.10 లక్షలకు పెంచాం.పేదల వైద్యానికి ఇప్పటి వరకు రూ.50 వేల కోట్లు తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. మా గ్యారంటీలు కచ్చితమైన గ్యారంటీలు.. మోదీ గ్యారంటీలు కాదు.. భారతీయ జుటా పార్టీ గ్యారంటీలు కాదన్నారు. తెలంగాణ ఇస్తానని సోనియా హామీ ఇచ్చారు.. ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ దెబ్బతింటదని తెలిసినా ఇచ్చారన్నారు. ఈ రోజుతో ఎన్నికల ప్రచారం ముగుస్తున్నందున మోడీ.. బీజేపీ నాయకులు రేపు హైదరాబాద్ వస్తే సచివాలయంలో కూర్చోబెట్టి నేను చెప్పిన ప్రతి అంశం వివరాలు అందజేస్తా?అందులో ఏమైనా తప్పు ఉంటే క్షమాపణలు చెబుతా అన్నారు.

మహారాష్ట్రలో ఎంవీఏను గెలిపిస్తే తెలంగాణలో అమలవుతున్న అన్ని హామీలు మహారాష్ట్రలో అమలవుతాయన్నారు. విలేకరుల ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి జవాబులు అన్నారు. మైనారిటీ రిజర్వేషన్లు చట్టపరంగా చేయాల్సినవి? తెలంగాణలో మేం 4 శాతం అమలు చేస్తున్నాం.. ఇక్కడ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇక్కడ చర్చించి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. మోడీకి కేంద్రంలో పదకొండేళ్లలో విజయ గాథ లేదు.. గుజరాత్‌లోనూ లేదు.. చరిత్రలో మహారాష్ట్ర గురించి శివాజీ.. అంబేడ్కర్ తదితరుల గొప్పతానాన్ని చదువుకున్నారని తెలిపారు. ఇప్పుడు మీరు షిండే.. అజిత్ పవార్ గురించి ఏం చెప్పాలనుకుంటున్నారు..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ లో విభేదాలంటూ బీజేపీ వాట్సాప్ యూనివర్సిటీ తప్పుడు ప్రచారం చేస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు.



# ఏడాదిలోపే 50వేల ఉద్యోగాలిచ్చాం

**హైదరాబాద్, నినాదం:**

రైతుల ఆదాయం రెట్టింపు చేయకపోగా వారికి వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు.16 నెలల పాటు రైతులు ధర్నాలు, ఆందోళనలు చేశారన్నారు. ఆ సమయంలో 700 మందికిపైగా రైతులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. దేశంలోనే అత్యధికంగా మహారాష్ట్రలోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు%ా% ఈ విషయంపై ప్రధాన మంత్రి మాట్లాడరు..? అని ప్రశ్నించారు. నేను ఎంపీగా ఉన్నప్పుడు 2 కోట్ల ఉద్యోగాలపై లోక్‌సభలో ప్రశ్నించా అన్నారు. కేవలం 7.50 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని సమాధానం ఇచ్చారు%ా% అంటే పదకొండేళ్ల పాలనలో ఒక్క శాతం ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. రైతులు, పేదలు, ఉద్యోగాల విషయంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇచ్చిన హామీలంటిన్నిలో విఫలమైన నరేంద్ర మోదీ తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ ల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో తాను సవాల్ విసురుతున్నా అన్నారు. కేంద్ర మంత్రి లేదా కేంద్ర ఉన్నతాధికారి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసి తెలంగాణకు పంపాలని తెలిపారు. వాళ్లకు వివరాలు ఇస్తాం.. అవసరమైతే వారి విమాన ఖర్చులు మేమే భరిస్తామన్నారు. మేము 50 రోజుల్లో రైతుల రుణ ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేసి రుణ మాఫీ చేశాం. ప్రతి రైతు ఖాతా వివరాలు అందిస్తామన్నారు. తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. ఎల్‌బీ నగర్ స్టేడియంలో స్వయంగా నేను నియామక పత్రాలు అందించా అన్నారు. తెలంగాణలో మహిళలు ఎక్కడి నుంచైనా ఎక్కడి వరకైనా ఉచితంగా ప్రయణించే అవకాశం కల్పించాలన్నారు. ఇప్పటికే కోట్లాది మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని తెలిపారు. 2004లో సోనియా గాంధీ సూచన మేరకు దీపం పథకం కింద రూ.400 కే గ్యాస్ సిలిండర్..స్టవ్ కేంద్ర ప్రభుత్వం అందజేసిందన్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత రూ.400 గ్యాస్ సిలిండర్‌ను రూ.1200కు పెంచారన్నారు. సిలిండర్ ధర పెంపు ద్వారా పేద మహిళలు రూపాయి రూపాయి వంటింట్లో దాచుకున్న డబ్బును మోడీ చోరీ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో పేద మహిళలకు రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం%ా% 50 లక్షల కుటుంబాలు రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం.. కావాలంటే ఆ వివరాలు అందిస్తామన్నారు.రైతులకు 24 గంటలు ఉచిత కరెంట్ సరఫరా చేస్తున్నాం.. పట్టణాలు, పల్లెల్లో పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇస్తున్నామన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ రాష్ట్రంలోనూ రానంత ధాన్యం దిగుబడి తెలంగాణలో ఈ సారి వచ్చిందన్నారు. మొత్తం 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిరది.. ఎమ్మెస్పీకి అదనంగా రైతులకు ప్రతి క్వింటాకు మా ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తోందన్నారు. పేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందించేందుకు గానూ సోనియా గాంధీ నేతృత్వంలో దేశంలోనే మొదటి సారిగా రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఇప్పుడు దానిని తెలంగాణలో మేం రూ.10 లక్షలకు పెంచాం%ా%పేదల వైద్యానికి ఇప్పటి వరకు రూ.50 వేల కోట్లు తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. మా గ్యారంటీలు కచ్చితమైన గ్యారంటీలు.. మోదీ గ్యారంటీలు కాదు.. భారతీయ జుటా పార్టీ గ్యారంటీలు కాదన్నారు. తెలంగాణ ఇస్తానని సోనియా హామీ ఇచ్చారు.. ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ దెబ్బతింటదని తెలిసినా ఇచ్చారన్నారు. ఈ రోజుతో ఎన్నికల ప్రచారం ముగుస్తున్నందున మోడీ.. బీజేపీ నాయకులు రేపు హైదరాబాద్ వస్తే సచివాలయంలో కూర్చోబెట్టి నేను చెప్పిన ప్రతి అంశం వివరాలు అందజేస్తా%ా%అందులో ఏమైనా తప్పు ఉంటే క్షమాపణలు చెబుతా అన్నారు. మోడీకి%ా% పదకొండేళ్ల కాలంలో దేశంలోనూ, మహారాష్ట్రలోనూ విజయగాథలు (సక్సెస్ స్టోరీలు) ఏం లేవన్నారు. ముంబయి దేశానికి ఆర్థిక రాజధాని%ా% మహారాష్ట్రలో రాజకీయంగా దేశంలో రెండో పెద్ద రాష్ట్రం..అటువంటి రాష్ట్రాన్ని మోదీ కోవర్ట్ ఆపరేషన్లు.. విద్రోహుల అడ్డాగా మార్చారన్నారు. చిన్న కార్యకర్త శిందేను బాలాసాహెబ్ మంత్రి వరకు తీసుకువస్తే ఆయనను ఉద్ధవ్ ఠాక్రేకు వ్యతిరేకంగా మోదీకి గులాంగా మారారని తెలిపారు. శరద్ పవార్ సొంత బిడ్డను కాదని సోదరుని కుమారుడు అజిత్ పవార్‌ను మంత్రి పదవులు ఇస్తే ఆయనను మోదీకి గులాంగా మారారని మండిపడ్డారు. అశోక్ చవాన్‌ను కాంగ్రెస్ ముఖ్యమంత్రి చేస్తే ఆయన మోదీకి గులాంగా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. ముంబయిలోని ధారావిని కబ్జా చేసేందుకు విద్రోహులైన శిందే, అజిత్ పవార్, అశోక్ చవాన్‌ను వినియోగించుకుంటున్నారని తెలిపారు. రూ.12 కోట్ల మహారాష్ట్ర ప్రజలకు ఒకటి విజ్ఞప్తి చేస్తున్నా అన్నారు. ఇది ఎన్నిక కాదు.. ఇదో యుద్ధం.. గుజరాత్‌కు చెందిన ఇద్దరు మహారాష్ట్రను దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర ప్రజలు ఆలోచించి వచ్చే ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీకి (ఎంవీఏ) ఓటు వేయాలన్నారు.మహారాష్ట్రలో ఎంవీఏను గెలిపిస్తే తెలంగాణలో అమలవుతున్న అన్ని హామీలు మహారాష్ట్రలో అమలవుతాయన్నారు. విలేకరుల ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి జవాబులు అన్నారు. మైనారిటీ రిజర్వేషన్లు చట్టపరంగా చేయాల్సినవి%ా% తెలంగాణలో మేం 4 శాతం అమలు చేస్తున్నాం.. ఇక్కడ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇక్కడ చర్చించి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. మోడీకి కేంద్రంలో పదకొండేళ్లలో విజయ గాథ లేదు.. గుజరాత్‌లోనూ లేదు.. చరిత్రలో మహారాష్ట్ర గురించి శివాజీ.. అంబేడ్కర్ తదితరుల గొప్పతానాన్ని చదువుకున్నారని తెలిపారు.ఇప్పుడు మీరు షిండే.. అజిత్ పవార్ గురించి ఏం చెప్పాలనుకుంటున్నారు..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ లో విభేదాలంటూ బీజేపీ వాట్సాప్ యూనివర్సిటీ తప్పుడు ప్రచారం చేస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలోనూ జూనియర్లు.. సీనియర్లు అని ప్రచారం చేశారన్నారు.కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్‌లోనూ అలానే

# శ్రీవాణి ట్రస్ట్ రద్దు



**తిరుమల, నినాదం:**

టీటీడీ పాలక మండలి పలు సంచలన నిర్ణయాలు తీసుకుంది. శ్రీవాణి ట్రస్టును రద్దు చేస్తూ ప్రకటన జారీ చేసింది. పర్యాటకం ద్వారా దర్శన టికెట్లను కేటాయించే పద్దతిని కూడా పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకించింది. సామాన్య భక్తులకు రెండు, మూడు గంటల్లోనే దర్శనం కల్పించేలా మార్పులు చేసేందుకు చర్యలు చేపట్టింది. సర్వదర్శనానికి వచ్చే భక్తులకు 2 నుంచి 3 గంటల్లోగా దర్శన భాగ్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని తితిదే నిర్ణయించింది. తితిదేలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను ప్రభుత్వానికి అప్పగించనుంది. ఈ మేరకు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శ్రీవాణి ట్రస్టు రద్దు చేయాలని నిర్ణయించారు. సమావేశం వివరాలను బీఆర్ నాయుడు మీడియాకు వెల్లడిరచారు. శ్రీనివాస సేతు పైవంతెన కు గరుడ వారధిగా నామకరణం చేయాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. తిరుమల డంపింగ్ యార్డు లోని చెత్తను 3 నెలల్లో తొలగిస్తామి అన్నారు. తిరుమలలో రాజకీయాలు మాట్లాడకుండా చర్యలు తీసుకుం టామని కూడా తెలిపారు. ప్రైవేటు బ్యాంకుల్లో నగదును ప్రభుత్వ బ్యాంకుల్లోకి బదలాయిస్తామని, శారదా పీఠం లీజును రద్దు చేసి స్థలాన్ని స్వాధీనం చేసుకుంటామని ఛైర్మన్ తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న ముంతాజ్ హోటల్ అనుమతులు రద్దు చేస్తున్నట్లు వెల్లడిరచారు. తిరుపతి ప్రజలకు ప్రతినెల మొదటి మంగళవారం దర్శనానికి అవకాశం కల్పిస్తాం అని బీఆర్ నాయుడు పేర్కొన్నారు. కంపార్ట్‌మెంట్లలో భక్తులు ఇబ్బందులు పడకుండా త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడిరచారు. టీటీడీలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులను వీఆర్ఎస్ లేదా ప్రభుత్వ శాఖల్లోకి బదిలీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు ప్రకటన జారీ చేశారు. తిరుమల డంపింగ్ యార్డులోని చెత్తను మూడు నెలల్లో క్లియర్ చేయాలని టీటీడీ నిర్ణయించింది. శ్రీనివాససేతు పేరుని గరుడ వారధిగా మార్పు చేస్తున్నట్లు ప్రకటించింది. అలిపిరిలో దేవలోక్‌కు కేటాయించిన 20 ఎకరాల భూమిని టీటీడీకి అప్పగించే విధంగా ప్రభుత్వానికి లేఖ రాయాలని నిర్ణయించినట్లు బి.ఆర్. నాయుడు వెల్లడిరచారు. అలాగే తిరుమల పరిసర ప్రాంతాల్లో రాజకీయాలు మాట్లాడడంపై నిషేధం విధించారు. ఈ నిబంధనలు అతిక్రమిస్తే కేసులు పెడుతామని ఆయన హెచ్చరించారు. స్థానికులకు శ్రీవాణి ట్రస్టును రద్దు చేస్తూ టికెట్ల విక్రయం ద్వారా వచ్చే సొమ్మును టీటీడీ అకౌంట్‌లోనే జమ అయ్యేలా నిర్ణయం తీసుకుంది. స్వామి వారికి చెందిన నగదును ప్రైవేట్ బ్యాంకు డిపాజిట్లు నుంచి ప్రభుత్వ బ్యాంకుల్లో జమ చేసేలా టీటీడీ పాలకమండలి నిర్ణయం తీసుకుంది. అన్నదానంలో నూతనంగా మరో ప్రసాదాన్ని భక్తులకు వడ్డించాలని టీటీడీ బోర్డు నిర్ణయించింది. శ్రీవారి ప్రసాదాల్లో నాణ్యమైన నెయ్యి వినియోగించేందుకు కమిటీ ఏర్పాటు చేయాలని తీర్మానించింది. టీటీడీ ఉద్యోగులకు ఇస్తున్న బ్రహ్మోత్సవ బహుమానాన్ని రూ.14 వేల నుంచి రూ.15,400లకు పెంచుతూ ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. వైసీపీ హయాంలో శారద పీఠానికి కేటాయించిన భూములు రద్దు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. అలాగే ఆ స్థలంలో పీఠం నిర్మించిన బిల్డింగ్‌ని కూల్చివేయాలని నిర్ణయం తీసుకుంది. టూరిజం శాఖకు కేటాయిస్తున్న 4 వేల ఎస్ఈడీ టిక్కెట్లు రద్దు చేస్తూ టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు.

# లోక కళ్యాణం కోసం రుషుల కృషి !

**తిరుమల :**

పూర్వకాలంలో మహర్షులు నిరంతరం హోమాలను నిర్వహించు కునేవారు. హోమాలు,జపతపాలువారిజీవనంలో నిత్యకృత్యాలు. ఇవన్నీ కూడా లోక కళ్యాణం కోసమే. మహర్షులు ఈ హోమాలను తమ కోరికలను తీర్చుకోవడం కోసం కాకుండా, ప్రజల క్షేమం గురించి ఉద్దేశించి చేసినవే! అంటే లోక కళ్యాణం కోసం అన్నమాట!హోమాలు చాలావరకు మనలో వున్న లోపాలను సవరించడానికి, దోషాల నుండి తప్పించుకోవడానికి చేస్తారు. ఏ ఒక్క గ్రహానికి సంబంధించిన శక్తి భూమిమీద తక్కువగా వున్నా.. అసమతుల్యతలు ఏర్పడుతాయి. అందుకే ఆయా గ్రహానికి సంబంధించిన మూలికలు, ధన్యాలు, ఇతర వస్తువులతో హోమాలు చేస్తారు. హోమాలు చేయడానికి ముఖ్య ఉద్దేశం గ్రహాలను సవరించడానికే. ఈ హోమానికి సంబంధించి జ్యోతిషవేత్తలు మానవాళికి కొన్ని సూచనలు అందిస్తున్నారు. అవేమిటంటే.. ఎవరైనా ఒక వ్యక్తిపై నవగ్రహాలలో ఏదో ఒక గ్రహ ప్రభావం తక్కువగా వుంటే.. దానికి సంబంధించిన విషయాలలోను, రంగాలలోను, కార్యకలాపాలలోను వ్యతిరేక ఫలితాలు వస్తాయి. అటువంటి సమయాలలో వారి ఇళ్లలో ఈ హోమాలను నిర్వహించుకునే చక్కటి ఫలితాలు అందుతాయి. ఈ హోమాలలో ఒక్కొక్క గ్రహానికి సంబంధించి రకరకాల మూలికలను ఉపయోగిస్తారు. శనిగ్రహం కోసం శమీ వృక్ష సమిధును, రాహువు కోసం గరిక, సూర్యానుగ్రమం కోసం అర్క సమిధి, కేతు గ్రహ ఉపశాంతి దర్భను ఉపయోగిస్తారు. ఆయుర్వేదం ప్రకారం మనం గ్రహిస్తే.. అర్క సమిధి, కుష్టు వ్యాధిని నయం చేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది.

# జగనన్న కాలనీలో విచారణ చేయాలి

- అధికారుల నివేదికలకు వాస్తవ పరిస్థితులకు తేడా
- ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యాయి. అయితే సభలో ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు సీరియస్ కామెంట్స్ చేశారు. జగనన్న కాలనీల్లో పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని కోరారు. అధికారుల నివేదికలకు వాస్తవ పరిస్థితులకు చాలా తేడా ఉందని అన్నారు. తప్పుడు నివేదికలు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ ఆదేశించారు. ఒక అధికారిపై చర్యలు చేపడితే మిగిలిన అధికారులు ఇలా చేయరని.. అధికారులు ఇలాంటి పద్ధతులు వెంటనే మానుకోవాలని ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు హెచ్చరించారు. జగనన్న హౌసింగ్ ఇళ్లల్లో పూర్తి విచారణ చేయాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే ఆదేశించారని మంత్రి కొలుసు పార్ధ సారథి తెలిపారు.జగనన్న కాలనీల్లో డిపార్ట్‌మెంట్..విజిలెన్స్ విచారణ కొనసాగుతుందని చెప్పారు. అవసరమైతే సభ్యులు సూచనలు ఇస్తే కాంట్రాక్టర్లను మార్చేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలు ముందుకు సాగడం లేదని ఎమ్మెల్యే గనబాబు అన్నారు. లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. హౌసింగ్ ఇళ్లా నిర్మాణాలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జగనన్న కాలనీల నిర్మాణాలు అధ్వాన్నంగా ఉన్నాయని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి చెప్పారు. చిన్న వర్షాలకు ఇల్లు కూలిపోయేలా ఉన్నాయని తెలిపారు.జగనన్న కాలనీల్లో కాంట్రాక్టర్లు భారీగా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. కోట్లాది రూపాయల ప్రజాధనం కాంట్రాక్టర్లు దండుకున్నారని మండిపడ్డారు.

### వార్డెన్ మాటలకు తట్టుకోలేక

# ఇద్దరు విద్యార్థినుల ఆత్మహత్యాయత్నం

**అమరావతి:**హాస్టల్‌లో భోజనం సరిగా లేదని ప్రశ్నించడంతో వార్డెన్ దుర్భాషలాడినందుకుగాను ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన గుంటూరు జిల్లాలో చోటు చేసుకుంది. జిల్లాలోని సత్తెనపల్లి బాలిక హాస్టల్‌లో చదువుకుంటున్న సునీత, అఖిల అనే విద్యార్థినులు హాస్టల్ భోజనం సక్రమంగా ఉండడం లేదని వార్డెన్‌ను నిలదీశారు. ఆగ్రహించిన వార్డెన్ విద్యార్థినులపై దుర్భాషలాడారు. దీంతో మనస్తాపానికి గురైన ఇద్దరు జ్వరం మాత్రలు మింగారు. అస్వస్థతకు గురైన విద్యార్థినులను విద్యార్థినులు, వార్డెన్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. సమాచారం అందుకున్న విద్యాశాఖ అధికారులు హాస్టల్‌ను, ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న విద్యార్థినులను పరామర్శించి వివరాలు సేకరించారు.

# శాంతిభద్రతలపై నిలదీసిన వైసీపీ సభ్యులు

### సమావేశం నుంచి వాకౌట్

**అమరావతి:** ఏపీలో శాంతి భద్రతల పరిరక్షణలో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందని ఆరోపిస్తూ వైసీపీ ఎమ్మెల్సీలు మండలి సమావేశం నుంచి వాకౌట్ చేశారు. సోమవారం మండలి సమావేశం చైర్మన్ మోషెన్‌రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో శాంతి భద్రతలపై వాడీవేడి చర్చ జరిగింది. వైసీపీ ఎమ్మెల్సీ వరదు కల్యాణి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నేరాలు, ఘోరాలు పెరిగిపోయాయని, ముఖ్యంగా మహిళలపై అత్యాచారాలు, హత్యల సంఖ్య పెరిగిందని ఆరోపించారు. వీటిని అరికట్టడంతో ప్రభుత్వం విఫలం అయ్యిందని ఆరోపించారు. బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ శాంతి భద్రతలు ఘోరంగా విఫలం అయ్యిందని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చెప్పిన వ్యాఖ్యలను గుర్తు చేయగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ అసహనం వ్యక్తం చేశారు. అత్యాచార ఘటనను రాజకీయం చేయొద్దని కోరారు. దమ్ము, ధైర్యముంటే వైసీపీ పాలనలో తీసుకొచ్చిన దిశ చట్టం వల్ల ఎలాంటి మేలు జరుగలేదని, పైగా నేరాలు పెరిగిపోయాయని విమర్శించారు. దమ్ము, ధైర్యం అనే పదాలు వాడినందుకు క్షమాపణ చెప్పాలని వైసీపీ సభ్యులు పట్టుబట్టగా చివరికి అనిత క్షమాపణలు చెప్పారు. దిశ యాప్‌ను , దిశ పోలీస్‌స్టేషన్లను కొనసాగిస్తారా లేదా అంటూ వైసీపీ ఎమ్మెల్సీ కల్యాణి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హోంమంత్రి అనిత స్పందిస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దిశ చట్టాన్ని, పోలీస్‌స్టేషన్లను ఎత్తివేశామని వెల్లడిరచారు. గతంలో కంటే నేడు రాష్ట్రంలో నేరాల సంఖ్య తగ్గాయని పేర్కొన్నారు.

# పోసాని కృష్ణ మురళిపై సీఐడీ కేసు నమోదు



**అమరావతి:** టాలీవుడ్ సీనియర్ నటుడు, వైఎస్‌ఆర్‌సీపీ నాయకుడు, మాజీ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోసాని కృష్ణ మురళిపై సీఐడీ కేసు నమోదు అయ్యింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు వంశీకృష్ణ సీఐడీకి ఫిర్యాదు చేశారు. దీంతో పోసానిపై ఈ నెల 9న కేసు నమోదు అయినట్లు సమాచారం. బీఎన్‌ఎస్ 2003 యాక్ట్ ప్రకారం.. 111, 196, 353, 299, 341, 336 (3) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు పోలీసులు.

# తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ



**తిరుమల:** కార్తిక మాసం సందర్భంగా తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. ఏడుకొండల వాడిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో మూడు కంపార్టుమెంట్లు నిండిపోగా టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 71,441 మంది భక్తులు దర్శించుకోగా 23,595 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు స్వామివారికి సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.87 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

# డీఎస్సీ నిరుద్యోగులకు మరింత ఎదురుచూపు

### వర్గీకరణ తీర్పు అమలు చేసే పనిలో ప్రభుత్వం - వర్గీకరణ తేలాకే నోటిఫికేషన్ ఇచ్చే ఛాన్స్



**విజయవాడ:**ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్న అభ్యర్థులకు మరింత ఎదురుచూపు తప్పేలా లేదు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా ముందుకు వెళ్లాల్సి ఉండడంతో తో డీఎస్సీ ఆలస్యం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ నోటిఫికేషన్ నుంచే వర్గీకరణ తీర్పు అమలు చేయాలని వచ్చిన విజ్ఞప్తితో దీనిపై ప్రభుత్వం అధ్యయనం చేస్తోంది. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా నోటిఫికేషన్ వేసి ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉద్యోగాలు భర్తీ చేయాలని చూస్తోంది. అందుకే ఆలస్యమవుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పదవీ బాధ్యతలు చేపట్టిన తొలి రోజే ముఖ్యమంత్రి చంద్రబాబు డీఎస్సీ ÷ల్‌పై సంతకం చేశారు. అయితే ముందుగా టెట్ నిర్వహించాలని చాలా మంది అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు డీఎస్సీ నోటిఫికేషన్ ఆలస్యం చేసి ముందుగా టెట్ నిర్వహించారు. ఈ మధ్య ఆ పరీక్ష ఫలితాలను కూడా విడుదల చేశారు. ఇప్పుడు నోటిఫికేషన్ వేసే సమయంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలన్న డిమాండ్‌లు తెరపైకి వచ్చాయి. లేకుంటే వచ్చే డీఎస్సీ నాటికి తామంతా నష్టపోతామంటూ చాలామంది ఎస్సీ నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అమలుకు ఓ ప్రత్యేక కమిషన్‌ను వేసింది. సుప్రీంకోర్టు తీర్పును పూర్తిగా స్టడీ చేసి రిపోర్ట్ ఇవ్వాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాను నియమించింది. రెండు నెలల్లో నివేదిక ఇవ్వాలని రెండు రోజుల క్రితమే ఉత్తర్వులు జారీ చేసింది. ఆ నివేదిక వచ్చిన తర్వాతే నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి డీఎస్సీ నియామకాలు పూర్తి చేసి కొత్త ఉపాధ్యాయులతో స్కూల్స్ ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. కాస్త ఆలస్యమైనా సరే అనుకున్నట్టుగానే పక్రియ పూర్తి అవుతుందని ప్రభుత్వం చెబుతోంది. ఒకట్రెండు రోజుల్లో దీనిపై క్లారిటీ ఇవ్వాలని నిర్ణయించింది. విల్కైతే సభలో ప్రకటించే అవకాశం లేకపోలేదు. ఈ మధ్య కాలంలో పదే పదే డీఎస్సీ అంశాన్ని ప్రతిపక్షాలు ప్రస్తావిస్తున్నాయి. వీలు చిక్కినప్పుడల్లా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. అయితే తాము ఇచ్చిన మాట ప్రకారం నోటిఫికేషన్ వస్తుందని మంత్రి లోకేష్ పదే పదే చెబుతున్నారు. వచ్చే విద్యాసంవత్సరం నాటికి డీఎస్సీ పోస్టులు భర్తీ చేస్తామని అంటున్నారు. ముందు నుంచి అదే చెబుతున్నామని దానికి కట్టుబడి ఉన్నామని వివరిస్తున్నారు. అయితే ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం సిపిఎస్‌ను రద్దు చేయాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. పెన్షన్ ఇవ్వడం అన్నది హక్కు అన్నారు. దీనిని ఇప్పుడు ఏవేవో కారణాలు చూపి ఆపడం సరికాదన్నారు. గత జగన్ ప్రభుత్వం చెబుతున్న జిపిఎస్‌ను అంగీకరించ బోమని తెలిపారు. సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ అమలు చేయాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఐదేళ్ల వైసిపి పాలనలో ఒక్క డిఎస్‌సి కూడా ఇవ్వలేదని, ఇప్పుడు ఖాళీలను గుర్తించి అన్నీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అవలంబిస్తోన్న ఏకపక్ష ధోరణిని విడనాడాలన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, పోలీసులు, డిగ్రీ, జూనియర్ కళాశాల అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు 60 నుండి 62 సంవత్సరాల కాల పరిమితి పెంపును ఎయిడెడ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, గురుకుల ఉపాధ్యాయులు, గ్రంథాలయ శాఖ ఉద్యోగులు, యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఉద్యోగులకూ వర్తింపజేయాలని కోరారు.

# అసెంబ్లీలో ఒక గంట సమయం ఇస్తేనే జగన్ వస్తారు

### ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**అమరావతి:** వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ ఉందని, రోజుకు ఒక గంట జగన్‌కు మాట్లాడేందుకు సమయం ఇస్తే ఆయనే సభకు వస్తారని, లేని పక్షంలో అతను రారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం అసెంబ్లీ వద్ద మీడియాతో ఆయన చిట్ చాట్‌గా మాట్లాడారు. 2017లో ఆయన పాదయాత్రకు వెళ్ళే సమయంలో బాధ్యతలు బుగ్గనకు గానీ ఇంకెవరికైనా అప్పగించి వెళ్ళాలి.. కానీ జగన్ అలా చేయలేదు... ఎందుకంటే ఆయన మినహా మిగతావారెవరూ మాట్లాడటం అతనికి ఇష్టం ఉండదని అన్నారు. అందుకనే జగన్ అసెంబ్లీకు రావడంలేదని... ఎవరిని రానివ్వడం లేదని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. మైక్ ఆయన ఒక్కడికే ఉండాలి... ఇంకెవరు మాట్లాడకూడదని ఆయన అనుకుంటారన్నారు. అందుకనే జగన్‌కు స్పీకర్ గంట సమయం మాట్లాడటానికి ఇస్తానంటే మంగళవారం అసెంబ్లీకు వస్తారన్నారు. జగన్‌ను చూసి చాలా రోజులు అవుతుంది.. కానీ ఆయన మాత్రం అసెంబ్లీకి రావడం లేదని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. దీనికి పరిష్కారం ఏంటంటే.. రోజుకు జగన్‌కు గంట మాట్లాడేందుకు సమయం ఇస్తే వస్తారన్నారు. ఇంకో విషయం ఏంటంటే.. ఆయన ఏం మాట్లాడినా అడ్డం రాకూడదని.. ఇది జగన్ ఫిలాసఫీ అని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో జగన్ ఎప్పుడు సమస్యల కోసం పోరాడలేదని.. ఆయన మైక్ కోసమే మమ్ములను పోరాడమని చెప్పేవారని ఎమ్మెల్యే కోటంరెడ్డి వ్యాఖ్యానించారు. కాగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యాయి. ప్రశ్నోత్తరాల సమయం కొనసాగుతోంది. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ.. అసైన్డ్ భూములు పేదల నుండి దోచేయడానికి ఎంతో ప్రయత్నం చేశారని, అసైన్డ్ భూములు రూ. 5, రూ. 10 లక్షలకు తీసుకొని రూ. 40 , 45 లక్షలకు అమ్ముకున్నారన్నారు. పేదలు ఇవ్వనని ఎదురుతిరిగితే వారి భూములను రెడ్ మార్కులో పెట్టేశారని ఆరోపించారు. మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ.. నిరుపయోగంగా ఉన్న భూమలును పేదలకు అసైన్డ్ చేసిందని, గత ప్రభుత్వం ఎన్నికలకు ఆరు నెలల ముందు నిషిద్ధ 22 ఏ నుండి 9 లక్షలకు పైచిలుకు తొలగించాలని చూసారన్నారు. 1977 చట్టానికి సవరణ చేసి ఇప్పుడు చట్టాన్ని తెచ్చారని, 20 ఏళ్లు పూర్తి అయిన అసైన్డ్ భూములకు 10 ఏళ్ళ ఇంటి స్థలాలకు యాజమాన్య హక్కులు కల్పించారన్నారు. ఈ విషయం ముందుగానే తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ రాబందులు అక్కడికి వెళ్లి వారివద్ద నుండి లాక్కున్నారని ఆరోపించారు. వారు ఇన్‌సైడ్ ట్రేడిరగ్‌కు పాల్పడినట్లు తెలుస్తోందన్నారు. దీనిలో 25 వేల రిజిస్ట్రేషన్లు జరిగితే దానిలో 8 వేల రిజిస్ట్రేషన్లు అక్రమంగా చేసినట్టు సమాచారమన్నారు. 9 లక్షలు పైచిలుకు ఎసైన్డు భూమల్లో 40 శాతం ఇలా అక్రమంగా జరిగినట్టు తెలుస్తోందన్నారు. ఎసైన్‌మెంట్ దారులను బెదిరించి లాక్కోవడంతో పాటు కొర్రీలు లేకుండా రిజిస్ట్రేషన్‌ల శాఖ నుండి ఆదేశాలు ఇప్పించుకున్నారని ఆరోపించారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో గ్రామసభలు పెట్టి అభ్యంతరాలపై చర్చిస్తున్నామన్నారు. దోచుకున్న భూముల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. తప్పుచేసిన అధికారులకు కూడా ఈ వ్యవహారంలో పనిష్‌మెంట్ ఉంటుందని మంత్రి అనగాని హెచ్చరించారు. ప్రశ్నోత్తర సమయం కొనసాగుతోంది.

# మహిళలపై అత్యాచారాలపై వాడీవేడి చర్చ

### గతం కన్నా శాంతిభద్రతలు పెరిగాయి - వైసిపి సభ్యుల ఆరోపణలు తిప్పికొట్టిన హోంమంత్రి



**అమరావతి:** ఏపీలో జగన్ ప్రభుత్వం కంటే ఈ ఐదు నెలల్ కూటమి ప్రభుత్వంలో క్రైమ్ రేటు చాలా తగ్గిందని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. ఇది గుర్తించాలని సూచించారు. ఆంధ్రప్ర దేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యాయి. ప్రశ్నోత్తరాల సమయంలో శాసన మండలిలో మహిళల అత్యాచారాలపై వాడివేడి చర్చ జరిగింది. ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యుల మధ్య వాగ్వాదం మొదల్కైంది. ఈ విషయంపై హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. గతం కంటే ఎంతో మేలన్నారు. శాంతిభద్రతలపై దృష్టి పెట్టా మని అన్నారు. అయతే మహిళలపై దాడులు, హత్యలు, అత్యా చారాలు పెరిగిపోయాయని వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ప్రశ్నించారు. దిశ చట్టం తీసుకొస్తారా, దిశ యాప్ కొనసాగిస్తారా లేదా అని వైసీపీ ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి ప్రశ్నించారు. సభ్యుల ప్రశ్నలకు మంత్రి అనిత సమాధానం ఇస్తూ వైసీపీ ప్రభుత్వ పాలనలో చాలా లోపాలు ఉన్నాయని మంత్రి అనిత తెలిపారు. దిశ చట్టం లేదు. నిర్భయ చట్టం ఉంది. నిర్భయ కింద వైసీపీ ప్రభుత్వంలో కేసులు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం నిధులిచ్చిన అమరావతిలో ఫోరెన్సిక్ ల్యాబ్ ఎందుకు నిర్మించలేదని వైసీపీ సభ్యులు నిలదీశారు. గంజాయి వినియోగం పెరగడంతో రాష్ట్రంలో నేరాలు పెరిగాయని మంత్రి అనిత వివరించారు. అయితే హోం మంత్రి అనిత వ్యాఖ్యలను వైసీపీ సభ్యులు అడ్డుకున్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఫెయిల్ అయిందంటూ వైసీపీ నినాదాలు చేసింది. లా అండ్ ఆర్డర్ ఫెయిల్ కారణంతోనే నీలాంటి వారు సభకు వస్తున్నారని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌ను ఉద్దేశించి మంత్రి అనిత అన్నారు. తన సమాధానం వినటానికి దమ్ము, ధైర్యం కావాలని మంత్రి అనిత అన్నారు. మంత్రి వ్యాఖ్యలకు నిరసనగా వైసీపీ సభ్యులు వాకౌట్ చేశారు. తర్వాత ప్రశ్నకు వైసీపీ సభ్యులు సభలోకి వచ్చారు.

# వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రసక్తే లేదు

### మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి

**అమరావతి:** వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రసక్తే లేదని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. మండలి ప్రశ్నోత్తరాల సమయంలో దీనిపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడారు.గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల కారణంగా విద్యుత్ రంగ సంస్థలపై సుమారు రూ. 1.29 లక్షల కోట్ల భారం పడిరదని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత పీపీఏల రద్దు అంశం చాలా వివాదాస్పదం అయినట్లు మంత్రి పేర్కొన్నారు. కేవలం పీపీఏల రద్దు కారణంగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయినట్లు విమర్శించారు. ప్రతీ ఏడాది వినియోగదారుల సంఖ్య 5 నుంచి 6 శాతం పెరుగుతున్నా కానీ గత ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో కొత్తగా ఒక్క మెగా వాట్ విద్యుత్‌ను కూడా ఉత్పత్తి చేసిన పాపాన పోలేదని విమర్శించారు. విద్యుత్ వ్యవస్థను గాడిన పెట్టేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కూటమి ప్రభుత్వం గ్రీన్ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇందు కోసం ఏకంగా రాష్ట్ర ప్రభుత్వం పాలసీ తీసుకొచ్చిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఏపీ తీసుకొచ్చిన పాలసీ కారణంగా రాష్ట్రానికి పెట్టుబడులు క్రమంగా వస్తున్నాయని అన్నారు.

### హైకోర్టులో ప్రముఖ దర్శకుడు

# రాంగోపాల్ వర్మకు చుక్కెదురు



**అమరావతి:**ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రముఖ దర్శకుడు రాం గోపాల్ వర్మకు చుక్కెదురైంది. కేసు విషయంలో వర్మ తరఫు న్యాయవాదులు హైకోర్టును ఆశ్రయించారు. అరెస్ట్ నుంచి కాపాడాలని హైకోర్టు ధర్మసనాన్ని కోరారు. సదరు కేసులో వర్మ అరెస్ట్ అవుతారనే భయం ఉంటే బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకోవాలని సూచించింది. కాగా అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాం గోపాల్ వర్మ తెరకెక్కించిన వ్యూహం సినిమా కాంట్రవర్సీకి దారితీసింది. అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ లక్ష్యంగా సోషల్ మీడియాలో వర్మ పోస్టులు చేశారు. ఆ అంశంపై అప్పట్లో పెను దుమారం చెలరేగింది. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌పై పోస్టులకు సంబంధించి ప్రకాశం జిల్లాలో కేసు నమోద్కెంది. మద్దిపాడు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి ముత్తనపల్లి రామలింగం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు ఫైల్ చేశారు. ఆ కేసులో తనను అరెస్ట్ చేస్తారని వర్మ భావించారు. ఆ కేసును కొట్టివేయాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అరెస్ట్ చేయొద్దని ధర్మసనాన్ని కోరగా తిరస్కరించింది. అరెస్ట్ చేస్తారని భయం ఉంటే బెయిల్ పిటిషన్ దాఖలు చేయాలని సూచించింది.

**నేడు విచారణకు హాజరుకావాలి...**

వర్మ కేసుకు సంబంధించి మంగళవారం విచారణకు హాజరు కావాలని పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈ విషయాన్ని హైకోర్టు ధర్మాసనం ముందు వర్మ తరఫు న్యాయవాదులు ప్రస్తావించారు. మరింత సమయం ఇచ్చేలా పోలీసులను ఆదేశించాలని అభ్యర్థించారు. సమయానికి సంబంధించిన అంశాన్ని పోలీసుల ముందు తేల్చుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. అలాంటి అభ్యర్థనలు తమ ముందుద చేయొద్దని తేల్చి చెప్పింది. కేసుకు సంబంధించి వర్మకు హైకోర్టులో ఊరట దక్కకపోవడంతో ఆయన రేపు విచారణకు హాజరవుతారా..? లేదా అనే ఉత్కంఠ నెలకొంది. ఒకవేళ వర్మ విచారణకు హాజరుకాకుంటే నేరుగా పోలీసులు అదుపులోకి తీసుకునే అవకాశం ఉంది.

# వైసీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా సజ్జల రామకృష్ణారెడ్డి



**అమరావతి:** వైసీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా సజ్జల రామకృష్ణారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ సజ్జలను కో ఆర్డినేటర్‌గా నియమించారు. రాష్ట్ర కార్యదర్శులుగా శ్రీకాకుళం జిల్లాకు చెందిన కిల్లి వెంకట గోపాల సత్యనారాయణ, అనకాపల్లికి చెందిన బొడ్డేడ ప్రసాద్‌ను నియమించారు. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులుగా తాటిపర్తి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే కోరుముట్ల శ్రీనివాసులు , ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా చుండూరు రవిబాబు, ఆముదాలవలస నియోజకవర్గ సమన్వయకర్తగా చింతాడ రవికుమార్‌ను నియమించారు.

# మహారాష్ట్రలో ప్రియాంకాగాంధీ రోడ్‌షో



**మహారాష్ట్ర:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా ఆర్‌ఎస్‌ఎస్ కంచుకోట అయిన నాగపూర్‌లో ఆదివారం రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక భవనంపై ఉన్న బీజేపీ మద్దతుదారులు ఆ పార్టీ జెండాలను ఊపి నినాదాలు చేశారు. ఇది చూసి కాంగ్రెస్ మద్దతుదారులు కూడా తమ పార్టీ నినాదాలు చేశారు. కాగా, ప్రియాంక గాంధీ చిరునవ్వుతో దీనిపై స్పందించారు. బుధవారం జరుగనున్న పోలింగ్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పారు. మైక్ తీసుకొని వారినుద్దేశించి ఆమె మాట్లాడారు. 'బీజేపీ మిత్రులారా, మీకు ఎన్నికల శుభాకాంక్షలు. కానీ మహా వికాస్ అఘాడీ గెలుస్తుంది' అని అన్నారు. దీంతో కాంగ్రెస్ కార్యకర్తల నుంచి పెద్ద ఎత్తున హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. మరోవైపు ప్రియాంక గాంధీ రోడ్‌షో తర్వాత నాగ్‌పూర్ సెంట్రల్ కాంగ్రెస్ అభ్యర్థి బంటీ షెల్కే, ఆ బీజేపీ మద్దతుదారుల మధ్య వాగ్వాదం జరిగింది. అయితే ఈ విషయం బయటకు రానివ్వలేదని సమాచారం. కాగా, బీజేపీ సైద్ధాంతిక మాతృసంస్థ అయిన ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయం నాగపూర్‌లో ఉంది. దీంతో ఈ నగరాన్ని బీజేపీ కంచు కోటగా పరిగణిస్తారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ 2014 నుంచి వరుసగా నాగపూర్ లోక్‌సభ స్థానం నుంచి విజయం సాధించారు. అలాగే ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నాలుగు స్థానాలు ప్రస్తుతం బీజేపీ చేతిలో ఉన్నాయి.

# ఏపీ కేబినెట్ సమావేశం వాయిదా

### సీఎం చంద్రబాబు సోదరుడి మృతితో నిర్ణయం

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం వాయిదా పడిరది.. ముందుగా నిర్ణయించిన ప్రకారం.. ఈ రోజు సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగాల్సి ఉంది.. అయితే, సీఎం చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తినాయుడు శనివారం కన్నుమూసిన విషయం విదితే.. దీంతో, ఢల్లీ, మహారాష్ట్రల్లో జరగాల్సిన అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకున్న సీఎం చంద్రబాబు నాయుడు.. ఢల్లీ నుంచి నేరుగా హైదరాబాద్ చేరుకున్నారు.. అక్కడి నుంచి కుటుంబ సభ్యులతో కలిసి తమ స్వగ్రామం నారావారిపల్లె వెళ్లారు. రామ్మూర్తినాయుడి పార్థివ దేహానికి ఆదివారం అక్కడ అంత్యక్రియలు నిర్వహించారు. ఇక, ఈ రోజు సాయంత్రం వరకు సీఎం చంద్రబాబు అక్కడే ఉంటారు. ఈ కారణంగా మంత్రివర్గ సమావేశాన్ని వాయిదా వేశారు.. ఇవాళ్టికి బదులుగా ఎల్లుండి సమావేశం నిర్వహించనున్నారు.. ఎల్లుండి సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ కేబినెట్ సమావేశం కానుంది.. నవంబర్ 20వ తేదీన వెలగపూడిలోని ఏపీ సచివాలయం బిల్డింగ్ ఫస్ట్ ఫ్లోర్‌లో సాయంత్రం 4 గంటలకు ఏపీ కేబినెట్ భేటీ అవుతుందని ఓ ప్రకటన విడుదల చేశారు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్..

# వేగవంతంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

- సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్
- కొనుగోలు ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓపిఎంఎస్‌లో నమోదు
- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, నవంబర్18 (నినాదం న్యూస్):**
కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వెంటనే ధాన్యం నాణ్యత ప్రమాణాలు పరిశీలించి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో సన్న రకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులతో ఎన్ని ఎకరాలలో పంట సాగు చేశారు. ఎంత దిగుబడి వచ్చింది, కొనుగోలు కేంద్రాలకు పంట తెచ్చి ఎన్ని రోజులు అవుతుంది, తేమ శాతం ఎంత ఉంది, టార్పాలిన్ కవర్లు ఇస్తున్నారా, మొదలగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలలో సన్న రకం ధాన్యం కొనుగోలు రిజిస్టర్ లను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు. గన్ని సంచులు నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. డెలివరీ సమయంలో నాణ్యతను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. నాణ్యత తక్కువ, చిరిగి ఉన్న గన్ని సంచులు వినియోగించవద్దని, సరఫరా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పాలేరు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇప్పటి వరకు 99 మంది రైతుల వద్ద నుంచి పంట కొనుగోలు పూర్తి చేశామని అన్నారు. తేమ రాగానే వడ్లకు కాంటా వేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటి కప్పుడు ఓపిఎంఎస్‌లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రత్యేకంగా క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని, ఇది ప్రత్యేకంగా రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం అమ్మే సమయంలో రైతులు సమర్పించిన బ్యాంకు ఖాతాల్లో బోనస్ డబ్బులు పడ్తాయని అన్నారు. మద్దతు ధరపై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట ఐ.కె.పి. ఇన్చార్జి కొత్త జ్యోతి, ఏ.పి.ఎం. సత్యవర్ధన్ రాజ్, ఏ.ఓ. రామడుగు వాణి, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి

- ప్రజావాణిలో వినతులను స్వీకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు



**ఖమ్మం, నవంబర్ 18, (నినాదం న్యూస్):**
ప్రజావాణిలో తమ సమస్యలు తెలుపుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠలతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని అన్నారు.
- బోనకల్ మండలం మోటమర్రి గ్రామానికి చెందిన మరీదు వెంకన్న తమది చాలా నిరుపేద కుటుంబమని, తన పాప చదువుకు ఆర్థిక భారం అవ్వకుండా మహాత్మ జ్యోతి బా పూలే రెసిడెన్షియల్ స్కూల్ నందు ఆరవ తరగతిలో సీట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ., బీసీ సంక్షేమ అధికారికి రాస్తు పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు.
- నేలకొండపల్లి మండలం చెరువుమాధారం గ్రామానికి చెందిన ఎస్.కే. పాషా తాను ఎం.ఎల్.టి, డిప్లొమా ఇన్ మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ చదువుకున్నానని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నందున తనకు ఏదో ఒక ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారికి రాస్తూ పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.
-రఘునాథపాలెం మండలం పువ్వాడ ఉదయ నగర్ కాలనీకి చెందిన యర్రం ఉమాదేవి తన భర్త కృష్ణకు రెండు కిడ్నీలు క్షీణించి మరణించారని, తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.
ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, డిఆర్డీవో ఎస్. సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల పాదయాత్ర

**ఆళ్లపల్లి నవంబర్ 18 నినాదం న్యూస్**
మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీలో అయ్యప్ప మాల ధరించిన 21 మంది స్వాములు మండల పరిధిలోని రామానుజగూడెం సమీపంలో గుట్టమీద కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి కాలినడకన సుమారు 8 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించారు. తదనంతరం అక్కడ లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుస్వాములు రణం మల్లికార్జున్, తాళ్లపల్లి రమేష్, స్వాములు మన్యం సుబ్బారావు, తాళ్లపల్లి కృష్ణాహరి, కోనేటి వీరభద్ర చారి, యాసారపు శ్రీను, దయాకర్, ఈశ్వరోజు సద్గుణచారి, కొమరం సుధాకర్,పాయం కోటేష్, బుడిగం యాకన్న, ఆరెళ్ళ వేణు, అంబోజు నవీన్, భరత్, కిరణ్, రామ్ చరణ్, కీసరి లాలు, చిరంజీవి, శివ సాయి తదితరులు పాల్గొన్నారు.



# గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సరైన సౌకర్యాలు కల్పించాలి - జిల్లా కలెక్టర్ జితేశ్వి పాటిల్







**పినపాక (నవంబర్ 18) నినాదం న్యూస్**
ధాన్యం కొనుగోలు వేగవంతంగా చేయాలని, గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ జితేశ్వి పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన పినపాక మండలంలో ఆకస్మికంగా పర్యటించి ప్రస్తుత వానాకాలం రైతులు పండించిన ధాన్యం సేకరణ చేయుచున్న ప్రభుత్వ ఏజన్సీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పినపాక మండలము ఉప్పాక గ్రామములో డిసియంస్ ద్వారా నిర్వహిస్తున్నటువంటి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి నాణ్యతా ప్రమాణాలను అనగా తేమ శాతము చూసే యంత్రముతో స్వయంగా ధాన్యాన్ని తన చేతులతో తీసుకుని మిషన్‌లో పోసి స్వయంగా తనిఖీ చేశారు. పేడిఅస్క్ రిమూవర్ తో బియ్యాన్ని వేరు చేసి అందులో సరియైన బియ్యపు గింజని పొడవు వెడల్పుని కెర్నర్ కేలిఫర్తో కొలిచి సన్నరకాల పరిధిలోకి వస్తుందా రావటంలేదా అనే విషయాన్ని స్వయంగా పరిశీలించారు. రైతులకు అనేక సూచ నలు సలహాలు యిచ్చి అవగాహన కల్పించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్ణయించినటువంటి కనీస మద్దతు ధరతో పాటు రాష్ట్ర ప్రభుత్వ అదనముగా కల్పిస్తున్నటు వంటి బోనస్ ఐదు వందల రూపాయలను రైతులు సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలియజేశారు. అనంతరం పినపాక గ్రామములో నిర్వహిస్తున్నటు వంటి పిఎసియస్ కేంద్రాన్ని పరిశీలించారు. స్థానిక ఏఈఓలు నాణ్యతా ప్రమాణాలు ముందుగానే రైతుల పొలాల్లోనే పరిశీలించాలాన్నారు. నాణ్యతా ప్రమాణాలు వచ్చిన తర్వాత మాత్రమే కొనుగోలు కేంద్రానికి పంపవలసినదిగా ఏఈఓలను ఆదేశించారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడవలసినదిగా అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం పాడైపోకుండా సరిపోను టార్పాలిన్స్ అందుబాటులో ఉంచుకోవలసినదిగా ఆదేశించారు. పేడీ క్లీనర్స్ సరిపోను ఉండేట్లు చూడవలసి నదిగా ఆదేశించారు. రైతులకు తాగునీరు సరఫరా చేవలసినదిగా ఆదేశించారు. టాగింగ్ చేసిన బిల్లులకు మాత్రమే వాహ నాలు పంపవలసినదిగా ఆదేశించారు. అలాగే ఎ గ్రేడ్ రకాలకు ప్రత్యేకముగా వాహనాలలో పంపాలని, సన్నాలకు ప్రత్యేకముగా వాహనాలు ఏర్పాటు చేయవ లసినదిగా ఆదేశించి నారు. సాదారణ రకాలు ప్రత్యేకముగా వాహనాలు ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించినారు. ఈ కార్యక్రమములో జిల్లా సహకార అధికారి కుర్షీద్ అహ్మద్, డి.సి.యం.స్. మేనేజర్, సిబ్బంది, ఎడిఎ బి. తాతారావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామ కృష్ణ, తహసిల్దార్ నరేష్, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, మండల పంచాయితి అధికారి వెంకటేశ్వర రావు, ఎ.పి.యం.ఐ.కె.పి జ్యోతి , ఎపివొ.ఇజియస్ వీరభద్ర స్వామి, సెక్రటరీలు, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# కాల్ సెంటర్ ఫిర్యాదులను డిజిటలైజ్ చేయాలి

- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, ధాన్యం, పత్తి కొనుగోళ్లలో ఫిర్యాదుల నమోదుకు 1077కు కాల్ చేయాలి
- కాల్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ ముజమిల్లా ఖాన్ తనిఖీ



**ఖమ్మం, నవంబర్ 18 (నినాదం న్యూస్)**
కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన కాల్ సెంటర్‌కు వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు డిజిటలైజ్ చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లో ఉన్న కాల్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కాల్ సెంటర్‌లో నమోదైన ఫిర్యాదుల వివరా లను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జరుగు తున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే, ధాన్యం కొనుగోలు, పత్తి కొనుగోలులో ప్రజలకు, రైతులకు ఏదైనా సమస్యలు ఉంటే కాల్ సెంటర్ టోల్ ఫ్రీ నెంబర్ 1077కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని, ఆ ఫిర్యాదులను సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుం దని కలెక్టర్ తెలిపారు.
1077కు వచ్చే ప్రతి ఫిర్యాదులను డిజిటలైజేషన్ చేసి ప్రతిరోజు నివేదిక అదనపు కలెక్టర్ కు అందించాలని కలెక్టర్ అన్నారు. కాల్ సెంటర్‌కు వచ్చే ఫిర్యా దుల సత్వర పరిష్కారం లభించేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, కాల్ సెంటర్ ఇంచార్జ్ రజిత, అధికారులు, తదితరులు ఉన్నారు.

# ముగిసిన ఆషా మెమోరియల్ క్రికెట్ పోటీలు

విజేతగా మణుగూరు మజ్జు టీమ్




**సత్తుపల్లి, నవంబర్ 18 (నినాదం న్యూస్)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజుని పురస్కరించుకొని సత్తుపల్లి జలగం వెంగళరావు డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో ఆషా మెమోరియల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఆషా స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు జరిగాయి. పోటీలలో మొత్తం 16 జట్లు పాల్గొనగా ఫైనల్ కు సత్తుపల్లి టి.యన్.బి. టీమ్, మణుగూరు మజ్జు టీమ్ లు చేరుకున్నాయి. సోమవారం ఫైనల్ లో విజేతగా నిలిచినా మణుగూరు మజ్జు టీమ్ కు మొదటి బహుమతి మెమెంటోలతో పాటు రూ.50 వేల రూపాయలు, రన్నరప్ గా నిలిచిన టి.యన్.బి. టీమ్‌కు రూ.30 వేల రూపాయలు మట్టా దంపతుల కుమార్తె లు విపంచి, విరాజీలు అందించారు. ఆషా టోర్నమెంట్‌లో పాల్గొన్న 16 జట్లుకు, విజేతలకు, టోర్నమెంట్ నిర్వాహకులు మట్టా యువసేన సభ్యులకు మట్టా దంపతులు ప్రత్యేక శు భాకాం క్షలు తెలియజేశారు. ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సందర్భంలోనూ సేవా కార్యక్రమాలు, క్రీడా పోటీలను నిర్వహిస్తామని మట్టా కుమార్తె లు విపంచి, విరాజీ తెలిపారు. టోర్నమెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు కు మ్యాన్ అఫ్ ది మ్యాచ్, మ్యాన్ అఫ్ ది సీరీస్, బెస్ట్ ఫిల్డర్‌లకు బహుమతులను సత్తుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ అందించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ దోమ ఆనంద్, కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, కమల్ పాషా, ఇండియన్ గ్యాస్ సత్యనారాయణ, ఐ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులకు

# అటవీశాఖ అనుమతులు



కొండాపురం అటవీ ప్రాంతంలో సర్వేనిర్వహిస్తున్నఅధికారులు

నినాదం కథనానికి స్పందన

**మణుగూరు నవంబర్ 18 (నినాదం న్యూస్) :** గతవారం నినాదం పత్రికలో ప్రచురితమైన వార్తకు విశేష స్పందన లభించింది. కనుమరుగు కానున్న మణుగూరు సింగరేణి కాలరీస్ కొత్త గనులకు అటవీ శాఖ అనుమతులు నిరాకరణ అనే వార్తపై సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వములో కదిలిక మొదలైనట్లు తెలుస్తుంది. నినాదం పత్రికలో ప్రచురితమైన వార్తకు ప్రజల నుంచి కార్మికుల నుంచి కార్మిక సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో సింగరేణి యాజమాన్యం విశేషణ స్పందన కనపర్చింది. వెంటనే సింగరేణి ఉన్నత అధికారులు రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో చర్చలు నిర్వహించి కొత్త గనులకు అనుమతి నివ్వాలని మణుగూరు సింగరేణి కాలరీస్ నిరక్షించాలని కోరుతూ సింగరేణి అధికారులు వినతిపత్రం సమర్పిం చారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నత అధికారులు స్పందించి కేంద్ర పర్యావరణ శాఖ అధికారులతో సంప్రదింపులు జరిపి అటవీ శాఖ నుంచి అనుమతులు తీసుకొని వచ్చినట్లు సమాచారం.
దీంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీ శాఖ ఉన్నత అధికారులు మణుగూరు సింగరేణి కాలరీస్ అనుసంధానం చేస్తూ ఉన్న కొండాపురం అడవుల్లో సోమవారం ఓపెన్ కాస్ట్ గనుల విస్తరణలో భాగంగా అడవులను సర్వే చేశారు. ఎంతో ఘన చరిత్ర ఉన్న మణుగూరు సింగరేణి కాలరీస్ ని మూసి వేస్తున్నారని సమాచారం ప్రజల్లో తీవ్ర చర్చనీయాంసముగా గా మారింది. మూడు దశాబ్దాల కాలం పాటు సింగరేణి మూడు కాయలు ఆరు కాయలుగా విరాజిల్లిన సింగరేణి నిర్వీర్యం చేస్తున్నారని వార్త స్థానిక ప్రజల్లో నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత రావడం జరిగింది. కాల్ ఇండియా చరిత్రలో లోడింగ్ వ్యాగన్ సిస్టం దేశ చరిత్రలోనే మొట్టమొదటి మణుగూరు కొండాపురం ఓపెన్ కాస్ట్ గనుల వద్ద ఉండటం విశేష స్పందన వచ్చింది. లోడింగ్ వేగం సిస్టంతో గంటలు వ్యవధిలో కొన్ని వేల టన్నుల బొగ్గు సరఫరా చేసే అవకాశం ఉంది. ఇటువంటి ప్రాంతంలో సింగరేణి మూసేయడం అంటేపులితో చెలగాట మాడటమేనని సింగరేణి అధికారులకు జ్ఞానోదయం కలిగింది. జిల్లా మంత్రులకు స్థానిక ఎమ్మెల్యే ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విన్నపాలు సమర్పించడం జరిగింది. దీంతో రాష్ట్రంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో విశేష స్పందన కనపర్చినట్లు సమాచారం. వెంటనే కేంద్ర పర్యావరణ శాఖ నుంచి మణుగూరు సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులకు అటవీశాఖ నుంచి ఆగమేఘాల మీద అనుమతులు రావడం విశేష స్పందన కర్త కనబరిచింది.
దిన దిన అభివృద్ధి అవుతున్న మణుగూరు ప్రాంతానికి సింగరేణి కాలరీస్ సంస్థ మణిరత్నంగా మిగిలి ఉంది. సింగరేణి లేని మణుగూరు ని స్థానిక వ్యాపారస్తులు ప్రజలు ఊహించుకోలేని పరిస్థితి రావడంతో, ప్రజాప్రతినిధులతో పరోక్ష యుద్ధానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితిని గమనించి స్థానిక ప్రజలు విన్నపాలను మన్నించి కేంద్ర ప్రభుత్వం నుంచి అటవీశాఖ అనుమతులను తెప్పించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలకపాత్ర పోషించినట్లు సమాచారం. దీంతో సింగరేణి కాలరీస్ లో ఉన్న కార్మిక యూనియన్లు, కార్మికులు స్థానికులు విశేషణ స్పందనతో పాటు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నినాదం పత్రికకు అభివందనం తెలుపుతూ సోషల్ మీడియా ద్వారా మెసేజ్లు పంపుతున్నారు. ప్రజా సమస్యలు ని కాల్చైన పత్రికగా నినాదం పత్రికలో యదార్థంగా ప్రజా సమస్యలను ప్రచురించడం పలువురు వక్తలు అభినందనలు తెలియజేస్తున్నారు.

# జర్నలిస్టులకు 20 నుంచి హౌసింగ్ సొసైటీ సభ్యత్వాలు

- సొసైటీ పూర్తిస్థాయి కమిటీ ఏకగ్రీవ ఎన్నిక
- ఉపాధ్యక్షులుగా మైసా పాపారావు, కార్యదర్శిగా బొల్లం శ్రీనివాస్, కోశాధికారిగా వెన్నబొయిన సాంబశివరావు



**ఖమ్మం, నవంబర్ 18 (నినాదం న్యూస్)**
ఇండ్ల స్థలాలకోసం దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న జర్నలిస్టులకు హౌసింగ్ సొసైటీ సభ్యత్వం ఇవ్వనున్నట్లు స్తంభాద్రి జర్నలిస్ట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షులు కనకం సైదులు తెలిపారు. స్తంభాద్రి జర్నలిస్ట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ సర్వసభ్య సమావేశం సోమవారం జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్‌లో సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు మాట్లాడుతూ జర్నలిస్టులకు నవంబర్ 20వ తేదీ నుండి సీనియార్టీ ప్రాధాన్యత క్రమంలో హౌసింగ్ సొసైటీ సభ్యత్వాన్ని ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఖమ్మం జర్నలిస్ట్ సోదరులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఇంటిస్థలం కల నెరవేర్చేందుకు స్తంభాద్రి జర్నలిస్టు సొసైటీ మరో అడుగు ముందుకు వేసిందన్నారు. గత కొంత కాలంగా సొసైటీలో ఖాళీగా ఉన్న పదవులను ఈ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

**జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ నూతన కమిటీ**
సొసైటీ ఉపాధ్యక్షులుగా మైసా పాపారావు, కార్యదర్శిగా బొల్లం శ్రీనివాస్, కోశాధికారిగా వెన్నబోయిన సాంబశివరావుల ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో సొసైటీ పూర్తిస్థాయి కార్యవర్గం కొలువు తీరిందన్నారు. ఇప్పటికే స్వీకరించిన దరఖాస్తులను సీనియారిటీ ప్రాధాన్యత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులకు సముచితస్థానం కల్పిస్తూ తక్షణం స్క్రూటినీ ప్రక్రియను చేపట్టాలని సొసైటీ తీర్మానించిందన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన సొసైటీ సభ్యులకు అధికారుల ఆమోదముద్ర లభించిన వెంటనే ప్రభుత్వం నుంచి భూమి స్వాధీనంతో పాటు అవసరమైన డబ్బు జమా ప్రక్రియను అతిత్వరలోనే చేపట్టడం జరుగుతుం దన్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి సొసైటీ డైరెక్టర్లు ఏనుగు వెంకటేశ్వరరావు, సయ్యద్ ఖదీర్, బొల్లం శ్రీనివాస్, మైసా పాపారావు, వెన్నబోయిన సాంబశివరావు, ఆలస్యం అప్పారావు, పీవీ సత్యనారాయణ, బత్తుల వాసు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# బలవంతంగా ఫార్మా పరిశ్రమలకు రైతుల భూముల స్వాధీనం తగదు

- వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేద్రబాయి



**ఖమ్మం, నవంబర్18 (నినాదం న్యూస్):**
ఇటీవల రాష్ట్రంలో సంచలం కలిగించిన లగచర్ల ఉదంతంలో రైతులను అరెస్టు చేయడం, గ్రామంలో భయాందోళన వాతావరణాన్ని సృష్టించడం ఏ మాత్రం క్షంతవ్యం కాదని , బలవంతంగా ఫార్మా పరిశ్రమలకు రైతుల భూములను స్వాధినం చేసుకోవడం తగదని వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేద్రబాయి అన్నారు. సోమవారం సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ.. రైతుల అరెస్టుల ఘటనపై న్యాయ విచారణ జరిపించడంతో పాటు న్యాయ సహాయం, రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఫార్మా భూ సేకరణ అంశంపై జరిగిన గ్రామసభలో ఆందోళనగా ఉన్న రైతులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారని, కాగా ఈ సందర్భంగా కొంతమంది అధికారులపై దాడికి పాల్పడ్డారని, దీనిని సాకుగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో భయానక వాతావరణాన్ని సృష్టించడం తగదని అన్నారు. అదే విధంగా ప్రతిపక్ష బీఆర్ఎస్ ఈ అంశాన్ని రాజకీయం చేయడం సమంజసం కాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి చందు, సహాయ కార్యదర్శి విజయ, కార్యవర్గ సభ్యులు ప్రమీల, ఝాన్సీ, లలిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు చట్టపరంగా న్యాయం చేయాలని పోలీసు అధికారులకు ఆదేశం

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి, నవంబర్ 18 (నినాదం న్యూస్ ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ 15 పిర్యాదులు స్వీకరించి బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చట్టపరిధిలోని సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని, ఫిర్యాదుదారులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అన్నారు. ప్రజల ఫిర్యాదులు పునరావృతం కాకుండా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే అన్నారు. ప్రజలకు చట్టపరంగా న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

## జిల్లాలో ప్రశాంతంగా గ్రూప్ 3 పరీక్ష



**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 18 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సోమవారం నిర్వహించిన రెండో రోజు గ్రూప్ త్రీ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రూప్ త్రీ పరీక్షా కేంద్రాన్ని ఎస్పీ కిరణ్ ఖరే ఆకస్మికంగా సందర్శించి, పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి, భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికారులకు తగు సూచనలు చేశారు. గ్రూప్ త్రీ పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో బందోబస్తు లో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పి అభినందించారు.

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేఖ పోరాట సమితి ఎన్నిక



**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 18 నినాదం న్యూస్ :** ఎస్. సి వర్గీకరణ వ్యతిరేఖ పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేఖ పోరాట సమితి చైర్మన్ బండి అశోక్ అధ్యక్షతన స్థానిక భూపాలపల్లి జిల్లా కేంద్రం లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఎస్. సి వర్గీకరణ వ్యతిరేఖ పోరాట సమితి జిల్లా అర్బన్ కన్వీనర్ గా జోగుల సమ్మయ్య మరియు జిల్లా రూరల్ కన్వీనర్ గా ముద్దమల్ల భార్గవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కో కన్వీనర్ లుగా పీక కిరణ్, బుర్రి శివరాజు,ఓరం సమ్మయ్య, మండల రాహుల్, తరాల రవీందర్, నార్ల కిరణ్, గద్దం ముత్తయ్య, బోడ తిరుపతి అర్బన్ కో కన్వీనర్లు గా సొతకు సమ్మయ్య,సలాకుల వెంకట రాజం,పల్లి కృష్ణ ప్రసాద్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్బంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేఖ పోరాట సమితి చైర్మన్ బండి అశోక్ మాట్లాడుతూ డిసెంబర్ 1,2024 రోజు హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో జరగబోయే మాలల సింహ గర్జన కు భూపాలపల్లి జిల్లా నుండి వేలాదిగా మాలలు తరలి రావాలని పిలుపునిచ్చారు.అనంతరం మాలల సింహ గర్జన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లో సాదు కుమార్,పసుల పోశం,ఎడ్ల అరుణ్, వేల్పుల లక్ష్మయ్య, వేల్పుల నారాయణ, జక్కుల రమేష్, వేల్పుల పోచయ్య పాల్గొన్నారు.

## నాణ్యమైన రోడ్డు వేయించాలని జిల్లా కలెక్టర్‌కి తీన్మార్ మల్లన్న టీం వినతి



**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 18 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి లో ప్రజా ప్రయోజనాల అంశాల మీద వినతి పత్రం కలెక్టర్ కి తీన్మార్ మల్లన్న టీమ్ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ అందించారు.భూపాలపల్లి నుండి చెల్పూర్ వరకు గల రోడ్డు నేషనల్ హైవే రోడ్డు ఇరువైపులా గుంతలు పడడం జరిగింది దానికి గాను ప్రజలు వాహనాల మీద వెళ్లడం తీవ్ర ఇబ్బందులు పడుతూ ఎన్నో ప్రమాదాలకు గురవుతున్నారు కనుక సంబంధిత అధికారులను ఆదేశించి రోడ్డు మరమ్మతులు రోడ్డు బాగు చేపించాలని ఇటీవలే ఆ రోడ్డు వేయడం జరిగింది నాణ్యత లేని రోడ్డు వేసి కాంట్రాక్టర్ వెళ్లారు మరొకసారి నాణ్యమైన రోడ్డు వేయించాలని విజ్ఞప్తి చేశారు భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధిలో కుక్కలు మరియు కోతులు బీభత్సం సృష్టిస్తున్నాయి ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు కుక్కలు కోతులు వెంటబెడుతూ కరుస్తున్నాయి ప్రతిరోజు దావకానాల్లో కోతులు కుక్కలు 15 నుండి 30 మంది ని కరుస్తున్నాయి ఇటీవలే కుక్కకాటుకు మంజూరు నగర్ లో ఒక మహిళ మరణించడం జరిగింది వారి కుటుంబం వీధిన పడ్డారు కనుక వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించి ప్రజలను కోతుల కుక్కల నుండి సురక్షితంగా ఉండేవిధంగా చూడాలని జిల్లా కలెక్టర్ కి తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ప్రజా ప్రయోజనాల కోసం వినతి పత్రం అందించారు

## విద్యార్థులకు వ్యకృత్వ పోటీలు

**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో బాగంగా సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయంలో విద్యార్థులకు వృతృత్వ పోటీలు నిర్వహించారు.వారోత్సవాల ఐదో రోజున జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల, కళాలల విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సముద్రాల శ్రీనివాస చారి, ఎం నాగేందర్, ఏళ్ల మధుసూదన్, పెండం రవీందర్, సీనియర్ అసిస్టెంట్ ఎస్ నిఖిల్, గ్రంథ పాలకులు బి సమ్మక్క ఇతరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకు భద్రత కల్పించాలి

- సమావేశంలో మాట్లాడిన బిఆర్ఎస్ నాయకులు






**కాటారం, నవంబర్ 18, నినాదం న్యూస్ :** నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉంటున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హత్యకు జరిగిన కుట్ర పై విచారణ చేపట్టాలని కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కాటారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ చాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, యూత్ నాయకులు ఇక్కు శ్రావణ్ లు మాట్లాడారు. బిజెపి నాయకులు చల్ల నారాయణ రెడ్డి స్వీయంగా అంగీకరిస్తూ చేసిన వ్యాఖ్యలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించాలన్నారు. గతంలో మంథని ఎమ్మెలే, కాగా పెద్దపల్లి జడ్పి చైర్మెన్ గా ప్రజలు ఎన్నుకున్న పుట్ట మధూకర్ ను హత్య చేయించేందుకు ప్రేరిపిస్తూ దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీను బాబులు చేసినట్లు చల్లా నారాయణ రెడ్డి స్వయంగా వీడియో ద్వారా వెల్లడించారని, సాక్ష్యాత్తు తనతోనే హత్య చేయించేందుకు కారులో ప్రయాణం చేస్తున్నప్పుడు. ఫోన్ల ద్వారా ప్రేరిపిస్తూ పథకం రచించారని వీడియో ద్వారా వెల్లడించారని అన్నారు. అట్టడుగు వర్గాల అభుద్దిన్నతి కోసం నిరంతరం పాటుపడుతూ పేదవర్గాలకు న్యాయం జరిగేలా పోరాటం చేస్తున్న పుట్ట మధుకర్ ను అడ్డు తొలగిస్తే తమకు రాజకీయ భవిష్యత్తు ఉంటుందని శ్రీధర్ బాబు స్వయంగా తనకు చెప్పినట్లు చల్లా నారాయణ రెడ్డి వెల్లడించారని అన్నారు. కుట్రపై పూర్తి విచారణ చేస్తే పుట్ట మధుపై జరిగిన కుట్రతో పాటు మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. గతంలో అనేక సందర్భాల్లో తనను చంపడానికి ప్రయత్నాలు చేస్తున్నారని పుట్ట మధు ప్రజల ముందు వెల్లడించడం జరిగిందని గుర్తు చేశారు. ఇలాంటి తరుణంలో ప్రభుత్వం గనెమెన్లను తొలగించడం ఎంతవరకు సమంజనమని ప్రశ్నించారు. గన్ మెన్ ల తొలగింపు కూడా కుట్రలో భాగమై ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. పుట్ట మధుకర్ కు ఎలాంటి హానీ జరిగినా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, వెంటనే పుట్ట మధుకర్ కు భద్రత కల్పించాలన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి చల్ల నారాయణ రెడ్డి వ్యాఖ్యలను సిరియస్ గా తీసుకొని పుట్ట మధుకు భద్రత కల్పించాలని కోరారు. సమావేశంలో వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మండల లక్ష్మారెడ్డి. సంగం రాజేంద్రచారి, గాలి సరువల్లి, నరివెద్ది శ్రీనివాస్, ఉప్పు సంతోష్, జాగిరి మహేష్ రామిళ్ల రాజు, అత్కూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి




**ములుగు ప్రతినిధి,(నినాదం న్యూస్):** వివిధ సమస్యలపై ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు అధికారులకు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి ఆయన పలు సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రెవిన్యూ శాఖ-13, పెన్షన్లు-2, ఇందిరమ్మ ఇళ్ల కోసం-01, ఉద్యోగ ఉపాధి కొరకు -01, ఇతర శాఖలకు సంబంధించినవి-09 దరఖాస్తులను స్వీకరించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ ఎన్. గోపాల్ రావు, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఈడి తుల రవి, విద్యుత్ శాఖ డిఈ ఇంచార్జీ సదానందం, డిపిఓ తేజోవతి, డిడబ్లుఓ ఇంచార్జీ శిరీష, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యువజన ఉత్సవాలలో ములుగుపల్లి విద్యార్థుల ప్రతిభ



**మహాముత్తారం, నవంబర్ 18,(నినాదంన్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి ఆడిటోరియంలో జరిగిన జిల్లా యువజన సర్వీసు క్రీడలు, సైన్స్ మేళా జిల్లా స్థాయి పోటీలలో భాగంగా మహాముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు. స్వామి వివేకానంద జీవిత చరిత్రపై జరిగిన వ్యాసరచన పోటీలలో పదవ తరగతి విద్యార్థిని తాళ్లపల్లి రిషిత ప్రథమ బహుమతి సాధించగా, సోలో సాంగ్స్ విభాగంలో జిల్లా స్థాయిలో పదవ తరగతి విద్యార్థిని చిర్ర సౌజన్య, సోలో డాన్స్ పోటీలలో పదవ తరగతి విద్యార్థిని చిర్ర అన్వితలు తృతీయ బహుమతిని సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా యువజన సర్వీసుల శాఖ క్రీడల అధికారి లావుడ్యా జైపాల్ ,జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి యేసిజీ ఈ మండల రవీందర్ రెడ్డి, డిసీఈబి సహాయ కార్యదర్శి శనిగరపు భద్రయ్య, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కాయిత లక్ష్మణ్ లు విద్యార్థులకు మేమంటోలు, ప్రశంస పత్రాలను అందజేశారు. ములుగుపల్లి విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి, గైడ్ టీచర్లు కామిడీ సతీష్ రెడ్డి , ఎస్. చంద్రకళ, పాఠశాల ఉపాధ్యాయ బృందం దాసరి రాజేంద్ర ప్రసాద్ అనిల్, సకరం నాయక్, యాదగిరి, సుధాకర్ రెడ్డి వెంకటేశ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో విజేతగా ఆదర్శ విద్యార్థులు



**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 18 నినాదం న్యూస్ :** జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో కాటారం మండల కేంద్రానికి చెందిన ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు గ్రూప్ ఫోక్ డ్యాన్స్ విభాగంలో విజేతలుగా నిలిచారు. యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన యువజన ఉత్సవాల్లో విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాలకు ఎంపికయ్యారు. ఆదర్శ విద్యార్థులకు జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి జైపాల్, జిల్లా సైన్స్ అధికారి స్వామి, పీడీలు రమేష్, రాజయ్య, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రెటరీ భద్రయ్య, ఏసీజీ రవీందర్ రెడ్డిలు సర్టిఫికెట్, బహుమతులను అందజేశారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు శిరీషా, బీఏరావు, సతీష్ లను ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత లు అభినందించి సన్మానించారు.

## పుట్ట మధు హత్య కుట్రపై సీబీఐతో విచారణ చేయించాలి

- ప్రభుత్వం వెంటనే పుట్ట మధుకు రక్షణ కల్పించాలే
- మహాముత్తారం మండల బీఆర్ఎస్ నాయకులు



**మహాముత్తారం, నవంబర్ 18 (నినాదంన్యూస్):** మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు హత్య కుట్రపై సీబీఐచే విచారణ చేయించాలని మహాముత్తారం మండల బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులు మండల రాజిరెడ్డి, జాటోత్ రూపానాయక్, బోడ బాలాజీ మాట్లాడుతూ ఆనాడు 2009లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో శ్రీధర్‌బాబు విప్‌గా ఉన్న సమయంలో పుట్ట మధు కాంగ్రెస్ పార్టీని వీడి టీడీపీలో కొనసాగారని తెలిపారు. అయితే ప్రతిపక్ష నాయకుడిగా ఉంటున్న పుట్ట మధు శ్రీధర్‌బాబుకు కంట్లో నలసగా మారిందని, రాజకీయంగా అడ్డుగా ఉన్నాడంటూ పుట్ట మధును హత్య చేసేందుకు మంత్రి శ్రీధర్‌బాబు కుట్ర చేశారని చల్లా నారాయణరెడ్డి ఆరోపణలు చేశారని, ఆయన ఆరోపణలను పరిగణలోకి తీసుకుని మంత్రి శ్రీధర్‌బాబు విచారణ చేయించి నిజానిజాలు తేల్చాలన్నారు. ఎమ్మెల్యేగా, జెడ్పీచైర్మన్‌గా కొనసాగిన పుట్ట మధు పేదవర్గాలకు అండగా నిలిచారని, బడుగు బలహీనవర్గాల సంక్షేమంకోసం పాటుపడుతున్నారని ఆయన గుర్తు చేశారు. అయితే ఏవర్గం కోసం పుట్ట మధు ముందడుగు వేస్తున్నారో అదే వర్గంలోని నాయకుడితో పుట్ట మధును అంతం చేసేందుకు కుట్ర చేశారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా ఎమ్మెల్యేగా, జెడ్పీచైర్మన్‌గా పదవీ బాధ్యతలు నిర్వహించిన పుట్ట మధుకు ప్రభుత్వం గన్‌మెన్‌ల తొలగించడంపై ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో క్రియాశీలకంగా మంత్రి హెూదాలో ఉన్న శ్రీధర్‌బాబు ఈ కుట్రపై విచారణ చేసి నిజాలు వెలుగులోకి తీసుకురావాలని, ఆరోణలు అవాస్తవం అయితే చల్లా నారాయణరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే పుట్ట మధుకు ఏ హానీ జరిగినా ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని,వెంటనే పుట్ట మధుకు రక్షణ కల్పిస్తూ గన్‌మెన్‌లను కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు మెండ వెంకటస్వామి, శ్రీపతి సురేష్ గౌడ్, జాటోత్ జయపాల్ నాయక్, కొర్ర జగపతి, అజ్మీర ధరమ్ సింగ్, పూనెం రాంబాబులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయాలి



**కోదాడ(అనంతగిరి), నవంబర్ 18( నినాదం న్యూస్):** ఈనెల 29న సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే సిపిఎం పార్టీ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని ఆ పార్టీ అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ కోరారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించి సభకు సంబంధించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జుట్టు కొండ వీరయ్య, సాదే కోటేశ్వరరావు, వెంపటి శ్రీను, షేక్ కబీర్దాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గ్రూపు-3 పరీక్షలు

**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** టీజీపీఎస్సీ గ్రూపు 3 రెండోరోజు పేపర్ 3 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ములుగు జిల్లాలో ఏర్పాటు చేసిన 9 పరీక్షా కేంద్రాల్లో రెండో రోజు సోమవారం ప్రశాంతం పరీక్షలు నిర్వహించారు. ఆయా కేంద్రాల్లో ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు జరుగకుండాప్రత్యేక చర్యలు చేపట్టారు. అలాగే పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు బయోమెట్రిక్ విదానంలో హాజరు నమోదు చేసుకున్నారు. తొమ్మిది పరీక్ష కేంద్రంలో ఎటువంటి అవాంచనియ సంఘటనలు జరుగకుండా బందోబస్తు చర్యలు తీసుకున్నారు. సాధారణ అభ్యర్థులకు 2.30 నిముషాలు కేటాయించిగా పీడబ్ల్యూడీ అభ్యర్థులు స్క్రైబ్ ను వినియోగించుకుంటే అదనంగా 50 నిమిషాలు కేటాయించారు. జిల్లాకు మొత్తం 8 మంది స్క్రైబ్ కు అర్హత గల అభ్యర్థులను కేటాయించినట్లు అధికారులు తెలిపారు.

## నిర్విఘ్నంగా కొనసాగుతున్న అన్నదానం



**కోదాడ( అనంతగిరి), నవంబర్ 17 (నినాదం న్యూస్):** అనంతగిరి మండల కేంద్రంలోని గుట్టపై గల హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ సన్నిధిలో 48 రోజులపాటు దాతల సహకారంతో నిర్విఘ్నంగా అన్నదానం నిర్వహిస్తున్నట్లు దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు తెలిపారు. ఏటువంటి ఆటంకాలు లేకుండా అన్నదానం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.36,వ రోజు కార్తీక సోమవారం సందర్బంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించట్లేదా ఆయన తెలిపారు కోదాడ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప భక్త బృందం అన్న దాతలుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమం లో చైర్మన్ కొండపల్లి వాసు, పందిరి వీరయ్య,యరసాని కుమార్, అర్వపల్లి సత్యనారాయణ, జగిని ప్రసాద్,యత్తపు యశ్వంత్,గాదం శ్రీను ఐతనబోయిన వెంకటేశ్వర్లు,, పాలిక నరసింహారావు, గాదం లింగయ్య, సుమారుగా 300 మందికీ పైగా భక్తులు లు పాల్గొన్నారు...



## 365 కేజీల భస్మంతో భస్మాభిషేకం



**సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 18 ( నినాదం న్యూస్):** కార్తీక మాసం మూడవ సోమవారాన్ని పురస్కరించుకొని సూర్యాపేట పట్టణం లోని పిల్లల మర్రి ఎరకేశ్వర, ఆలయంలో 365 కేజీల భస్మంతో పరమశివునికి భస్మాభిషేకాన్ని నిర్వహించారు. తెల్లవారు జామునుండే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు పెద్ద సంతోష్ వర్మ మాట్లాడుతూ మంగళవారం స్వామివారికి అన్నాభిషేకాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిమాన్వితమైన చారిత్రాత్మక పిల్లల మర్రి దేవాలయాలను దర్శించడం వలన భక్తులకు సకల శుభాలు కలుగునని తెలిపారు. అదేవిధంగా నల్గొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన అయ్యప్ప దీక్ష స్వామి ఆదిత్య శెట్టిపాలెం నుండి పాదయాత్రగా ఆదివారం రాత్రి పిల్లలమర్రి శివాలయాలకు చేరుకొని తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం సోమవారం జరిగిన అభిషేకంలో పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు.

## ఆర్టీసీ లక్కీడ్రా విజేతల ఎంపిక

**కోదాడ, నవంబర్ 18(నినాదం న్యూస్):** కోదాడ డిపో డీలక్స్ బస్సులో ప్రయాణించిన మహిళలకు లక్కీ డ్రా ద్వారా ఆరుగురు ని ఎంపిక చేసినట్లు డిపో మేనేజర్ శ్రీ హర్ష సోమవారం తెలిపారు. విజేతలైన ఆరుగురికి బహుమతులను అందించినట్లు తెలిపారు. ప్రతి నెల మహిళలు డీలక్స్ బస్సులో ఎక్కి బస్సు దిగేటప్పుడు టికెట్ వెనుక పేరు ఫోన్ నెంబర్ రాసి బస్సు నందుగల లక్కీ డ్రా బాక్స్ నందు బస్సులో వెయ్యాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ సిబ్బంది పాల్గొన్నారు.

# టిఆర్ఆర్ హాస్పిటల్ జన ప్రాచుర్యం పొందాలి

## హాస్పిటల్‌ని ప్రారంభించినమంత్రి తుమ్మల,ఎంపీ రఘురాం



**ఖమ్మం, నవంబర్18 (నినాదం న్యూస్):**
ఖమ్మం నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన టిఆర్ఆర్ హాస్పిటల్ జన ప్రాచుర్యం పొందాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మంపార్లమెంటు సభ్యుడు రఘురాం రెడ్డిలు అన్నారు. సోమవారం కార్పొరేటర్ తోట గోవిందమ్మ, రామారావు కుమారుడు డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టిఆర్ఆర్ ఆర్థోపెటిక్ ఆక్సిడెంట్ కేర్ యూనిట్ హాస్పటల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తాత మధు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి, నున్న నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాయల నాగేశ్వరరావు నలుమూలల నుంచి కాంగ్రెస్ అభిమానులు తోటరామారావు అభిమానులు రాజకీయాలకి అతీతంగా అన్ని పార్టీల వివిధ నాయకులు కూరగాయల మార్కెట్ కార్మికులు కార్మికులు ప్రజానీకం అందరూ ఖమ్మం పట్టణంలో ఉన్న ప్రయాణికులు అందరూ ఈ హాస్పిటల్ ఓపెనింగ్‌కి విచ్చేసిన అందరికీ హాస్పిటల్ యాజమాన్యం తరఫున కృతజ్ఞతలు తెలియజేసినారు.



# హజ్రత్ అలీ మరణం తీరనిలోటు

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, నవంబర్ 18 (నినాదం న్యూస్)**
జగద్గిరిగుట్ట డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు హాజరత్ అలీ జ్ఞాపకార్థం నిర్వహించిన "ఫతేహా చెహ్లుం" సంతాప సభ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలను నిత్యం ప్రజా ప్రతినిధుల దృష్టికి తెచ్చి సమస్యల పరిష్కారంలో నిరంతరం పోరాడిన సీనియర్ నాయకులు హాజరత్ అలీ మరణం వారి కుటుంబ సభ్యులకే కాదు బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు. బిఆర్ఎస్ పార్టీ వారి కుటుంబ సభ్యులకు ఎప్పుడూ అండగా ఉంటుంది. ఈ సందర్భంగా హాజరత్ అలీ గారి జ్ఞాపకార్థం కురాన్ లోని పవిత్ర ప్రవచనాలను ముద్రిస్తూ రూపొందించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వేణు యాదవ్, జై హింద్, సయ్యద్ రషీద్, పాషా భాయ్, సల్మాన్, షేఖ్ ఖాదర్, చంద్రశేఖర్, యాదగిరి, సయ్యద్ ముంతాజ్ అలీ, సయ్యద్ ఇంతియాజ్, సయ్యద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# డాజ్లింగ్ డిజైర్‌ను ఆవిష్కరించిన కృష్ణారావు




**కూకట్ పల్లి, నవంబర్ 18 (నినాదం) :**
కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని కళ్యాణ్ మోటార్స్‌లో సుజుకి డాజ్లింగ్ డిజైర్ కారును మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, పండాల సతీష్ గౌడ్ లతో కలిసి ఆవిష్కరించారు. మారుతి సుజికి ఇండియా డాజ్లింగ్ డిజైర్ సరికొత్త మోడల్‌ను హైదరాబాద్ మార్కెట్‌లో విడుదల చేసింది. ఈ కారును ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ మారుతి కంపెనీ వినియోగదారులకు అనుగుణమైన పద్ధతిలో, అందుబాటులో ఉండే రేటు వివిధ రకాల వాహనాలను రూపొందిస్తుందని అన్నారు. అదే రీతిలో వినియోగదారులు కూడా ఆ సంస్థ వాహనాలను ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. డాజ్లింగ్ డిజైర్ కారును కూడా ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళ్యాణి మోటార్స్ సిఇఓ వేంకటేశ్వరరావు, బ్రాంచీ ఏజియం శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ జగన్ నాయక్‌కు ఘన సన్మానం




**మహేశ్వరం, నవంబర్ 18 (నినాదం న్యూస్)**
సామాజిక సేవ అవార్డు అందుకున్న డాక్టర్ ఇస్లావత్ జగన్ నాయక్ కు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ ప్రత్యేక మెమొంటో అందజేస్తూ పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. సోమవారం హైదరాబాద్ జిల్లా యాకుత్ పురా నియోజకవర్గం పరిధిలోని శారద ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ప్రొఫెసర్ వైస్ చాన్సలర్ ఉమేష్ కుమార్ ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ సామాజిక సేవ అవార్డు డాక్టర్ జగన్ నాయక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ మాట్లాడుతూ.. యువత సమాజ సేవలో ముందుండాలన్నారు. సమాజ అభివృద్ధి చెందాలని కొనియాడారు. రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలంటే యువత అన్ని రంగాల్లో రాణించాలని గుర్తు చేశారు. సమాజ సేవలు సామాజిక ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే గుర్తింపు లభిస్తుందని అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శారద ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ పట్నం కమలాకర్, రాష్ట్ర నాయకులు జోజి, ఉపాధ్యాయుల సిబ్బంది విద్యార్థులు అభిమానులు పెద్దలు తదితరుల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తా

- ఎమెల్సీ శంభీపూర్ రాజు





**కుత్బుల్లాపూర్, నవంబర్ 18 (నినాదం న్యూస్)**
ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, సంఘ సభ్యులు మంగళవారం శంభిపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. అందుకు ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. పలు శుభకార్యాల వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవ్వాలని ఎమ్మెల్సీకి ఆహ్వానపత్రికలను పలువురు అందజేశారు.

# వడ్లను కొనుగోలు చేయాలి

- సిపిఎం చేవెళ్ల డివిజన్ కన్వీనర్ అల్లి దేవేందర్

**చేవెళ్ల నవంబర్ 18 (నినాదం న్యూస్):**
చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని సర్దార్ నగర్ మార్కెట్లో వడ్లను కొనుగోలు వెంటనే చేపట్టాలని సిపిఎం చేవెళ్ల డివిజన్ కన్వీనర్ అలీ దేవేందర్ అన్నారు. సోమవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని సర్దార్ నగర్ మార్కెట్‌ను సిపిఎం డివిజన్ కన్వీనర్ అల్లి దేవేందర్ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం చేవెళ్ల డివిజన్ కన్వీనర్ అల్లి దేవేందర్ మాట్లాడుతూ సర్దార్ నగర్ మార్కెట్లో వడ్లు కొనుగోలు ప్రారంభించాలని రైతులు వరి కోతలు కోసి 15, 20 రోజులు అవుతుందని తాము కోసిన ధాన్యాన్ని ఎక్కడ అమ్ముకోవాలో దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారని వెంటనే కలెక్టర్ స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం అయ్యేలా చూడాలని అన్నారు. రైతులు దళారులకు అమ్ముకుంటే తీవ్రంగా నష్టపోతారని కాబట్టి వెంటనే సర్దార్ నగర్ మార్కెట్లో వడ్లు, ఇతర పంటల కొనుగోలు ప్రారంభించాలని అన్నారు. మార్కెట్ కమిటీ కార్యదర్శిని వివరణ కోరగా డీసీఎంఎస్ నుంచి ఎలాంటి అనుమతి రాలేదని చెప్పడం శోచనీయమని రంగారెడ్డి జిల్లాలో గ్రామీణ ప్రాంతం అయినా షాబాద్ చుట్టుపక్కల మండలాలు వ్యవసాయంపైనే పూర్తిగా ఆధారపడి ప్రజలు ఉన్నారని ఇలాంటి సందర్భంలో అందుబాటులో ఉన్న సర్దార్ నగర్ మార్కెట్లో ధాన్యం కొనుగోలు ప్రారంభించకపోవడం కరెక్ట్ కాదని అన్నారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శ్రీనివాస్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# నిరంతర అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, నవంబర్ 18 (నినాదం) :**
నియోజకవర్గాన్ని నిరంతరం అభివృద్ధి పరచడమే లక్ష్యమని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఫతేనగర్ డివిజన్ పరిధి పిట్టల బస్తీలో నూతనంగా నిర్మించిన పాఠశాల, కమ్యూనిటీ హాల్ భవనాలను స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్తో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ కాలనీలో నెలకొన్న సమస్యలను ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో డివిజన్లో అనేక అభివృద్ధి పనులు జరిగాయని అందులో భాగంగానే ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న ప్రజల కోసం కమ్యూనిటీ హాల్, సరైన పాఠశాల భవనం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిన వెంటనే కమ్యూనిటీ హాల్ పాఠశాల భవనానికి శంకుస్థాపనలు చేసి పనులు చేపట్టామన్నారు. స్థానిక కాలనీవాసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ పాఠశాల భవనాన్ని ప్రారంభించామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. ప్రజలకు మంచినీటి సమస్య డ్రైనేజీ సమస్య రోడ్డు సమస్యలు లేకుండా అధికారులు దృష్టి సారించి వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బిక్షపతి, రాములు, జయమ్మ, రాము, కీర్తి, అధికారులు డిఈ శంకర్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, నవంబర్ 18 (నినాదం న్యూస్)**
ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదల పాలిట వరము లాంటిదని మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన బసంతి భాయ్, ప్రకాష్ గౌడ్,డి. కృష్ణ, జె. నారాయణ, రాజులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన సీఎం సహాయనిధి ఆర్థిక సహాయం ఒక్కొక్కరికి రూ. 60వేల చెక్కులను నలుగురికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తన నివాసంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కు భాదిత మహిళ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాసరెడ్డి,మల్లం శ్రీనివాస్, సంజయ్ కుమార్ మోతే శ్రీనివాస్, గుమస్తా మధుసూదన్, షాకీర్, రామిరెడ్డి, నరేందర్ తోకల శ్రీను, మోహన్ రావులతో పాటు తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతులు అందజేశారు. ఆయా సమస్యలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. పలువురు పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

# సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేపై కలెక్టర్ సమీక్ష



**నారాయణపేట ప్రతినిధి, నవంబర్ 18 (నినాదం న్యూస్) :**
జిల్లాలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేపై జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సోమవారం తన ఛాంబర్ లో జిల్లా అధికారులతో మలి దఫా సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా ఇప్పటివరకు ఎన్ని నివాసాల సర్వే పూర్తయిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని మండలాలలో సర్వే చాలా ఆలస్యంగా కొనసాగుతుందని, సంబంధిత సూపర్ వైజర్లు సర్వేను వేగవంతం చేసి పూర్తి చేయించేలా చూడాలన్నారు. సర్వే పూర్తయిన తర్వాత వివరాలతో కూడిన సర్వే ఫారాలను ఎంపీడీవో కార్యాలయాల్లో పెట్టెలలో భద్రపరచాలని సూచించారు. అన్ని ఎంపీడీవో కార్యాలయాలకు కొత్తగా పెట్టెలను పంపించడం జరుగుతుందని ఆమె తెలిపారు. అన్ని వివరాలతో నింపిన ఆ ఫారాల డాటాను కంప్యూటర్లలో ఎంట్రీ చేయడానికి ఆపరేటర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఈడీఎం విజయ్ కి సూచించారు. సర్వే పూర్తయిన మండలాలలో డాటా ఎంట్రీ చేయించాలని కలెక్టర్ తెలిపారు. ఈ విషయమై ఈడీఎం స్పందిస్తూ జిల్లాలో వంద శాతం సర్వే పూర్తయిన తర్వాతనే డాటా ఎంట్రీ చేయించాల్సి ఉంటుందని కలెక్టర్ కు తెలిపారు. ములుగు, నల్గొండ జిల్లాలలో రెండు రోజులలో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే వంద శాతం పూర్తయ్యే అవకాశం ఉందని, డాటా ఎంట్రీ విషయంలో ఆయా జిల్లాల అధికారులు ఇచ్చే ఫీడ్ బ్యాక్ తీసుకొని మిగతా జిల్లాలలో డాటా ఎంట్రీ ప్రక్రియ ను ప్రారంభించుకోవాల్సి ఉంటుందనే అభిప్రాయాన్ని ఈడీఎం వ్యక్తం చేశారు. స్పందించిన కలెక్టర్ మన జిల్లాలో సర్వే పూర్తికావడానికి ఇంకా సమయం పడుతుందని, అంతవరకు రెండేసి మండలాల చొప్పున కంప్యూటర్ ఆపరేటర్లకు జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం చౌరస్తా వద్ద గల వృత్తి శిక్షణ కేంద్రంలో రెండు మండలా చొప్పున కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ ఇప్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలలో అందుబాటులో ఉన్న ల్యాబ్ ట్యాప్ లను డాటా ఎంట్రీ కి వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. కాగా అంతకుముందు డాటా ఎంట్రీ కోసం జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జిల్లా కేంద్రానికి సమీపంలోని శ్రీ దత్త బిఈడి కళాశాల, కోస్గి ఇంజనీరింగ్ కళాశాల ను పరిశీలించే అంశమై కలెక్టర్ అధికారులతో చర్చించారు. జిల్లాలో వంద శాతం సర్వే పూర్తి చేయించాలని ఈ సందర్భంగా సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ బేన్ షాలం, డిఆర్డిఓ మొగులప్ప, డిపిఓ కృష్ణ, సిపిఓ యోగానంద్, మున్సిపల్ కమిషనర్ సునీత పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత




**మహేశ్వరం, నవంబర్ 18 (నినాదం న్యూస్)**
రోడ్డు ప్రమాదాలకు నివారణకు అనే అంశంపై అవగాహన కలిగి ఉండాలని హైదరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ విశ్వప్రసాద్ అన్నారు. సోమవారం వాహనాల రాకపోకలు సాగించే మార్గాల్లో నిర్లక్ష్యంగా ఉండకూడదని, జాగ్రత, భద్రతతో కూడిన ప్రయాణాలే సురక్షితమని అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ విశ్వ ప్రసాద్ సూచించారు. నిబంధనలు మనం అనుసరించినా ? ఎదుటి వారితో చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. 'రోడ్డు భద్రత.. ట్రాఫిక్ నిబంధనలు పై అవగాహన నిత్యం సర్వీస్ లో ఉండి నేను న్నానని భరోసా కల్పిస్తున్న అవేర్నెస్ ప్రోగ్రాంలో ముఖ్య అతిథులుగా హాజరై ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రోడ్లపై నడవడం చాలా ప్రమాదకరమని ఎన్నో ఘటనలు తెరపై టీవీ పేపర్లో చూస్తున్నామన్నారు. హెల్మెట్ తప్పనిసరని, ఇక చోదక అనుమతి పత్రం లేదంటే.. వాహనం నడపడం వచ్చినా.. తెలుసుకోవాలన్నారు. త్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేని ప్రయాణం, సీట్ బెల్ట్ ధరించకపో వడం, రోడ్డు భద్రత స్టాఫ్ లైన్, త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, సైబర్ క్రైమ్ డ్రగ్స్ వాటి గురించి సందేహాలు కూడా వివరిస్తూ అపసవ్య మార్గంలో వెళ్లడం తదితర ఉల్లంఘనలే ప్రమాదాలకు సంకేతాలని గమనించాలన్నారు. విద్యార్థులు పాఠశాల సిబ్బంది రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కల్పించారు. మద్యం సేవించి ఎట్టి పరిస్థితులలో వాహనం నడప రాదని, మద్యం సేవిస్తే ఆటో లేదా ట్రాన్స్పోర్ట్ వాహనంలో వెళ్లాలని పేర్కొన్నారు. మద్యం మానేయడం చాలా మంచిదని దానివలన కుటుంబం, సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ సిగ్నల్ గురించి వివరించడం జరిగిందన్నారు ప్రతి ఫిట్నెస్ కి ట్రాఫిక్ రూల్స్ రెగ్యులేషన్ గురించి తప్పకుండా తెలిసి ఉండాలన్నారు రోడ్డు ప్రమాదాలను చాలావరకు నివారించాలన్నారు. టాపిక్ అవగాహన డ్రైవర్లు 250 మందికి బేగంపేట్ టి టి ఐ ట్రాఫిక్ నార్త్ జోన్ ఏసిపి జి. శంకర్ రాజు, ట్రాఫిక్ సిఐ పాపయ్య, అయాన్, కృష్ణ, హీరో మోటర్ కార్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ సాదిక్ సాగర్, సూపర్వైజర్ శ్రవణ్ కుమార్, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత ఆత్మహత్య

**ఆళ్లపల్లి నవంబర్ 18 నినాదం న్యూస్**



ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆళ్లపల్లి మండల కేంద్రంలో సోమవారం చోటుచేసు కుంది. ఎస్సై రతీష్ తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని మర్కోడు గ్రామానికి చెందిన జల్లారపు సాగరిక భర్త జల్లారపు రంజిత్ వీరికి 11 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరి సొంత ఊరు అనిసెట్టిపల్లి గ్రామం. కూలి పని నిమిత్తం తల్లి గారి ఊరైన మర్కోడు గ్రామంలో గత ఎనిమిది సంవత్సరాలుగా ఇక్కడే ఉంటు కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో రెక్క ఆడితే గానీ డొక్కాడని కుటుంబం ప్రతిరోజు కూలీకి వెళ్తే గాని రోజు గడవదు. ఈ నేపథ్యంలో ఆర్థిక ఇబ్బం దులు తాళలేక మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమ యంలో ఫ్యాన్‌కి ఉరి వేసుకొని సోమవారం ఉదయం ఆత్మ హత్య చేసుకుంది. స్థానిక ఎస్సై ఘటన స్థలాన్ని పరిశీలించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వీరికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు.

# భారీగా గుట్కాల డంప్ స్వాధీనం

- పేట ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణపేట ప్రతినిధి (నినాదం న్యూస్) నవంబర్ 18:**
భారీ మొత్తంలో గుట్కాల డంప్ స్వాధీనం చేసుకున్నట్లు పేట ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో సత్యసాయి కాలనీకి చెందిన పూరి శ్రీధర్ రేకుల షెడ్డులో విశ్వాసనీయ సమాచారం మేరకు మేరకు పెద్ద మొత్తంలో ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను (విమల్, సాగర్) లను నిల్వ ఉంచినందున టాస్క్ ఫోర్స్, నారాయణపేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి పట్టుకొని విచారించగా గుట్కా ప్యాకెట్ల విలువ 6,80,460/- రూపాయలు ఉంటుందని గుట్కా సంచులను పోలీస్ స్టేషన్‌కు తరలించి పూరి శ్రీధర్ పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని పేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వం నిషేధించినటువంటి గుట్కా ప్యాకెట్లను ఎవరైనా అక్రమంగా నిల్వ ఉంచిన, ప్రజలకు అమ్మిన, రవాణా చేసిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**కొడంగల్ నవంబర్ 18 (నినాదం న్యూస్)**
రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన కొడంగల్ మండల పరిధిలోని చిట్లపల్లి టోల్ గేట్ సమీపంలో చోటు చేసుకుందని కొడంగల్ ఎస్సై జీవి.సత్యనారాయణ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం దౌల్తాబాద్ మండలానికి చెందిన బొక్క వెంకటమ్మ కుమారుడు బొక్క సురేష్ (17) అతని స్నేహితులు అలీ, మహేందర్ తో కలిసి ఆదివారం కొడంగల్ లో జరిగిన సదర్ ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో రాత్రి సొంత గ్రామానికి ద్వి చక్ర వాహనంపై వెళుతుండగా చిట్లపల్లి టోల్ గేట్ సమీపంలో లారీని వెనక నుంచి ఢీకొట్టారు. ఈ సంఘటనలో తీవ్ర గాయాలైన సురేష్ ను హైదరాబాద్‌కు తరలిస్తుండగా మన్నెగూడ దగ్గర మృతి చెందాడు. మిగతా ఇద్దరు స్నేహితులు అలీ, మహేందర్ కు గాయాలు కావడంతో చికిత్స కోసం హైదరాబాదుకు తరలించారు. ఈ సంఘటనపై మృతుడు బొక్క సురేష్ తల్లి బొక్క వెంకటమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలు

**నారాయణపేట ప్రతినిధి, నవంబర్ 18 (నినాదం న్యూస్) :**
రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా రెండు రోజుల పాటు నిర్వహించిన గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. కాగా నారాయణపేట జిల్లాలో సోమవారం జరిగిన పరీక్షకు మొత్తం 4024 మంది అభ్యర్థులకుగాను2331 మంది హాజరు కాగా, 1693 మంది గైర్హాజరు అయ్యారని, సగటున 58 శాతం హాజరు నమోదయ్యిందని ఆమె వెల్లడించారు.



## ఆలయ అభివృద్ధికి పాటుపడతా -మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**కరీంనగర్, నవంబర్ 18(నినాదం న్యూస్):**
తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ప్రాంగణంలో ప్రహరీ గోడ నిర్మాణానికి సోమవారం మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆలయ అబివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు తగిన వసతులు కల్పించేందుకు దేవస్థానం పాలకవర్గం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బందారుపల్లి లక్ష్మణ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణగౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు మార్క నర్సయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెన్నబోయిన రవి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బండారు రమేశ్, పోల్ రమేశ్, ఆశిక్ పాషా, బుధారపు శ్రీనివాస్, సిరిగిరి కొండల్ రావు, అబ్దుల్ రజాక్, వి. అనిల్, రొడ్డ సాగర్,కవ్వంపల్లి మనోహర్, బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పలు మృతుల కుటుంబాలకు జివిఆర్ పరామర్శ



**కరీంనగర్, నవంబర్ 18(నినాదం న్యూస్ ):**
మానకొండూర్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో సింగిల్ విండో డైరెక్టర్ ఎర్ర మల్లయ్య, మాతృమూర్తి ఎర్ర లచ్చమ్మ , పచ్చునూర్ గ్రామంలో కైరి తిరుపతి మామ ముడగాని కనకయ్య గౌడ్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి,సతీమణి పిన్నింటి పుష్ప మరణించగా వారి కుటుంబ సభ్యులను,పరామర్శించి ప్రఘాడ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, మాజీ సుడా చైర్మన్ జి వి రామకృష్ణారావు ఈ పరామర్శలో వీరితోపాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఎడ్ల సతీష్, బీఆర్ఏస్ నాయకులు శాతరాజు యాదగిరి, అశోక్, దిలీప్, మందల రాజేందర్ రెడ్డి, పిట్టల శ్రీను, శేషి, ఎల్లయ్య, రవి, శ్రవణ్, నారాయణ, అజయ్ నాయకులు ఉన్నారు.

## జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించేందుకు కృషి చేయాలి

- సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నేతలు పురుమల్ల శ్రీనివాస్
- వహజుద్దీన్‌కు వెలిచాల సాధన సమితి నేతల వినతి



**కరీంనగర్, నవంబర్ 18(నినాదం న్యూస్ ):**
ప్రజాసేవయే పరమావధిగా తుది శ్వాస విడిచే వరకు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసిన మహోన్నత నేత, ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే దివంగత వెలిచాల జగపతిరావు విగ్రహం కరీంనగర్ లో ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలం కేటాయించేలా సహకరించాలని కోరుతూ సోమవారం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమళ్ళ శ్రీనివాస్, కాంగ్రెస్ నేత వహజుద్దీన్ కు వెలిచాల సాధన సమితి కన్వీనర్ సరిల్ల రతన్ రాజు, కో కన్వీనర్ గండి రాజేశ్వర్, అడ్వైజర్లు దర్శనాల నారాయణ, ఎండి ఖషిద్, పులి నరసింహారావు డైరెక్టర్ చిందం శ్రీనివాస్ వినతిపత్రాలు అందజేశారు. అలాగే స్మార్ట్ సిటీ లో భాగంగా నిర్మించిన కరీంనగర్ లోని మానేరు రివర్ ఫ్రంట్ కు జగపతిరావు పేరు పెట్టేలా కృషి చేయాలని కోరారు. పేదల పెన్నిధిగా ప్రజల మన్ననలు పొందిన మహా నాయకుడు జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు 20 గుంటల స్థలం, మానేరు రివర్ ఫ్రంట్ కు ఆ మహానేత పేరు పెట్టేలా తమ వంతు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆ కార్యం నెరవేర్చేలా చూస్తామని వారు పేర్కొన్నారు. జగపతిరావు రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేశారని, ఎంతోమంది పేదలకు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల కల్పనకు ఎంతో కృషి చేసిన మహానేత అని వెలిచాల సాధన సమితి నాయకులు పేర్కొన్నారు. జగపతిరావు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పనిచేసిన కాలంలో కరీంనగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శంగా కరీంనగర్ ను తీర్చిదిద్దారని తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**జగిత్యాల, నవంబర్ 18 (నినాదం న్యూస్):**
జగిత్యాల జిల్లాలోని వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బి ఎస్ లత కొనుగోలు సెంటర్లలో ఎలాంటి అవకతవకులు జరగకుండా పాటించాలని అధికారులను ఆదేశించినారు. ఆరబెట్టిన ధాన్యాన్ని మ్యాచరు వచ్చిన వెంటనే తూకం వేయాలని అధికారులను సూచించారు. తప్ప తాలు లేకుండా చూడాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాటి పత్తర్లు మంచినీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు జగిత్యాల గ్రామీణ మండలం లోని అంతర్ గాం, నర్సింగాపూర్. జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట్, ధరూర్ ఐకెపి లు సెంటర్ లు తనిఖీ చేసినారు.

# ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

- కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**జగిత్యాల, నవంబర్ 18నినాదం న్యూస్):**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు బి ఎస్ లత ,గౌతమ్ రెడ్డి తో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా



కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 41, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి ఎస్ లత, గౌతమ్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, డిఆర్డిఓ రఘువరన్, జగిత్యాల, మెట్పల్లి, కోరుట్ల ఆర్డీవోలు వివిధ జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఆర్టీసీ బస్సు పాస్‌ల పంపిణీ

- హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్

**జమ్మికుంట, నవంబర్ 18( నినాదం న్యూస్):**
వీణవంక మండలం వల్బాపూర్ గ్రామంలో యువ నేత ఎట్టెప్ మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం దివ్యాంగులకు బస్సు పాసుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ హాజరై,80 మంది దివ్యాంగులకు బస్సు పాసులు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులలో 50 శాతం సబ్సిడీతో రవాణా సౌకర్యాన్ని కల్పిస్తూ,ప్రతి ఏటా బస్సు పాసులను అందజేయడం జరుగుతుందని, సురక్షితమైన రవాణా సౌకర్యం కోసం, ఆర్టీసీ బస్సులలో ప్రయాణించాలని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం సూపర్ లగ్జరీలలో లేదని, కావున సూపర్ లగ్జరీ బస్సులలో కూడా 50 శాతం సబ్సిడీతో ఆర్టీసీ బస్సులలో ప్రయాణించవచ్చునని, ఆర్టీసీ లాభాల బాటలు ప్రయాణించడానికి, ప్రజలందరూ ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి మీ గమ్యాన్ని సురక్షితంగా చేరాలన్నారు. దివ్యాంగులకు బస్సు పాస్ ల కోసం హుజురాబాద్ రానక్కర్లేకుండా, వల్బాపూర్ గ్రామంలో ఇవ్వడానికి ఏర్పాట్లు చేసిన, మహేష్ యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దివ్యాంగులు మాట్లాడుతూ.. దివ్యాంగులకు శ్రమ లేకుండా ఊర్లో బస్సు పాసులు అందజేయడానికి సహకరించిన మహేష్ యాదవ్ కు కృతజ్ఞతలు



తెలిపారు. దివ్యాంగులు మాట్లాడుతూ.. వల్బాపూర్ గ్రామంలో బస్సు పాసుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన డిపో మేనేజర్ రవీంద్రనాథ్ కి శాలువా కప్పి, ఘనంగా సన్మానించి,వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ దివ్యాంగుల బస్సు పాసుల పంపిణీ కార్యక్రమంలో హుజురాబాద్ డిపో సిబ్బంది %ూ×% సారయ్య , సూపర్వైజర్ సాయి చరణ్ , హరీష్ ఉద్యోగి తాళ్లపల్లి శ్రీనివాస్, మారముల కొమురయ్య, దొమ్మటి రాయమల్లు, కామెడీ శ్రీపతి రెడ్డి, న్యాలి సంపత్, సత్యనారాయణ, గ్రామ ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చర్లభూత్కూర్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సుడా చైర్మన్

**కరీంనగర్,నవంబర్18(నినాదం న్యూస్ ):**
గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు దోపిడీకి గురైందనీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతును అన్ని విధాలుగా ఆదుకుంతుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. చర్లభూత్కూర్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి కొనుగోలు జరిగే విధానాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు.గతంలో నలభై కిలోల బ్యాగుకు అదనంగా మూడు నుండి ఆరు కిలోల వరకు తప్ప తరుగు పేరు మీద రైతును దోచుకు న్నారని,రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతును అన్ని రకాలుగా ఆదుకుంటుందని నరేందర్ రెడ్డి అన్నారు.గన్ని సంచి బరువుతో కలిపి నలభై ఒక్క కిలోనే తూకం వేయాలని అందుకు మిల్లర్లు కూడా సహకరించాలని నరేందర్ రెడ్డి కోరారు. కరీంనగర్ జిల్లాలో గత ఏడాది ఈతేదీ వరకు బిఆర్ఎస్ ప్రభుత్వంలో 65 వేల 732 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తే ఈ ఏడాది ఈరోజు వరకు 81 వేల 631 మెట్రిక్ టన్నులు కొనుగోలు జరిగిందని ఇప్పటికే 62 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ అయ్యాయని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. సన్నాలకు బోనస్ కూడా వెంటనే జమ అవుతున్నాయని ఇచ్చిన మాట మీద నిలబడే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని నరేందర్ రెడ్డి అన్నారు.రైతుల సమక్షంలో కొనుగోలు కేంద్రం



వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో రైతులతో పాటు సిఈవో మహేష్,కూర నరేష్ రెడ్డి,రంగా రెడ్డి,వీరు రాయమల్లు, నర్సింహ రెడ్డి,ఒగ్గు మల్లయ్య,కొండయ్య,కవ్వంపల్లి వెంకటేశం,ఆకుల పద్మ,తాటి సరోజ,గుండాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రతిభకు పట్టం కట్టిన అల్ఫోర్స్ ఎడ్యూ ఎగ్జిబిషన్

**కరీంనగర్, నవంబర్ 18(నినాదం న్యూస్):**
విద్యార్థులకు వివిధ విషయాల పట్ల అవగాహన ఉండాలని వివిధ అంశాల్లో పట్టు సాధించే విధంగా తోడ్పాటునందించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ చాలా స్ఫూర్తిదాయకంగా నిర్వహించిన టువంటి అల్ఫోర్స్ ఎడ్యూ ఎగ్జిబిషన్ ను ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులకు తరగతి గదుల విషయాలతో పాటు సామాజిక స్పృహ కల్పించవల్సిన అవసరం చాలా ఉందని చెప్పారు. విద్యార్థులకు వార్షిక ప్రణాళికల్లో భాగంగా వివిధ విషయాలలోని అంశాలను చాలా సమగ్రంగా తెలిపాల్సిన అవసరం ఉన్నదని ప్రాథమిక దశనుండే అంశాలను విశ్లేష్మాత్మంగా తెలిపి వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేసి ప్రోత్సాహం అందించాలని చెప్పారు.నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు ప్రతి విషయాన్ని చాలా సమగ్రంగా తెలిపినట్లైతే వారు ఆ విషయాలలో సృజనాత్మకంగా వివిధ పరిశోధనలను చేయడమే కాకుండా సమాజ హితానికి తోడ్పాటునందిస్తారని అభిప్రాయపడ్డారు. పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు వార్షిక ప్రణాళికల్లో అనేక విషయాలను నిష్ణాతులచే భోదించడం జరుగుతుందని ఆ



విషయాలపట్ల పరీక్షలను నిర్వహిస్తు ప్రతిభను వెలికి తీస్తున్నామని చెప్పారు. అందరి విద్యార్థులకు విద్యను చాలా మార్గదర్శకంగా అందించాలనే సంకల్పంతో తల్లిదండ్రులు ఊహిస్తున్నటువంటి విద్యా విధానాన్ని గణనీయంగా, ప్రశంసనీయంగా అమలుపర్చడానికి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యూ మిలీనియం స్కూల్ పై ఎంఈఓకు ఫిర్యాదు

**జమ్మికుంట, నవంబర్ 18 (నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణంలో గల న్యూ మిలీనియం పాఠశాలపై విద్యార్థి సంఘాలు మండల విద్యాధికారికి గతంలో ఫిర్యాదు చేయగా దానిపై సోమవారం మండల విద్యాధికారి హేమలత విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, జమ్మికుంట పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నటువంటి న్యూ మిలీనియం పాఠశాల పై విద్యార్థి సంఘాల నాయకులు ఫిర్యాదు చేయడం జరిగిందని దానిపై శుక్రవారం పాఠశాలను



సందర్శించి తనిఖీ చేయడం జరిగిందని ఆమె మీడియాకు తెలిపారు. ఎంఈఓ తెలిపిన వివరాల ప్రకారం, గతంలో న్యూ మిలీనియం పాఠశాల పట్టణంలోని బాలికల పాఠశాల దగ్గర ఉండేదని ఈ విద్యా సంవత్సరం నుండి దానిని కోరపల్లి రోడ్డులో గల శ్రీ విజయ సాయి హాస్పిటల్ దగ్గరకు మార్చినట్లు విద్యార్థి సంఘాలు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. గతంలో ఇక్కడ గౌతమి స్కూల్ ఉండేదని ఆ స్కూలు న్యూ మిలీనియం పాఠశాల యాజమాన్యం టేక్ ఓవర్ చేయడం జరిగిందని దానిలోనే న్యూ మిలియన్ పాఠశాలను ప్రస్తుతం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపినట్లు ఆమె తెలిపారు. న్యూ మిలియన్ స్కూల్ ఉన్నచోటి నుండి ఇక్కడికి మార్చడానికి ప్రభుత్వ అనుమతులు తీసుకుందా లేదా అనే విషయం తెలియాల్సి ఉందని దానిపై స్కూల్ ప్రిన్సిపాల్ ను సంప్రదించగా తన దగ్గర ఎలాంటి ఆధారాలు లేవని అంతా స్కూల్ చైర్మన్ చూసుకుంటారని వారు ప్రస్తుతం అందుబాటులో లేరని ఆయన తెలిపినట్లు ఎంఈఓ మీడియా కు తెలిపారు. పాఠశాలను పూర్తిగా తనిఖీ చేశానని గదులు ఇరుకుగా ఉన్నాయని ఒకే కాంపౌండ్ లో గర్ల్స్, బాయ్స్ హాస్టల్ నిర్వహిస్తున్నారని ఇది నిబంధనకు విరుద్ధమని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. అలాగే న్యూ మిలీనియం స్కూల్ కు కేటాయించిన బాస్ స్కూల్ విద్యార్థులకు ప్రైవేట్ విద్యార్థులకు ఒకే రకమైన భోజనాన్ని అందిస్తున్నారని ప్రభుత్వ మెనూ పాటించడం లేదని విద్యార్థి సంఘ నాయకులు ఆరోపించారు. రెండు మూడు రోజుల్లో అనుమతి పత్రాలు తనకు అందచేయాలని న్యూ మిలీనియం స్కూల్ యాజమాన్యానికి సమాచారం అందించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకుడు ఎండి సజ్జు అమ్మ వెంకటేష్ యాదవ్ గట్టు సాయిరాం బత్తుల రాజు కరంకొండ శ్రావణ్ కుమార్ చేల్పూరి రాములు కొత్త గణపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మాజీ ఎంపీటీసీ మృతి

**జమ్మికుంట, నవంబర్ 18 (నినాదం న్యూస్) :**
ఇల్లంతకుంట మండలం బూజులూరు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు పున్నం వాసుదేవ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. వాసుదేవ రెడ్డి మృతి విషయం తెలుసుకున్న తాజా మాజీ ఎంపీపీ సరిగోమ్ముల పావని వెంకటేష్ వారి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పున్నం వాసుదేవ రెడ్డి గతంలో ఎంపీటీసీగా పిఏసిఎస్ చైర్మన్ గా ఉపసర్పంచి గా వివిధ హోదాల్లో పనిచేస్తూ బూజునూరు గ్రామ ప్రజలకు విశిష్ట సేవలందించారు. పార్టీలకు అతీతంగా సేవ చేయడంలో తనకు తానే సాటి అని వారు తెలిపారు. ఆయన ఆకస్మిక మృతి బాధాకరమని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు. పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## రామడుగు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి



**కరీంనగర్, నవంబర్ 18(నినాదం న్యూస్ ):**
కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని రామడుగు పోలీస్ స్టేషన్ ను సోమవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సందర్శించారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకు న్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో, గ్రామాల్లో, వార్డుల్లో వీధి రౌడీలుగా చలామణి అవుతూ గ్రూపులుగా ఏర్పడి, సామాన్య ప్రజలను బెదిరింపులకు గురిచేసినా మరియు ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని గుర్తించి వారిపై రౌడీ షీట్లు తెరవాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించా లన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రామడుగు పోలీస్ స్టేషన్ ఎస్సై వి.శేఖర్ తో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త స్విఫ్ట్ డిజైర్ కారు లాంచ్ చేసిన పురుమల్ల



**కరీంనగర్, నవంబర్ 18(నినాదం న్యూస్ ):**
కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం, కరీంనగర్ రూరల్ మండలం, బొమ్మకల్ గ్రామంలో గల వరుణ్ మోటార్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించన దాజిలింగ్ కొత్త డిజైర్ కార్ లాంచ్ ఈవెంట్ కి ముఖ్య అతిథిగా హాజరై మారుతి సుజూకి స్విఫ్ట్ కారును లాంచ్ చేసిన. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ మాజీ వార్డు మెంబర్ గాదె శ్రీనివాస్, బొమ్మకల్ వరుణ్ మోటార్స్ యాజ మాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం -కాంగ్రెస్ నేత కూతురి రేణుక



**జమ్మికుంట, నవంబర్ 18 (నినాదం న్యూస్) :**
ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి పిల్లలకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ అన్నారు. సోమవారం ఇల్లంతకుంట మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో గల కేజీబీవీ పాఠశాలను ఆమె సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ, మీ సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మీరు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకొని మంచి భవిష్యత్తును ఏర్పరచుకోవాలని వారికి సూచించారు. మంత్రిం పొన్న ప్రభాకర్ ద్వారా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని ఆమె తెలిపారు.

## ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్

**వెల్గటూర్,నవంబర్18(నినాదం న్యూస్):**
ఎలాంటి రక్షణ కంచే లేని,తక్కువ ఎత్తులో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వల్ల రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని పాశిగామ గ్రామం నుండి కోటిలింగాల ఆలయానికి వెళ్లే దారిలో ఆలయం నుండి సుమారు 1.5 కిలో మీటర్ల దూరంలోని మూల మలుపు వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రమాధకరంగా ఉంది.ఎత్తులో బిగించాల్సిన ట్రాన్స్ ఫార్మర్ నేల పై నుండి గజం ఎత్తులో ఎలాంటి రక్షణ కంచె లేకుండా ఏర్పాటు చేయడంతో నిత్యం పొలం పనుల నిమిత్తం ట్రాక్టర్లు,వరి కోత మిషన్ లు, రైతులు రాకపోకలు సాగిస్తుంటారు.ఏదైనా అనుకొని ప్రమాదం జరిగితే బాద్యులెవరని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ట్రాన్స్ ఫార్మర్ కు రక్షణ కంచె ఏర్పాటు చేయాలన్నారు.

# చిటికెడు వాడితే చాలు..

లవంగాలు, సాజీరా, యాలకులు, దాల్చిన చెక్క, జాజికాయ, జాపత్రి ఇలాంటి సుగంధ ద్రవ్యాలు లేని భారతీయ వంటిల్లు ఉండదనే చెప్పాలి. ఇలాంటి మసాలా దినులెన్నో మన భారతీయులు పురాతన కాలం నుంచి పలు వంటకాల్లో ఉపయోగిస్తున్నారు.వాటిలో ఒకటై జాజికాయలతో వంటలకు చక్కని రుచి, సువాసన వస్తాయి. అయితే జాజికాయల వల్ల మనకు అనేక ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయని మీకు తెలుసా..?అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.





జీర్ణ సంబంధిత సమస్యలతో బాధపడేవారికి జాజికాయ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇందులోని ఫైబర్ కంటెంట్ ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం నుంచి ఉపశమనం కల్పిస్తుంది. మెదడు ఆరోగ్యాన్ని రక్షించేందుకు జాజికాయ ఉపయోగపడుతుంది. ఇందులోని యాంటీ యాక్సిడెంట్స్ ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి మెదడు కణాలను రక్షించడంలో సహాయపడతాయి.

కండరాల నొప్పిని దూరం చేయడంలో కూడా జాజికాయ కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఆర్థరైటిస్‌తో పాటు నొప్పిని దూరం చేస్తుంది.

నిద్రలేమి సమస్యలతో బాధపడేవారికి కూడా జాజికాయ బాగా పనిచేస్తుంది. ఇందులోని మెగ్నీషియం, మిరిస్టిసిన్ వంటి సమ్మేళనాలు ఒత్తిడిని దూరం చేయడంలో సహాయపడుతుంది. ఇందులోని మెగ్నీషియం, మిరిస్టిసిన్ వంటి సమ్మేళనాలు ఒత్తిడిని దూరం చేయడంలో సహాయపడుతుంది. నోటి దుర్వాసన సమస్యకు కూడా జాజికాయ బెస్ట్ ఆప్షన్‌గా చెప్పొచ్చు. ఇందులోని యాంటీమైక్రోబయల్ లక్షణాలు నోటి దుర్వాసనను తరిమి కొట్టడంలో ఉపయోగడుతుంది. గుండె సంబంధిత సమస్యలను దూరం చేయడంలో జాజికాయ ఉపయోగపడుతుంది.

జాజికాయ పొడి శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలును తగ్గిస్తాయి. రక్తనాళాల్లో పేరుకుపోయిన కొవ్వును కరిగిస్తుంది. కిడ్నీ ఆరోగ్యానికి జాజికాయ బెస్ట్ ఆప్షన్‌గా పనిచేస్తుంది. జాజికాయ పొడిని తీసుకోవడం వల్ల లివర్, కిడ్నీల్లో పేరుకుపోయే వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. జాజికాయ నూనె నొప్పులకు బాగా పనిచేస్తుంది. కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి

## బాలింతలకు ఇచ్చే ఆహారంలో ఈ పదార్థం తప్పక చేర్చండి..

డెలీవరి తరువాత మహిళలకు మంచి పౌషికాహారం అందించాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. తాజా ఆకుకూరలు, పండ్లు, గుడ్లు,పాలు,చేపలు వంటివి తప్పనిసరిగా అందించాలని సూచిస్తున్నారు. అయితే, బాలింతలకు పెట్టే ఆహారంలో బంక లడ్డూలను కూడా చేర్చుకోవటం వల్ల మరింత ప్రయోజనం అంటున్నారు నిపుణులు. ఈ లడ్డూల తయారీకి ప్రత్యేకించి బంక దీనినే గోండ్ కటిరా, గోంద్ కతీరా అని పిలుస్తారు.. ఇది లడ్డూలకు ప్రత్యేక రుచిని అందిస్తుంది. డెలివరీ తర్వాత బాలింతలకు ఎంతో బలవర్ధకం అంటున్నారు. ప్రతి రోజూ ఉదయాన్నే ఇలాంటి లడ్డూలను తినిపిస్తుంటారు చాలా మంది పెద్దలు.



గోండ్ కటిరా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో ప్రోటీన్, కాల్షియం, డైటరీ ఫైబర్, మెగ్నీషియం వంటి అనేక మినరల్స్‌తో పాటు విటమిన్లు కూడా ఉంటాయి. గోండ్ కటిరా తీసుకోవడం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇందులో ఉండే డైటరీ ఫైబర్ గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇందులో ఉండే, ప్రొటీన్ మీ కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో మేలు చేస్తుంది. కణజాలాలను రిపేర్ చేయడంలో సహాయపడుతుంది. ఇది శరీరానికి శక్తిని అందిస్తుంది. రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడంలో, అంటువ్యాధులకు వ్యతిరేకంగా పోరాడటంలో సహాయపడతాయి.

వేసవిలో అరికాళ్లు, కాళ్ల మంట సమస్య ఉన్నవారు గోందు కటిరను తీసుకోవడం వల్ల మేలు జరుగుతుంది. గోండ్ కటిరా తినడం వలన చర్మం, జుట్టుకు కూడా మేలు చేస్తుంది. ఇది ముఖం పై మొటిమలను పోగొట్టడంలో, జుట్టు సమస్యలకు చికిత్స చేయడంలో ప్రయోజనకరంగా ఉంటుంది. గోండ్ కటీరా చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచడానికి చర్మం పొడిబారడం, దురదను తగ్గించడంలో సహాయపడుతుంది. గోండ్ కటిరా కూడా చాలా వరకు ఒత్తిడిని తగ్గించడంలో ప్రయోజనకరంగా పనిచేస్తుంది. శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది

# ఆరోగ్యానికి దివ్యౌషధం 'జామ'....

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం)**

ఒకప్పుడు పల్లెల్లో ప్రతి ఇంటిలో జామ చెట్లు ఉండేది. ఎవరింటికి వెళ్లినా జామ కాయ తెంపి తినేవాళ్లం...కానీ మారిన పరిస్థితులు. కాలానికి అనుగుణంగా జామ పండ్లను కిలోల చొప్పున కొని తినే రోజులు వచ్చాయి. ఆరోగ్యానికి దివ్య ఔషధమని తెలియకపోయినా ప్రతి రోజు జామ పండ్లను తినేవాళ్లం. ప్రకృతిలో సహజంగా లభించే జామ పండ్లు ఆరోగ్యానికి దివ్య ఔషధంగా చెప్పచ్చు....ప్రాణాంతక వ్యాధులైన క్యాన్సర్, మధుమేహం, గుండె రోగాల బారిన పడకుండా కాపాడుతుంది. ఒంటి నొప్పులు తగ్గించి, ఆకలి కల్పించడంలో ఉపయోగపడుతుందని వైద్యులు సూచిస్తున్నారు. వ్యాధినిరోధక శక్తిని పెంచడంతో పాటు శక్తివంతమైన యాంటి ఆక్షిడెంట్ గా ఉపయోగపడుతుంది. జామ ఆకులను నమలడం వల్ల పంటి నొప్పులు తగ్గడం.. ఆకలి కూడా పెరుగుతుంది.

- **పోషకాలు..ఔషద గుణాలు అధికం**
- **నోటి దుర్వాసన.. .వ్యాధులు దూరం**
- **శీతాకాల సీజన్‌లో దండిగా లభ్యం**
- **నిరుపేద పేద కుటుంబాలకు ఉపాధి**

**జామలో ఔషధ గుణాలు పుష్కలం..**

పోషక విలువలున్న జామపండ్లను మేలైన ఫలాలుగా' పేర్కొనవచ్చు. మధుమేహ వ్యాధి ఉన్నవారికి ఇది మంచి ఆహారం. వీటిలో విటమిన్ 'ఏ' 'సి' నిల్వలు అధికం. మినరల్స్, పొటాషియం, మెగ్నీషియం నిల్వలు అధిక మొత్తాలలో ఉండి సాధారణంగా అవసరమైన పోషకాలు తక్కువ కేలరీలలో ఉంటాయి. నాటు వైద్యంలో 1950 నుంచి జామ ఆకులు వాటిలోని విభాగాలు, ఔషధ లక్షణాలు పరిశోధనలలో అంశంగా ఉన్నాయి. జామ ఆకులు, బెరడు నుంచి తయారు చేసిన పదార్థాలు కేన్సర్, బాక్టీరియా ద్వారా వచ్చే అంటు వ్యాధులు, వాపులు, నొప్పి నివారణలో వైద్యంగా వాడుతున్నారు. ఈ ఆకుల నుంచి తయారు చేసిన నూనెలు కేర్సర్‌లు విరుద్ధంగా పనిచేస్తున్నాయి. ఆకులను నాటు వైద్యంగా డయేరియాకి మందుగా ఉపయోగిస్తారు. బెరడు ఏంటీ మైక్రోబియల్, ఏస్ట్రింజంట్ లక్షణాన్ని కలిగి ఉంటుంది. జామ కాయలోనే పీచు పదార్థం ఎక్కువగా ఉండటంతో ఇది షుగర్ వ్యాధికి చక్కటి ఔషధంగా చెప్పచ్చు.

**జీర్ణ శక్తిని పెంచుతుంది...**

జామకాయ జీర్ణ శక్తిని పెంచి ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. ఎన్నో పోషక విలువలు ఉన్న జామకాయలు దివ్య ఔషధం లాంటిది. ఆహారం తీసుకున్నాక జామకాయ పండ్లు తింటే తొందరగా జీర్ణం అవుతుంది. గ్యాస్ట్రిక్ సమస్యలు జలుబు దూరమవుతాయి. గుండె బలహీనత, కామెర్లు, హైపటైటిస్, జీర్ణాశయ అల్సర్లు, మూత్రంలో మంట అనేక సమస్యలను తొలగించి శక్తి చేకూర్చేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

**దంత సంరక్షణకు....**

రోజుకో దోర జామకాయ తింటే క్యాన్సర్‌ను అరికట్టవచ్చు. పచ్చి కాయ తింటే చిగుళ్లు దంతాలు గట్టిపడతాయి. విటమిన్ 'సి' అధికంగా ఉండటంతో చిగుళ్ల నుంచి రక్తం కారడం ఆగిపోతుంది. జామకాయ ముక్కలుగా తరిగిన ముక్కలను కప్పెడు తీసుకుని బాగా ఎండబెట్టి దానికి సైంధవ లవణం వేసి మెత్తగా పొడి చేసి సీసాలో నిల్వ చేసుకుని రోజు పండ్ల పొడిలా వాడితే దంతాలు గట్టిపడి చిగుళ్ల సమస్యలు దూరమవుతాయి.

**మార్కెట్‌లో కొనుక్కునే పరిస్థితి...**



గ్రామీణ ప్రాంతాల్లో జామ చెట్ల పెంపకం తగ్గిపోవడంతో మార్కెట్‌లలో కొను గోలు చేస్తున్నారు.జామ ఆరోగ్యానికి మేలు చేస్తుందని అనేకమంది ప్రతి రోజు ఒక జామకాయ తినడం అలవాటు చేసుకుంటున్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధచూపే ప్రతి ఒక్కరు జామను ఇష్టపడుతున్నారు.

**ఉపాధినిస్తున్న జామ...**

పల్లెల్లో జామ చెట్టు లేని ఇల్లు ఉండేదే కాదు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో జామ చెట్లు పెంచుకుని వాటి పండ్లతో అనేక నిరుపేద కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. తెలంగాణ జిల్లాలోని అనేక మండలాల్లోని గ్రామాల నుంచి చాలా వేలాదిమంది జామ పండ్లను తీసుకుని పట్టణ ప్రాంతాలకు వెళ్లి అమ్ముకుంటు ఉపాధి పొందుతున్నారు.



**పోషక విలువలు: (100 గ్రాములకు)..**

నీరు: 81.7గ్రా:
కొవ్వు:0.3గ్రా.
ప్రోటీన్: 0.9గ్రా
పీచు పదార్థాలు: 5.2గ్రా.
సి విటమిన్: 212 మి.గ్రా.
పాస్ఫరస్: 28 మి.గ్రా
సోడియం: 5.5 మి.గ్రా
పొటాసియం: 91 మి.గ్రా.
కాల్షియం: 10 మి.గ్రా
ఇనుము 0.27 మి.గ్రా.
శక్తి: 51 కిలో కాలరీలు.

**మలబద్ధకం నివారణ..**

బాగా పండిన జామ పండ్లు కొద్దిగా మిరియాల పొడి చేర్చి నిమ్మరసం చిలకరించి తింటే మల బద్ధకం సమస్య దూరమవుతుంది. అతిసారం, జిగట విరేచనాలు, ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ గర్భిణుల్లో వాడుతున్నప్పుడు దోర జామ ఆకు కషాయం కానీ మజ్జిగలో కలుపుకుని తాగితే ఫలితం ఉంటుంది.

**జలుబు నుంచి ఉపశమనం..**

విటమిన్ 'సి' అధిక మొత్తంలో ఉండటంతో వైరస్ కారణంగా ప్రాప్తించిన జలుబు నివారణకు జామ బాగా పని చేస్తుంది. కానీ జామలో ఉండే సహజమైన కప ప్రకోపకర అంశాలతో కొంత మందికి జలుబు తగ్గాల్సిందే పోయి పెరిగే అవకాశం ఉంటుంది. ఈ సమస్యను అధిగమించేందుకు జామ కొద్దిగా నిప్పుల మీద వేడి చేసి సైంధవ లవణం మిరియాల పొడిని కలిపి తీసుకుంటే బాగుంటుంది.

### పోషకాలు పుష్కలం..



జామపండులో పోషకాలు పుష్కలం. ఇవి పల్లెల్లో విరివిగా లభిస్తాయి. జామపండుతో ఆరోగ్యపరంగా అనేక లాభాలు. జీర్ణశక్తి మెరుగుపడుతుంది. షుగర్ వ్యాధిగ్రస్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. దంతాల రక్షణ, తలనొప్పి, మలబద్ధకం నుంచి ఉపశమనం పొందవచ్చు. సీజనల్గా దొరికే ఈ పండును ప్రతి ఒక్కరూ తినవచ్చు.

**-డాక్టర్ శ్రీకాంత్ నాయక్**
**ఎంఎస్ జనరల్ సర్జన్ జయశంకర్ భూపాలపల్లి**

**తలనొప్పి మైగ్రెయిన్ నివారణ....**

దోరజామను సానరాయి మీద గంధం చేసి వాటి మీద రాస్తే తలనొప్పి తగ్గుతుంది. మైగ్రెయిన్ తో బాధపడే వారు దీనిని సూర్యోదయానికి ముందే ప్రయోగిస్తే బాధ నుంచి ఉపశమనం ఉంటుంది. జామపండ్లను చిన్న ముక్కలుగా తరిగి రెండు మూడు గంటల పాటు నానేసి ఆ నీళ్లు దాహం తీరే వరకు తాగితే అధిక దప్పిక నుంచి ఉపశమనం లభిస్తుంది.

# క్షణాల్లోనే లక్షల కోట్లు హాం ఫట్

నినాదం మార్కెట్

దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాలతో మొదలయ్యాయి. ఈ క్రమంలో ప్రధాన బెంచ్‌మార్క్ సూచీలు మొత్తం దిగువకు పయనిస్తున్నాయి. ప్రారంభ ట్రేడింగ్‌లో అన్ని సూచీలు గ్రీన్‌లో ప్రారంభమయ్యాయి. కానీ ఆ తర్వాత సెన్సెక్స్, నిఫ్టీ ఎరుపులోకి జారుకున్నాయి. దీంతో మిగతా సూచీలు కూడా రెడ్‌లోకి మారాయి.

ఈ నేపథ్యంలో ఉదయం 9.53 నిమిషాల నాటికి సెన్సెక్స్ 421 పాయింట్ల నష్టంతో 77,159 స్థాయిలో ఉండగా, నిఫ్టీ 137 పాయింట్లుతగ్గి 23,396 పరిధిలో ఉంది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 68 పాయింట్లు లాభపడి 50,249 స్థాయిలో ఉండగా, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 152 పాయింట్లు నష్టపోయింది. దీంతో మదుపర్లు కొన్ని నిమిషాల్లోనే లక్షల కోట్లలను నష్టపోయారు.

ప్రధానంగా ఈ స్టాక్స్

ప్రారంభ ట్రేడింగ్‌లో మెటల్, ఆటో రంగ షేర్లు మంచి వృద్ధిని నమోదు చేశాయి. హిందాల్కో 4% కంటే ఎక్కువ పెరిగింది. హీరో మోటోకార్ప్, ఎన్‌టీపీసీ, కోల్ ఇండియా, బీఈఎల్ అత్యధిక వృద్ధిని నమోదు చేశాయి. డాక్టర్



రెడ్డీస్, ఇన్ఫోసిస్, బ్రిటానియా, గ్రాసిమ్, విప్రోలు అత్యధికంగా క్షీణించాయి దేశీయ స్టాక్ మార్కెట్లు చాలా కాలం తర్వాత క్షీణించాయి. దాదాపు ఒకటిన్నర నెలలుగా మార్కెట్‌లో విక్రయాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో బెంచ్‌మార్క్ సూచీలైన బీఎస్ఈ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ నిఫ్టీ గరిష్ట స్థాయి నుంచి 9 నుంచి 10 శాతం పడిపోయాయి.

చైనాకు బదులుగా..

గత వారం నిఫ్టీ 200 రోజుల సగటు కంటే దిగువకు పడిపోయింది. ఇక ఈ వారం కూడా నెగిటివ్ ట్రిగ్గర్లతోనే ప్రారంభం అవుతుండటం ఆందోళన కలిగించే అంశమని చెప్పవచ్చు. అయితే గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థ CLSA భారత్‌పై అధిక రేటింగ్‌ను ఇచ్చింది. అమెరికాలో ట్రంప్ విజయం తర్వాత, బ్రోకరేజ్ చైనాకు బదులుగా భారతదేశ మార్కెట్‌ను మొదటి ఎంపికగా పేర్కొంది. ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటే రేట్లు తగ్గించడానికి తొందరపడదని సూచించారు. ఇలాంటి పరిస్థితుల్లో వడ్డీ రేటు తగ్గింపును వాయిదా వేసే అవకాశం ఉండటంతో అమెరికన్ మార్కెట్లు భయపడ్డాయి. గత 2 రోజుల్లో డౌ 500 పాయింట్లు, నాస్‌డాక్ 550 పాయింట్లు పతనమయ్యాయి.

ఈ రంగాల్లో తగ్గింపులు

బంగారం ధరలు మళ్లీ పడిపోగా, క్రూడ్ 71 డాలర్లకు పడిపోయింది. చైనా అణిచివేత కారణంగా LME అల్యూమినియం 5.5% పెరిగింది. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలకు షాక్ ఇస్తూ కేటాయింపు తగ్గించింది. సెక్టార్లలో, IT ఇండెక్స్ టాప్ డ్రాగ్‌గా 1.29 శాతం పడిపోయింది. ఎఫ్ఎంసీజీ, మీడియా, ఫార్మా, పీఎస్‌యూ బ్యాంక్, హెల్త్‌కేర్, ఆయిల్ సూచీలు కూడా కోతలతో ట్రేడవుతున్నాయి. దీనికి విరుద్ధంగా మెటల్, రియాల్టీ సూచీలు వరుసగా 1.66 శాతం, 1.16 శాతం పెరిగాయి. మరోవైపు డౌ ఫ్యూచర్స్ దాదాపు 50 పాయింట్లు పెరుగగా, ఆసియాలో నిక్కీ 200 పాయింట్లు బలహీనపడింది.

# మార్చికల్లా మరో 500 ఎస్బీఐ శాఖల ప్రారంభం..

**కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్..!**




ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) కొత్తగా 500 శాఖలను ప్రారంభిస్తుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. సోమవారం ముంబై ఎస్బీఐ ప్రధాన కార్యాలయం శత వార్షికోత్సవ సభలో ఆమె మాట్లాడుతూ ఈ సంగతి చెప్పారు. 1921లో మూడు ప్రెసిడెన్సీ బ్యాంకులను విలీనం చేసి (ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఐబీఐ) ఏర్పాటు చేశారు. 1955లో ఐబీఐని ఎస్బీఐగా మారుస్తూ పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం చట్టం చేసింది. 1921లో 250 శాఖలు గల బ్యాంకు ఇప్పుడు 22,500 శాఖలకు పెరిగిందన్నారు. 2025 మార్చి నెలాఖరు నాటికి మరో 500 శాఖలతో మొత్తం ఎస్బీఐకి 23 వేల శాఖలు అవుతాయన్నారు.

భారత్‌లో ఆర్థిక అసమానతలు ఉన్నాయని ఎగతాళి చేస్తున్న వేళ అత్యధికంగా ఎస్బీఐ.. 23 వేల శాఖలు కలిగి ఉండటం గ్లోబల్ రికార్డు అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. దేశంలోని బ్యాంకుల డిపాజిట్లలో ఎస్బీఐ 22.4 శాతం వాటా కలిగి ఉందని, 50 కోట్ల పై చిలుకు కస్టమర్లకు సేవలందిస్తున్నదని, ఐదో వంతు రుణాలు మంజూరు చేస్తున్నదని తెలిపారు. ఎస్బీఐ డిజిటల్ పెట్టుబడులు పటిష్టంగా ఉన్నాయని నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రతి రోజూ బ్యాంకు ద్వారా 20 కోట్ల యూపీఐ లావాదేవీలు జరుగుతాయన్నారు. ముంబైలోని ఎస్బీఐ ప్రధాన కార్యాలయం 1924లో ప్రారంభమైందని గుర్తు చేశారు.

# అతిపెద్ద బ్యాంక్ నుంచి కస్టమర్లకు షాక్.. పెరిగిన రేట్లు

దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI) తన ఖాతాదారులకు షాక్ ఇచ్చిందని చెప్పవచ్చు. ఎందుకంటే బ్యాంక్ MCLR (మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్)ని ఇటీవల 0.05% పెంచింది. ఈ కొత్త మార్పు శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఒక సంవత్సరం MCLR ఇప్పుడు 9%కి చేరుకుంది. ఇది దీర్ఘకాలిక గృహ రుణాలు, ఇతర ప్రధాన రుణాలకు ముఖ్యమైనది. ఎస్బీఐ (ఎస్బీఐ హోమ్ లోన్) ఎమ్‌సీఎల్ఆర్‌ని పెంచడం ఇటీవలి కాలంలో ఇది రెండోసారి. బ్యాంక్ ప్రకారం ఈ నిర్ణయానికి కారణం ఖర్చులు, మార్కెట్లో పోటీ పెరగడమేనని పేర్కొన్నారు.

మార్పుల వల్ల..

MCLR పెరుగుదల వల్ల ఇప్పుడు SBI లోన్స్ తీసుకున్న కస్టమర్లు మరింత వడ్డీని చెల్లించవలసి ఉంటుంది. వారి రుణాలు MCLR ఆధారిత వడ్డీ రేట్లపై నిర్ణయించబడతాయి. SBI మొత్తం రుణ పుస్తకంలో 42% MCLRకి సంబంధించినదని బ్యాంక్ ఛైర్మన్ CS శెట్టి తెలిపారు. రుణాలు రెపో రేటు వంటి బాహ్య బెంచ్‌మార్క్ రేట్లతో అనుసంధానించబడి ఉన్నాయన్నారు. MCLRలో మార్పు వల్ల నేరుగా ఇల్లు, కారు, వ్యక్తిగత రుణాలు వంటి సేవలను ఉపయోగిస్తున్న వినియోగదారులపై ప్రభావం పడుతుంది.

ఏ కాలానికి ఎంత పెరుగుదల?

SBI (SBI హోమ్ లోన్) మూడు నెలలు, ఆరు నెలలు, సంవత్సరం MCLR 0.05% పెంచింది. అయితే ఓవర్‌నైట్, ఒక నెల, రెండు సంవత్సరాలు, 3 సంవత్సరాల పదవీకాలానికి MCLR రేట్లలో ఎటువంటి మార్పు చేయలేదు.

కొత్త - పాత వడ్డీ రేట్లు
ముందు వడ్డీరేటు (%)-ఇప్పుడు వడ్డీ రేటు (%)
ఒక నెల 8.20 - 8.20



మూడు నెలలు 8.50 - 8.55
ఆరు నెలలు 8.85 - 8.90
ఒక సంవత్సరం 8.95 - 9.0
రెండు సంవత్సరాలు 9.05 - 9.05
మూడు సంవత్సరం 9.10 - 9.10

MCLR ప్రాముఖ్యత ఏంటి?

MCLR అనేది బ్యాంకులు తమ ఖాతాదారులకు రుణాలు ఇచ్చే కనీస వడ్డీ రేటు. రుణ వడ్డీ (SBI హోమ్ లోన్) రేట్లను పారదర్శక పద్ధతిలో నిర్ణయించడానికి వీలుగా RBI ఏప్రిల్ 2016లో ఈ విధానాన్ని అమలు చేసింది. బ్యాంకుల నిధుల ఖర్చులు, నగదు నిర్వహణ, ఇతర ఖర్చుల ఆధారంగా MCLR నిర్ణయించబడుతుంది. ఈ విధానంలో RBI నుంచి ప్రత్యేక అనుమతి లేని పక్షంలో బ్యాంకులు కస్టమర్‌కు స్థిర రేటు కంటే తక్కువ వడ్డీ రేటుకు రుణం ఇవ్వలేవు. ఈ వ్యవస్థ ప్రధాన లక్ష్యం RBI చేసిన వడ్డీ రేటు తగ్గింపుల ప్రయోజనాన్ని వినియోగదారులకు అందించడం.

**కస్టమర్ల జేబులపై ప్రభావం**

MCLRలో పెరుగుదల ఆధారంగా రుణాలు పొందిన వినియోగదారుల EMIలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. అయితే రెపో రేటు వంటి బాహ్య బెంచ్‌మార్క్ రేట్లపై ఆధారపడి రుణాలు పొందిన కస్టమర్‌లపై వెంటనే ప్రభావం చూపకపోవచ్చు. ఉదాహరణకు మీరు గృహ రుణం తీసుకుంటూ MCLR 9% అయినట్లయితే, మీ నెలవారీ వాయిదా పెరగవచ్చు. అయితే ఈ మార్పు లోన్ కాలవ్యవధి, అసలు మొత్తంపై కూడా ఆధారపడి ఉంటుంది

# సీసీ కెమెరాలతోనే నేరాల నియంత్రణ సాధ్యం

- డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి






**కాటారం నవంబర్ 18 నినాదం న్యూస్ :**
నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలక పాత్ర అని కాటారం డి.ఎస్.పి గడ్డం రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం కాటారం సిఐ నాగార్జున రావు, ఎస్సై మ్యాక అభినవ్ కలిసి సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటులో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ముందుకు రావాలని, తద్వారా మీయొక్క గ్రామాల్లో వాడల్లో కాలనీల్లో నేరాల నియంత్రంతో పాటు అసాంఘీక కార్యక్రమాలు జరగకుండా ఉంటుందని అన్నారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న సీసీ కెమెరాల కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డిఎస్పీ పిలుపునిచ్చారు. అదేవిధంగా సీసీ కెమెరాల కోసం వివిధ కమిటీల నుండి రూ. 10లక్షల 11వేల 648 విధులు సమకూరినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్లో త్వరలో సీసీ కెమెరా కంట్రోల్ రూలను ఏర్పాటు చేయడం" జరుగుతుందని అన్నారు. కమిటీ వారితో బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసించి అమౌంట్ సంబంధిత సీసీటీని కెమెరాల టెక్నీషియన్ కమిటీ ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. మిగతా యూనియన్స్ వారితో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కిరాణ వర్తక సంఘం నుండి రూ.2,01,116/-, మెడికల్ అసోసియేషన్ నుండి రూ.2,00,016/-, ఫెర్టిలైజర్ అసోసియేషన్ నుండి రూ. 1,00,000/-. బ్రిక్స్ అసోసియేషన్ నుండి రూ.33,000/- బట్టల వర్తక సంఘం నుండి రూ.50,000/-, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య రూ. 25,000/- కాటారం మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్ రూ.21,000/- కామిడి శ్రీనివాస రెడ్డి, వెంకటరెడ్డి రూ.30,000/- , ఆర్ఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నుండి రూ.50,000/- గృహ నిర్మాణ మెటీరియల్ యూనియన్ నుండి 30,000/-, కాటారం మాజీ ఎంపిటీసీ తోట జనార్ధన్ రూ. 21,500/-, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టే శ్రీహరి %ం% రూ. 10,000/- ఎలక్ట్రానిక్స్ నుండి రూ.51,000/- బైక్ షోరూమ్స్ నుండి రూ. 25,000/-, జాన్ డీర్ రూమ్ నుండి రూ.15,000/-, బజాజ్ పోరూల ప్రశాంత్ రెడ్డి రూ. 10,116/- (ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ నుండి రూ. 50,000/-, కాంగ్రెస్ నాయకులు కొట్టే ప్రభాకర్ రూ.10,000/-, కంగన్ హాల్ అసోసియేషన్ నుండి రూ.33,000/-, కాటారం ఆదర్శనగర్ కాలనీ నుండి రూ. 21,000/-, పి ఎస్ సి డైరెక్టర్ చీమల సత్యం రూ. 5,000/-లు సేకరించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటు కోసం సహకరించిన వారికి పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయా కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి



**8 ఇంక్లైన్ కాలనీ, నవంబర్ 17 (నినాదం న్యూస్):**
రామగుండం నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అభివృద్ధి ని ఓర్వలేక నాయకులు చేస్తున్న ఆరోపణలు మానుకోవాలని 8వ కాలనీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండేటి రాజేష్, జిల్లా ఉపాధ్యక్షుడు మారెల్లి రాజిరెడ్డి, కార్పొరేటర్లు శంకర్ నాయక్, సాగంటి శంకర్ లు హెచ్చరించారు. నాయకుల ఉనికి కోసమే చౌకబారు ఆరోపణలు చేస్తున్నారన్నారు,గతంలో ఈ ప్రాంత ప్రజలు ఐదు సంవత్సరాలు అవకాశం ఇస్తే ఈ ప్రాంతాన్ని చీకటిమయం చేసి ప్రజలను ఉద్యోగాల పేరిట మోసం చేశారన్నారు, ప్రతిపక్షం లో ఉన్న కాంగ్రెస్ నాయకులు ప్రజల పక్షాన పోరాటం చేస్తే అక్రమంగా అరెస్టులు చేసింది గత పాలకులైన మీరేనని తెలిపారు,ప్రజల ఆశీర్వాదం తో ఎమ్మెల్యేగా గెలిచి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న రాజ్ ఠాకూర్ గురించి మాట్లాడే తీరు మార్చుకోవాలని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో మార్క రాజు,చక్రపాణి,తిరుపతి రెడ్డి,హరిహర, ఆకుల రాజిరెడ్డి,సారయ్య నాయక్,కేశవులు,కుమార్ శ్రీనివాస్ లు ఉన్నారు.

## అయ్యప్ప ఆలయంలో నిత్య అన్న ప్రసాద కార్యక్రమం ప్రారంభం



**సుల్తానాబాద్, నవంబర్ 18 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండల కేంద్రం లోని నీరుకుల్ల రో డ్డు లో గల అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్య అన్నప్రసాద (భిక్ష)కార్యక్రమాన్ని ప్రారంభించారు. సోమవారం అన్నప్రసాద కార్యక్రమాన్ని మాజీ జె డ్పిటిసి అయిల రమేష్ రాధా దంపతులు, వారి కుమారుడు గోకుల్ లు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో అధ్యక్షులు బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మాటేటి శ్రీనివాస్, కోశాధికారి అల్లం సత్యనారా యణ ముఖ్య సలహాదారులు మిట్టపల్లి ముర ళీధర్ గురుస్వామి,ఉపాధ్యక్షులు టి.కే.ప్రభాకర్, నాగుల కుమారస్వామి,ఆరేపల్లి రత్నం కమిటీ బా ధ్యులు లెక్కల గంగాధర్, సముద్రాల విష్ణు, దు గ్యాల సంతోష్ రావు, టి.కే. తిరుపతి, చేపూరి ర వీందర్, గరిగే శ్రీనివాస్, నల్లవెల్లి సతీష్,డాక్టర్ రా మిడి శ్రీనివాస్,పిడుగు పోచాలు, ఎల్లే శాంతయ్య, టి.కే.రాజు, వేగోళం శంకర్ గౌడ్, కొయ్యడ చిరం జీవి,చిన్నాల రమేష్, ఆరెపల్లి ప్రవీణ్, రామిడి రవీందర్, తాండ్ర శ్రీధర్, బండారి సూర్యం, వెంక టేష్, గెల్లు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సేవల కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు

**మంథని టౌన్ నవంబర్ 18 (నినాదం న్యూస్ )**



మంథని మున్సిపల్ పరిధిలో ప్రజలకు సేవలు అందించడానికి టోల్ ఫ్రీ 8500766261నెంబర్ను ఏర్పాటు చేసినట్లు సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు. మంథని పట్టణంలోని పారిశుద్ధ్యం పనులు, వాటర్ సప్లై, స్ట్రీట్ లైట్స్ వంటి సమస్యల గురించి టోల్ ఫ్రీ నెంబర్ కి వాట్సప్ చేయాలని తెలిపారు. అలాంటి మీసమస్యలను పరిష్కరించేందుకు మా సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ సేవలను ప్రజలువినియోగించుకోవాలన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత



**మంథని నవంబర్ 18 (నినాదం న్యూస్):**
పెద్దపెల్లి జిల్లా మంథని పోలీస్ స్టేషన్ పరిధిలోని సుందిళ్ల బ్యారేజ్ గుండా పిడియస్ రైస్ అక్రమ రవాణా చేస్తున్నారనే సమాచారం మేరకు పెద్దపల్లి టాస్క్ ఫోర్స్ సిఐ రమేష్ బాబ, ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ సిబ్బంది సుందిళ్ల బ్యారేజ్ వద్ద బొలెరో వాహనం నెంబర్ %ూ 19 ాూ% 5137 ను ఆపి తనిఖీ చేయగా 28 క్వింటల్ల పిడిఎస్ బియ్యం పోలీసులు పట్టుకున్నారు వెంటనే నిందితుడు గెల్ల కుమార్ , గెల్ల మల్లయ్య అదుపులోకి తీసుకోగా పిడిఎస్ బియ్యం అమ్మిన వ్యక్తి మంథని పట్టణానికి చెందిన సందీప్ పరారీ లో ఉన్నాడు. బొలెరో వాహనం నిందితులను మంథని పోలీస్ స్టేషన్లో అప్పగించారు.

## బాలోత్సవ్‌లో రాణించిన కోదాడ తేజ విద్యార్థులు



**కోదాడ, నవంబర్ 18 (నినాదం న్యూస్):**
నవంబర్ 15 నుంచి 17 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుం టూరు జిల్లా లోని నంబురూ వద్ద గల వాసిరెడ్డి వెంకటాద్రి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ తెలుగు బాలల పం డుగ 2024 పేరున బాలోత్సవ్ జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 10,000 మందికి పైగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక పోటీల్లో పాల్గొన్నారు. కోదాడ తేజ విద్యాలయ విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని నాలుగు బహుమతులు పొందారు. మూకాభినయం విభాగంలో రేవంత్ రెడ్డి ద్వితీయ స్థానం, వినయ్ తేజ ప్రోత్సాహక బహుమతి , ఏకపాత్రాభినయం లో వాసుదేవ రెడ్డి ద్వితీయ స్థానం, శ్రీ హర్ష డిజిటల్ చిత్రలేఖనం ద్వితీయ స్థానం సాధించారు. విజేతలకు కొండపల్లి బొమ్మలను, పంచతంత్ర పుస్తకాలను ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతిగా పొందారు.

# దేశవ్యాప్త నిరసనను జయప్రదం చేయండి

**పెద్దపల్లి,నవంబర్ 18(నినాదం న్యూస్):**
కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 26 న దేశవ్యాప్త నిరసన కరపత్రాలను సోమవారం ఆవిష్కరించారు. అనంతరం పెద్దపల్లి శాంతినగర్ లోని సిఐటియు కార్యాలయంలో ఎరవెల్లి ముత్యంరావు అధ్యక్షతన సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలకు ప్రతిఘటనగా నవంబర్ 26న దేశవ్యాప్త నిరసన ప్రదర్శనలు, ధర్నాలు నిర్వహించాలని జాయింట్ ఫ్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ మరియు సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లాలో నవంబర్ 26న అన్ని పట్టణ,మండల కేంద్రాల్లో కార్మికులు,రైతులు, వ్యవసాయ కూలీలను సమీకరించి పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు, ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం 3వ సారి అధికారంలోకి వచ్చిన అనంతరం కార్మిక హక్కులను కాలరాస్తున్నదని,రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా వ్యవసాయాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పే నిర్ణయాలు చేస్తుందని,వ్యవసాయ కూలీలకు కనీస వేతనం అమలు చేయడం లేదని, గత బడ్జెట్లో పన్నుల విధానంలో తెచ్చిన మార్పుల మూలంగా నిత్యవసర సరుకుల, వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని ఆరోపించారు. విద్య, వైద్యం సామాన్యులకు అందకుండా పోయిందని, నిరుద్యోగం తీవ్రతరం అవుతుందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు చేయడం మూలంగా ఉపాధి తగ్గి,రిజర్వేషన్లు




ఎగిరిపోతున్నాయని,సామాజిక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలన్నింటికీ మూలమైన కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్పోరేట్,మతోన్మాద అనుకూల విధానాలు మార్చుకోవాలని డిమాండ్ చేశారు. నవంబర్ 26న దేశవ్యాప్త నిరసనకు జిల్లాలోని కార్మికులు, రైతులు,వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్,టియుసిఐ జిల్లా అధ్యక్షులు తోకల రమేష్, ఐ.ఎఫ్.టి.యు,జిల్లా ప్రధాన కార్యదర్శి బి,అశోక్, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి భీమన్న,నాయకులు సిపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 18(నినాదం న్యూస్) :**
విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని మండల విద్యాధికారి జి. హనుమంతు అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ సిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండలంలోని కౌటాల, తలోడి, కేజీబీవీ పాఠశాలలను ఆయన సోమవారం సందర్శించారు. కౌటాల మండల కేంద్రంలో జెడ్పీఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఆయన ఎంపీడీవో ప్రసాద్ తో కలిసి పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని వారు సూచించారు. మధ్యాహ్న భోజనం సక్రమంగా నిర్వహించకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి ఏజెన్సీ మారుస్తామని వారు హెచ్చరించారు. మండలంలోని ప్రాథమిక పాఠశాల తలోడిను ప్రార్థన సమయానికంటే ముందే వెళ్లి మండల విద్యాధికారి గావుడే హన్మంతు సందర్శించారు. పిల్లల సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. మధ్యాహ్న భోజన మెనూ పాటించాలని తెలిపారు. మధ్యాహ్న సమయంలో కస్తూరిబా ఉన్నత పాఠశాలను సందర్శించారు. పిల్లల సామర్థ్యాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డిసెంబర్ 4న జరగబోయే ఎన్ ఏ ఎస్ టెస్ట్ కు పిల్లలను సన్నద్ధం చేయాలని తెలియజేశారు. పిల్లలకు నాణ్యమైన



భోజనం అందించాలని, మరుగుదొడ్లు, పాఠశాల పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని, మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం అందించాలని కేజీబీవీ ఎస్ వో పవిత్రకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబానికి అండగా ఉంటాం

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 18(నినాదం న్యూస్):-**
అసిఫాబాద్ జర్నలిస్ట్ సురేష్ కుటుంబానికి అండగా ఉంటామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టీయూడబ్ల్యూజే ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ అన్నారు. ఇటీవల మృతి చెందిన జర్నలిస్టు వడ్లూరి సురేష్ కుటుంబానికి సోమవారం పట్టణంలోని వైయస్సార్ కాలనీలో ఆయన నివాసంలో రెండు నెలల సరిపడే నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ఐజేయు నాయకులు నగునూరి శేఖర్ సహకారంతో మీడియా అకాడమీ ద్వారా అన్ని రకాల వచ్చే బెనిఫిట్స్ ఆయన కుటుంబ సభ్యులకు అందే విధంగా చూస్తామన్నారు. ఎల్లప్పుడూ టీయూడబ్ల్యూజే సంఘం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, టీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి అడపా సతీష్ , సంఘ సభ్యులు హరికృష్ణ , తారు, మేకల



శ్రీనివాస్ , సురేష్ చారి , వారణాసి శ్రీనివాస్ , రాధాకృష్ణ చారి, ఎమ్మార్పీఎస్ నాయకుడు వడ్లూరి కృష్ణ పాల్గొన్నారు.

# భారీగా గంజాయి స్వాధీనం

- సూర్యాపేట టూ టౌన్ పరిధిలో 18 లక్షలు
- కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 9.40 లక్షల గంజాయి స్వాధీనం
- నిందితులపై నార్కోటిక్ డ్రగ్స్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు
- కేసు వివరాలను వెల్లడించిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 18 (నినాదం న్యూస్) :**
సూర్యాపేట రెండవ పోలీస్ స్టేషన్ , కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా 28 లక్షల రూపాయల విలువ గల భారీ గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రం లోని ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. సూర్యాపేట పట్టణంలోని ఈనాడు ఆఫీసు వద్ద పోలీసులు రెండు గుర్తు తెలియని వాహనాలను తనిఖీ చేస్తుండగా నిందితులు భయంతో పారిపోతుండగా పట్టుకున్న పోలీసులు తమ దైన శైలిలో విచారించగా గంజాయిని రవాణా చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా కోదాడ రూరల్ చిమిర్యాల గ్రామం వద్ద తనిఖీలు నిర్వహించగా నిందితులు ఖరీదైన కారులో సీటు కింది భాగంలో కారు బంపర్ దూమ్ మధ్యలో ఒక ప్రత్యేకమైన జాలిని ఏర్పాటు చేసి గంజాయి ప్యాకెట్లను సరఫరా చేస్తున్నట్లు వివరించారు.



నిందితుల నుండి 28 లక్షల విలువగల క్వింట 10 కేజీల గంజాయి, మూడు కార్లు, 9 సెల్ ఫోన్ లను సీజ్ చేశామని తెలిపారు. పట్టుబడ్డ ఏడుగురు నిందితులపై నార్కోటిక్స్ డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ ఆక్ట్ కింద కేసులు నమోదు చేశామని అన్నారు. విలాసాలకు అలవాటు పడి ఈజీ మనీ సంపాదించాలన్న లక్ష్యంతో నిందితులు గంజాయి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. కేసును దర్యాప్తు చేయడంలో ప్రతిభ కనబరిచిన డీఎస్పీలు రవి, మట్టయ్య ,సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, కోదాడ రూరల్ సిఐ రజిత రెడ్డి ,సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్ఐలు శ్రీకాంత్, అనిల్ రెడ్డి, గోపికృష్ణ ,నవీన్ ,ఇతర సిబ్బందిని అభినందించి ప్రోత్సాహక నగదును అందజేశారు.

## గ్రూప్-త్రీ పరీక్షలు ప్రశాంతం



**పెద్దపల్లి నవంబర్ 18 నినాదం :**
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్ త్రీ పరీక్షలు ఎలాంటి అవాంతరాలు లేకుండా పారదర్శకంగా జిల్లాలోని 18 సెంటర్లలో ప్రశాంతంగా 17,18 తేదీలలో మూడు సెషన్లుగా నిర్వహించడం జరిగిందని పెద్దపల్లి రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ కె లక్ష్మీ నర్సయ్య తెలిపారు. జిల్లా కలెక్టర్ కె. శ్రీహర్ష మార్గ నిర్దేశానుసారం అదనపు కలెక్టర్ అరుణ శ్రీ.సూచనలు సలహాల తో విజయవంతంగా పరీక్ష నిర్వహిణ జరిగిందని, అడిషనల్ రిజినల్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి పురుషోత్తం,ఎం. ఏ.షుకూర్ మరియు ఇతర అధికారులు పరీక్ష నిర్వహణలో భాగస్వాములు అయ్యారనీ తెలిపారు. గ్రూప్ త్రీ పరీక్ష నిర్వహణ కు సహకరించిన జిల్లా యంత్రాంగానికి, అధికారులకు,పోలీసులకు ఇతర పరీక్ష నిర్వహణ సిబ్బందికి రీజినల్ కోఆర్డినేటర్ డా.కె.లక్ష్మీ నరసయ్య ధన్యవాదాలు తెలిపారు.

## దేశ భక్తి, జానపద గేయాల పోటి



**పెద్దపల్లి,నవంబర్ 18(నినాదం న్యూస్):**
57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో సోమవారం దేశ భక్తి మరియు జానపద గేయాల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పాఠశాల మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తన గానం వినిపించారు ఇంచార్జ్ కార్యదర్శి కె.కరుణ కుమారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో క్లస్టర్ సీఆర్పీ బాలసాని వెంకటేశం, పాఠశాల మరియు కళాశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రంథాలయ సిబ్బంది మహమ్మద్ గఫార్, యూనుస్ ఖాద్రీ,సి. హెచ్.స్వరూప, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**పెద్దపల్లి, నవంబర్ 18(నినాదం న్యూస్):**
పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని లక్ష్మీ నగర్ స్వాతి లాడ్జి గల్లీలో తన ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకుని సూరెడ్డి ప్రసాద్ రెడ్డి (50) వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దపల్లికి చెందిన సూరెడ్డి ప్రసాద్ రెడ్డి గత కొంతకాలంగా హైదరాబాదులో వ్యాపారం చేసుకుంటూ నివసిస్తున్నాడు. కొద్ది రోజుల క్రితం తన సొంత ఇంటికి వచ్చిన ఆయన ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకొని మృతి చెందడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ఘటన స్థలానికి చేరుకున్న పెద్దపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా మృతికి గల కారణాలు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతునికి భార్య రమాదేవి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## ప్రైవేట్ బస్సు నిర్వాహకుల ఆందోళన

**కోదాడ, నవంబర్ 18(నినాదం న్యూస్):**
కోదాడ లో ప్రైవేట్ బస్ ట్రావెల్స్ యజమానులు ఆదివారం రాత్రి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వానికి లక్షల రూపాయలు టాక్స్ చెల్లిస్తూ ప్రైవేటు బస్సుల యాజమానిలు మూడు సంవత్సరాల నుండి కిరాయిలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. కనీసం బస్సులు యొక్క టాక్స్ లు చెల్లించే పరిస్థితి లేదు అని వాపోయారు. ఇది ఇలా ఉంటే కోదాడ నియోజకవర్గంలోని కొన్ని పాఠశాలల బస్సులు వివాహాది శుభకార్యాలకు బస్సులను కిరాయిలకు పంపడం వల్ల ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు యజమానుల జీవన ఉపాధి కోల్పోతున్నారు. ప్రభుత్వం దీనిని గుర్తించి తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# సన్న వడ్లకు రూ.500 బోనస్

- రైతుల ఖాతాల్లో డబ్బులు
- ప్రతి గింజను కొనుగోలు చేస్తాం
- ఎమ్మెల్యే విజయరమణా రావు



**పెద్దపల్లి రూరల్ నవంబర్18, (నినాదం):** మండలంలోని రాంపెల్లి గ్రామంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు సన్న వడ్లు సాగు చేసుకున్న రైతులకు క్వింటాలుకు 500 బోనస్ చెల్లిస్తామని, హామీ ఇచ్చిన ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వానకాల పంటకు రైతులకు క్వింటాలకు 500 బోనస్ రైతుల అకౌంట్ లో డబ్బులు జమ చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు.రైతుల ఖాతాలో బోనస్ పడుతున్న కూడా ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నారనీ ఆరోపించారు. రానున్న యాసంగి సాగుకు అనురాధ కార్తెలో నార్లు పోయాలని,తద్వారా అనుకూల వాతావరణంలో పంట చేతికి వస్తుందని అన్నారు. యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు.రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అలాగే ఎలాంటి వడ్ల కటింగ్ లు లేకుండా ధాన్యం కొనుగోలు చేసే బాధ్యత తనది స్పష్టం చేశారు. సెంటర్లలో వడ్లను కాంట వేసిన అనంతరం రైతులు రసీదులు తీసుకొని వెళ్లవచ్చని పేర్కొన్నారు. రైతులకు ఎక్కడ మోసం జరిగినా సహించేది చేసేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రామిడి నర్సింహా రెడ్డి, సంపత్ రావు, మాజీ సర్పంచ్ కనపర్తి ప్రభాకర్ రావు, గన్నమానేని తిరుపతి రావు, రమేష్, సతీష్ మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీ టీసీలు మరియు అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దు

- నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది
- అల్లిపూర్‌లో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల, నవంబర్ 18(నినాదం న్యూస్):** తెలంగాణలో కాంగ్రెసు ప్రభుత్వం నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని మాజీ మంత్రి, కాంగ్రెసు సీనియర్ నాయకులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో సమగ్ర ఇంటి ఇంటి కుటుంబ సర్వేలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొని ఎన్యుమరేటర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్యుమరేటర్లు నింపుతున్న దరఖాస్తులను జీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు వారి వివరాలు క్లుప్తంగా చెప్పాలని ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని సూచించారు. గడిచిన సంవత్సర కాలంలో ఉచిత బస్ ప్రయాణం తో పాటు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు సబ్సిడీ గ్యాస్ సిలిండర్, రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసి ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. కొంత మందికికొన్ని సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కాలేద న్నారు. తొందరలోనే 2 లక్షల పైన ఉన్న రైతుల0దరికి రుణ మాఫీ అవుతుందని జీవన్ రెడ్డి తెలిపారు.గత ప్రభుత్వం తెలం గాణ రాష్ట్రన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని అందరికీ తెలిసిందే అయిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 18 వేల కోట్ల రుణమాఫీ చేసిందని, ఇంకా 10 వేల కోట్లు వెచ్చించి 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఎమ్మెల్సీ స్పష్టం చేశారు.నిధుల కొరతతో కొన్ని పథకాల అమలులో జాప్యం జరుగుతుందని వాటిని రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే అమలు చేస్తుందని జీవన్ రెడ్డి తెలిపారు.

## ఉపాధి అవకాశాలు కల్పించడానికి పటేల్ యూత్ వెబ్ సైట్ ఏర్పాటు




**కరీంనగర్, నవంబర్ 18 (నినాదం న్యూస్):** తెలంగాణలోని మున్నూరు కాపు యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడా నికి పటేల్ యూత్ ఫోర్స్ వెబ్ సైట్ ఏర్పాటు చేశా మని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్, కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పురమల్ల శ్రీనివాస్, మున్నూరు కాపు జర్నలిస్టు పురం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, పట్టభద్రుడు ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్. రాజ్ కుమార్ అన్నారు. నగరంలోని ప్రెస్ భవన్ లో సోమవారం పటేల్ యూత్ ఫోర్స్ వ్యవస్థాపకులు కొత్త లక్ష్మణ్ పటేల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పటేల్ యూత్ ఫోర్స్ వెబ్ సైట్ నుప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ వెబ్ సైట్ ద్వారా రాష్ట్రం లోని మున్నూరు కాపుల సమస్యలు పరిష్కరిం చడంతోపాటు అందరిని సమన్వయ పరుస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది సభ్యత్వం చేయడమే లక్ష్యమన్నారు. యూత్ ఫర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొదటి రాష్ట్ర మహాసభ కరీంనగ ర్లోని విజయవంతం చేశామని వివరించారు. క్రికెట్ టోర్నమెంట్ అని కూడా పెద్ద ఎత్తున విజయవంతం చేశామ న్నారు.యూత్ ఫోర్సు ద్వారా నిరంతరం సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. చదువులో ప్రతిభ కలిగి ఉండి, ఆర్థికంగా వెనుకబడి ఉన్న మున్నూరు కాపులకు సహాయం చేయడమే ఈ సంస్థ లక్ష్యమన్నారు. మున్నూరు కాపు యువతీ యువకులకు ఎలాంటి సలహాలు సూచనలైన ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరిం చడానికి కృషి చేస్తామన్నారు. అనంతరం పటేల్ యూత్ కు మెంబర్షిప్ కార్డులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కామినేని మధుసూదన్ పటేల్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు వంగ రమేష్, ప్రధాన కార్యదర్శి చందు పటేల్, కార్యదర్శి రాచమల్ల. సుగు ణాకర్ పటేల్, పటేల్ యూత్ ఫోర్స్ రాష్ట్ర ఇంచార్జి సాయి చరణ్ పటేల్, సభ్యులు అభిషేక్ పటేల్, రాము పటేల్ ,గాజుల శ్రీనివాస్ పటేల్,కాంతి పటేల్,బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గిలి శ్రీధర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో ప్రశాంతంగా

# ముగిసిన గ్రూప్-3 పరీక్ష

## ఏర్పాట్లను పర్యవేక్షించిన అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయి



**కరీంనగర్, నవంబర్ 18(నినాదం న్యూస్):** జిల్లాలో 17, 18 తేదీల్లో నిర్వహించిన గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం మూడు సెషన్లుగా నిర్వహించిన పరీక్షలకు అధికా రులు షెడ్యూల్లో పేర్కొన్న సమయానికి అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరు కునీ ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాశారు. అభ్యర్థుల హాల్ టికెట్, గుర్తింపు కార్డు పరిశీలించి.. క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత పరీక్షకు అనుమతించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో సోమవారం కూడా 144 సెక్షన్ విధించారు. అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయి ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తూ పరీక్ష ఏర్పాట్లను పర్యవేక్షిం చారు. జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్ష ప్రశాంతంగా సాగేందుకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో ప్రశ్నా పత్రాలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ నుంచి పోలీసు బందోబస్తు నడుమ పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలను తరలించారు. గ్రూప్-3 పరీక్ష పూర్తయిన తర్వాత వివిధ పరీక్ష కేంద్రాల నుంచి ఆదివారం, సోమవారం వచ్చిన మూడు సెషన్లకు సంబంధించిన మొత్తం జవాబు పత్రాలకు సీల్ వేసిన అధికా రులు వాటిని భారీ బందోబస్తు నడుమ హైదరాబాద్‌కు తరలిం చారు. ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, ఏసిపి విజయ్ కుమార్, గ్రూప్-3 పరీక్ష కోఆర్డినేటర్లు వరలక్ష్మి, సతీష్ కుమార్, సీఐలు కోటేశ్వర్, విజయ్ కుమార్, జాన్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కాళీ చరణ్ తదితరులు పరీక్ష నిర్వహణలో పాల్గొన్నారు.

## ఆకస్మిత తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్

### సుల్తానాబాద్‌లోని గ్రూప్ 3 పరీక్ష కేంద్రాలను, వెంకటేశ్వర జిన్నింగ్ మిల్లును తనిఖీలు



**సుల్తానాబాద్, నవంబర్ 18 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శ్రీవాణి కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని గ్రూప్ 3పరీక్ష కేంద్రాలను,మండలంలోని చిన్న కల్వల గ్రామంలోని వెంకటేశ్వర జిన్నింగ్ మిల్లును పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఆకస్మిత తనిఖీలు నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ జిన్నింగ్ మిల్లులకు వచ్చే పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయకుండా నాణ్య మైన పత్తిని మద్దతు ధరపై కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పత్తి 8 శాతం తేమ ఉంటే క్వింటాళ్ల 7521 రూపాయల మద్దతు ధర వస్తుందని, 8 నుంచి 12 శాతం వర కు పెరిగే ఒక్కో శాతానికి 75 రూపాయల చొప్పున క్విం టాళ్లుకు మద్దతు ధర తగ్గించడం జరుగుతుందని, 12 కంటే ఎక్కువ తేమ శాతం ఉంటే కొనుగో లు చేయ బోమని కలెక్టర్ తెలిపారు.పత్తి రైతులందరూ తమ యొక్క పత్తి తేమ శాతం 8 నుంచి 12 లోపు ఉండే విధంగా చూసుకుని కొనుగోలు కేంద్రా లకు తీసుకొని రావాలని కలెక్టర్ కోరారు. ఈ తని ఖీలలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా మార్కెటింగ్ అధి కారి ప్రవీణ్ రెడ్డి,సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి మనో హ ర్,సిసిఐ సిబ్బంది,సంబంధిత అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

---

## నినాదం సినిమా

## ఆ సీక్వేల్‌కు నేను సూట్ కాదనిపించింది



నయనతార నటించిన 'ముక్తిఅమ్మన్' ఎంతటి విజయం సాధించిందో తెలిసిందే! దర్శకుడిగా ఆర్జే బాలాజీకు మంచి గుర్తింపు దక్కింది. ఇప్పుడీ సినిమాకు సీక్వెల్‌గా 'ముక్తి అమ్మన్ 2' సిద్ధమవుతోన్న విషయం తెలిసిందే. సి.సుందర్ దర్శకుడు. అయితే ఈ సీక్వెల్‌కు ఆర్జే బాలాజీ దూరంగా ఉన్నారు. దీనిపై బాలాజీ స్పందించారు. సీక్వెల్‌పై తనకు ఏమాత్రం ఆసక్తి లేదని అన్నారు. "ముక్తి అమ్మన్' కథ నేనే రాశాను. నయనతారను కథానాయికగా తెరకెక్కించగా మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు సీక్వెల్ తెరకెక్కించడంపై నాకు పెద్దగా ఆసక్తి లేదు. కాకపోతే నయన్ దగ్గర ఒక ఐడియా ఉంది. దానికి నేను సెట్ కాననిపించింది. ఈ క్రమంలోనే ఆమె వేరే దర్శకుడితో వర్క్ చేస్తున్నారు. అంతేకానీ క్రియేటివ్ విషయంలో మా మధ్య ఎలాంటి విభేధాలు లేవు. నన్ను ఈ పరిశ్రమకు పరిచయం చేసింది సుందర్. ఇప్పుడు ఆయన నా సినిమా సీక్వెల్ కోసం వర్క్ చేస్తున్నారు. అందుకు ఆనందంగా ఉంది. ఏం జరిగినా అది అంతా నా మంచికే అనుకుంటున్నా. సూర్య చిత్రానికి దర్శకత్వం వహించే అవకాశం వచ్చింది. ఇది నా అదృష్టం" అని అన్నారు. నయన్-ధనుష్ వివాదంపై స్పందించమని ఓ రిపోర్టర్ కోరగా "ఆ వివాదాన్ని నెటిజన్లు వినోదంగా చూస్తున్నారు. నయనతార చేసిన వ్యాఖ్యలపై ధనుష్ ఏమీ స్పందించలేదు. అలాంటప్పుడు నేను ఎలా కామెంట్ చేస్తాను. అది పూర్తిగా వాళ్ల వ్యక్తిగత విషయం. కాబట్టి వాళ్లనే పరిష్కరించుకోనిద్దాం" అని బదులిచ్చారు.

## షారుఖ్ ఖాన్ తరువాత ఆ రికార్డు అల్లు అర్జున్‌దే



అభిమానుల ఎన్నో రోజుల ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ పుష్పరాజ్ అంటే ఫైర్ అనుకుంటివా.. వైల్డ్‌ఫైర్ అనుకుంటూ అల్లు అర్జున్ ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. అదివారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ ట్రైలర్ సెకండ్స్‌లోనే మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకొని యూట్యూబ్‌లో టాప్ ట్రెండింగ్‌లో కొనసాగుతుంది. అయితే ఈ సినిమా ట్రైలర్ ఈవెంట్‌కు సంబంధించి ఉత్తరాదిలో అరుదైన రికార్డును ఖాతాలో వేసుకున్నాడు అల్లు అర్జున్. ఈ సినిమా ట్రైలర్ వేడుకను బిహార్ రాజధాని పాట్నాలోని గాంధీ మైదాన్‌లో జరిగిన విషయం తెలిసిందే. అయితే ఈ వేడుకతో అరుదైన రికార్డును నమోదు చేశాడు అల్లు అర్జున్. ఇప్పటివరకు



ఉత్తరా దిలో ఏ నటుడికి రాని విధంగా.. ఒక హీరో సినిమా వేడుకకు 2 లక్షల మందికి పైగా హాజరు అయినట్లు తెలుస్తుంది. ఇంతకు ముందు ఈ రికార్డు షారుఖ్ ఖాన్ పేరిటా నమోదు అయ్యింది. షారుఖ్ తర్వాత ఆ రేంజ్ ఉన్న హీరో అల్లు అర్జున్ మాత్రమేనని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మరోవైపు ముంబై పుష్ప 2 ప్రమోషన్స్‌లో భాగంగా షారుఖ్ ఖాన్ చీఫ్ గెస్ట్‌గా హాజరు కాబోతున్నట్లు సమాచారం.

## మహాదేవ్ శాస్త్రీగా మోహన్‌బాబు



టాలీవుడ్ యాక్టర్ మంచు విష్ణు కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం కన్నప్ప. బాలీవుడ్ డైరెక్టర్ ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే సినిమాలోని పలు పాత్రలను పరిచయం చేసిన డైరెక్టర్ తాజాగా మోహన్ బాబులుక్ షేర్ చేశాడు. ఇందులో మహదేవ్ శాస్త్రిగా కనిపించనున్నట్టు తెలియజేస్తూ ప్రీ లుక్ విడుదల చేశారు. ఫుల్ లుక్‌ను నవంబర్ 22న లాంచ్ చేయనున్నట్టు తెలియజేశారు. ఇందులో మోహన్ బాబు పాత్ర చాలా పవర్ ఫుల్‌గా ఉండబోతున్నట్టు ప్రీ లుక్ హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రంలో గ్లోబల్ స్టార్ ప్రభాస్, మోహన్ లాల్, నయనతార, మధుబాల, శరత్‌కుమార్, శివరాజ్‌కుమార్, ఐశ్వర్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే కన్నప్ప నుంచి లాంచ్ చేసిన టీజర్, పోస్టర్లు నెట్టింట చక్కర్లు కొడుతూ.. సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. ఇక కన్నప్ప నుంచి తిన్నడు, ముండడు, చండుడు, మారెమ్మ, పిలక-గిలక పాత్రలకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేయగా.. స్టిల్స్ ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తున్నాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ అక్షయ్‌కుమార్ శివుడిగా కనిపించబోతున్నాడు. మెలోడీ బ్రహ్మ మణిశర్మ, స్టీఫెన్ దేవసి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. మంచు విష్ణు తొలి పాన్ ఇండియా సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

## రెహమాన్‌కు ఇచ్చిన మాట కోసం...



గ్లోబల్‌స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం అయ్యప్ప దీక్షలో ఉన్నారు. సోమవారం కడపలో జరగనున్న 80వ జాతీయ ముషాయిరా గజల్ ఈవెంట్‌కు అతిథిగా హాజరు కావాలంటూ ఆయనకు ఆహ్వానం అందింది. సంబంధిత నిర్వాహకులు రామ్‌చరణ్‌ను కలిసి ఆహ్వానించారు. గత ఏడాది ఇదే ఈవెంట్‌కు సంగీత దర్శకుడు ఎ.ఆర్ రెహమాన్ హాజరయ్యారు. ఆయన సూచనతో నిర్వాహకులు రామ్‌చరణ్‌ను అతిథిగా ఆహ్వానించారు. అయ్యప్ప దీక్షలో ఉన్నప్పటికీ రెహమాన్ సూచించడంతో చరణ్ సోమవారం రాత్రి 8 గంటలకు జరగబోయే ఈ వేడుకలో పాల్గొనబోతున్నారు. ప్రస్తుతం రామ్‌చరణ్ శంకర్ దర్శకత్వంలో గేమ్ ఛేంజర్ చిత్రంలో నటిస్తున్నారు. దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రం చిత్రీకరణ పూర్తి చేసుకుని నిర్మాణానంతర కార్యక్రమాల్లో ఉంది. సంక్రాంతి కానుకగా జనవరి 10న పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం ప్రమోషన్స్ వినూత్నంగా ప్లాన్ చేశారు. ఇటీవల లక్నోలో ఓ ఈవెంట్ నిర్వహించారు. తదుపరి వరుసగా దేశంలోని ముఖ్య నగరాల్లో ఈవెంట్స్ చేయబోతున్నారు. కియారా అద్వాణీ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో సముద్రఖని, అంజలి, సునీల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## మంగళం శ్రీనుతో చేతులు కలిపిన భన్వర్‌సింగ్



పుష్ప 2 ట్రైలర్ విడుదలై సోషల్ మీడియాలో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. అయితే ఈ ట్రైలర్‌పై అటు యూట్యూబ్‌తో పాటు నెట్టింటా చర్చించుకుంటున్నారు అభిమానులు. కొందరు ఏమో ఈ ట్రైలర్ చూసి కథ మొత్తం ఇది చెబుతుండగా.. మరికొందరు సినిమాలో ఉన్న కీలకమైన విషయాలను పసిగడుతున్నారు. తాజాగా ఒక నెటిజన్ ఏకంగా పుష్ప ట్రైలర్‌ను డీకోడ్ చేశాడు. ఇందులో పుష్పతో గొడవ అయిన అనంతరం అతడిని అంతమొందించడానికి ఎస్పీ భన్వర్ సింగ్ షెకావత్ వెళ్లి మంగళం శ్రీనుతో చేతులు కలిపినట్లు తెలుస్తుంది. మరోవైపు పార్ట్ 2లో పుష్పకి ఫ్లాష్ బ్యాక్ ఉన్నట్లు తెలుస్తుంది. అలాగే ఈ సినిమాలో రెండు పెద్ద ఫైట్స్ ఉండబోతున్నట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. ఇందులో ఒకటి గంగమ్మ జాతర ఫైట్ కాగా.. మరోకటి పోర్ట్ ఏరియాలో జరిగేది అని టాక్. అలాగే ఈ చిత్రంలో పుష్పకి చాలా దగ్గరైన వ్యక్తి చనిపోయినట్లు కూడా చూపించడం చూడవచ్చు. ఇవే కాకుండా కన్నడ నటుడు తారక్ పోన్నప్పకి అరగుండు కొట్టించి చెప్పులతో ఊరేగించే సీన్, డాలీ ధనంజయ సీన్, ఎర్రచందనం దుంగలుగా పేర్చి పుష్ప ఉండే సీన్స్ మూవీకి హైలైట్‌గా నిలవబోతున్నట్లు తెలుస్తుంది. అయితే పుష్ప ఏం చేస్తాడో తెలియాలంటే డిసెంబర్ 06 వరకు ఆగాల్సిందే.

## కీరవాణి ఇంట్లో పెళ్లి సందడి

ప్రముఖ సంగీత దర్శకుడు ఎమ్.ఎమ్. కీరవాణి ఇంట్లో పెళ్లి సందడి నెలకొంది. ఆయన చిన్న కుమారుడు శ్రీ సింహా త్వరలో ఓ ఇంటివాడు కాబో తున్నాడు. సీనియర్ నటుడు మురళీ మోహన్ మనవరాలు రాగ మాగంటిని వివా హం చేసుకోబోతున్నాడు. ఇందులో భాగంగా ఆదివారం రాత్రి ప్రీ వెడ్డింగ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ గోల్కొండ రిసార్ట్స్‌లో జరిగిన ఈ సెలబ్రేషన్స్‌కు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. దర్శకుడు, కీరవాణి సోదరుడు ఎస్ఎస్ రాజమౌళి ఫ్యామిలీ తోపాటు స్టార్ హీరో మహేశ్ బాబు, సితార, నరేశ్, ఆశీర్వదించారు.

## ఎట్టకేలకు ఎమర్జెన్సీ విడుదల ఖరారు




బాలీవుడ్ క్వీన్, మండి ఎంపీ కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఎమర్జెన్సీ'. 1975-77 నాటి ఎమర్జెన్సీ పరిస్థితుల నేపథ్యంలో తెరకెక్కించిన ఈ సినిమాలో కంగనా రనౌత్.. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పాత్రను పోషించింది. ఆమె దర్శకురాలు కూడా. ఎప్పుడో విడుదల కావాల్సిన ఈ చిత్రం.. పలు వివాదాల కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. అయితే, ఎట్టకేలకు తాజాగా ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ మేరకు ఈ సినిమా రిలీజ్ డేట్‌ను తాజాగా చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. వచ్చే ఏడాది జనవరి 17న 'ఎమర్జెన్సీ' చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని కంగనా రనౌత్ స్వయంగా ఎక్స్ వేదికగా ప్రకటించారు. 'భారత దేశంలో శక్తిమంతమైన మహిళ చరిత్ర, దేశ విధిని మార్చిన క్షణాలు వచ్చే ఏడాది జనవరి 17న మీ ముందుకు రాబోతున్నాయి' అంటూ పేర్కొన్నారు.

## ఆ వార్తలు అవాస్తవం : కస్తూరి

తమిళనాడులోని తెలుగువారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో ప్రముఖ సినీ నటి కస్తూరిని చెన్నై పోలీసులు హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఆమెకు చెన్నై ఎగ్మోర్ కోర్టు రిమాండ్ విధించింది. ఈ నెల 29 వరకు రిమాండ్ విధిస్తూ తీర్పునిచ్చింది. ఈ మేరకు పోలీసులు కస్తూరిని చెన్నైలోని ఎగ్మోర్ ఫుళల్ సెంట్రల్ జైలుకు తరలించారు. అయితే, అంతకు ముందు ఆమె అజ్ఞాతంలోకి వెళ్లిపోయారంటూ వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ వార్తలను అరెస్ట్‌కు ముందు కస్తూరి ఖండించారు. తాను ఎక్కడికీ పారిపోలేదని స్పష్టం చేశారు. 'నేను పరారీలో ఉన్నట్లు ప్రచారం జరిగింది. నా దగ్గర సెల్‌ఫోన్ కూడా లేదు. నా లాయర్‌కు ఇచ్చాను. పోలీసులకు పూర్తిగా సహకరిస్తాను' అని కస్తూరి తెలిపారు. రీసెంట్‌గా తమిళనాడులోని రాజకీయపార్టీ 'హిందూ మక్కల్ కచ్చి' ఏర్పాటు చేసిన సభలో కస్తూరి ద్రవిడ పార్టీలనుద్దేశించి మాట్లాడుతూ.. ద్రవిడ పార్టీలు బ్రాహ్మణులను పరాయివాళ్లుగా చూడటం సరికాదంటూ.. తెలుగువారి పట్ల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741